అంటే అక్కడ ఏం చేశాం మనం? కొడుకు మీద ఉన్నటువంటి ప్రేమతో వాడిలో ఉన్న లోపాన్ని గూడ మీరు సమర్థిస్తున్నారు. వాడు చేసిన తప్పును గూడా మీరు సమర్థిస్తున్నారు. మరి ప్రపంచంలో మనకి ఇంకొకళ్ళు హాని చేసినప్పుడు ఆ హానిని ఎందుకు సమర్థించలేకపోతున్నాం మనం? చిన్న ఆ భావన మార్చుకోండి. మీరు వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోయి వాళ్ళను కౌగలించేసుకుని ఏం చేయక్కరలేదు. వాళ్ళ జోలికి మీరు వెళ్ళక్కర్లేదు. మనస్సులో మీరు ఈ భావనని, ప్రేమతత్వాన్ని కనక పెంచుకోగలుగుతే మొదటిమెట్టులోకి వెళ్తాం మనం.

## అలవాట్లకు బానిసయ్యే మనిషి తన మేధస్సుతో చేస్తున్న అద్భుతాలు

కాని అంత వరకే కాదు. మనిషిలో ఇంకొక శక్తి ఉంది. ఈ మనిషే, చిన్న చిన్న సమస్యలకు బానిసయిపోయి, చిన్న చిన్న అలవాట్లు ఒక తాగుడుకో, ఒక సిగరెట్టుకో బానిసయిపోయి ఇంక సిగరెట్లు వాడు వదల్లేదు. ఇందాక మధ్యాహ్నం మేం సిగరెట్లు త్రాగే వాళ్ళందరూ కూడ శివస్వరూపులే అని అనుకున్నాం. అలా అని చెప్పి మీరు ఇంకా సిగరెట్లు త్రాగటం మొదలెట్టకండి. ఎందుకు శివస్వరూపులో నేను చెప్తున్నాను. హాలాహలం ఉద్భవించింది. హాలహలం. ప్రపంచంలో ఉన్నటువంటి దేవతలు, రాక్షసులు కూడ ఇది విషం, ఇది విషం అని బెంబేలెత్తిపోతున్నారు. అప్పుడు ఎవడొచ్చాడు? శివుడొచ్చాడు. శివుడు వచ్చి హాలాహలం త్రాగేశాడు. సిగరెట్ పేకెట్ మీద ఏం వ్రాసుంటుంది? This is poison (ఇది విషము). దాన్ని మీరు త్రాగుతున్నారు. మరి శివస్వరూపులే మీరు. తెలిసి గూడా ఎంత ధైర్యంగా త్రాగుతున్నారో! ఆ పని చేయకండి. అందుకు చెప్తున్నాను. విషం అని తెలిశాక రాక్షసులు గూడా త్రాగలేదు దాన్ని. మనం త్రాగేస్తున్నాం. ఎంటా నాన్సెన్స్? ఎందుకు త్రాగాలి? ఎందుకు ఆ మానసిక శక్తి లేదు. నేను మానలేకపోతున్నాను మాష్టారు. విషం అని తెలిస్తే మీరు ఖచ్చితంగా మానేస్తారు. మీరు అది ఇచ్చేటటువంటి సుఖాన్ని దాని విషగుణము కంటే ఎక్కువ అనుకుంటున్నారు. ఇది దేనికి ఉదాహరణగా చెప్తున్నానో తెలుసా? మనిషి తలుచుకుంటే, ఈ చిన్న చిన్న అలవాట్లకి బానిసయిపోయిన వ్యక్తే తనయొక్క మేధస్సుతో చంద్రలోకానికి వెళ్ళగలుగుతున్నాడు. ఇతర గ్రహాలకు వెళ్ళగలుగుతున్నాడు. వాడి మేధస్సే కదా! మనిషి మేధస్సే ఇదంతా. గాలి లేకపోతే గాలిని సృష్టించుకోగలుగుతున్నాడు. చల్లగా లేకపోతే Air Conditions, Air Coolers పెట్టుకోగలుగుతున్నాడు. వెలుతురు లేదు, లైటు పెట్టుకోగలుగుతున్నాడు.



స్వర్ణయుగావతరణకి సమర్పణా పుష్పం - 2

సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న

# విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ

# Externalisation of Heirarchy



డా॥ M. శ్రీరామకృష్ణ, M.Sc. Phd.

స్వర్ణయుగావతరణకి సమర్పణా పుష్పం - 2

సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న

# విశ్వ పరిపాలనా కూటమి
# బాహ్య అభివ్యక్తీకరణ

***Externalisation of Heirarchy***

డా॥ **M.** శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

*mission RK*
SSS-H[illegible]bad.
Phone: [illegible]474

స్మర్తుగామి పబ్లికేషన్స్
దేవమాత గౌతమి ట్రస్ట్
భీమవరం

ప్రచురణ :
స్మర్తుగామి పబ్లికేషన్స్
దేవమాత గౌతమి ట్రస్ట్.
భీమవరం.

ప్రతులకు :
పి. సీతారాముడు,
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్
డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్
నటరాజ్ థియేటర్ వద్ద
భీమవరం - 534 202
ఫోన్ నెం. 24650

వెల : రూ.15-00

కవరు పేజీ ముద్రణ :
భావన ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 520 010

ముద్రణ :
కంఠీరవ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
భీమవరం. ఫోన్ : 34093

# తొలిమాట

పరిజనులకు నమస్కారములు,

పూర్వకాలంలో దేవాసుర సంగ్రామాలు జరిగేవి. అయినా సర్వనాశనానికి ఈనాడు ఉన్నన్ని అవకాశాలు లేవు. ఈ విపత్తులన్నీ సూక్ష్మ శరీరధారులైన ఋషులు జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో వారు మౌనంగా ఉండలేరు. ఋషుల తపస్సు స్వర్గం, ముక్తి, సిద్ధులకోసం కాదు. వీటిని ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశించిన స్థూల శరీరధారులు కూడా పొందగలరు. ఋషులు భగవంతుని కార్యభారాన్ని పంచుకుంటారు. వారి సాధన ప్రక్రియలన్నీ కూడ ఈ లక్ష్యం కొరకే.

ప్రపంచంలోని అన్నిరకాల పండితులు, ప్రపంచ సర్వనాశనము చాలా దగ్గరలో ఉన్నదని భావిస్తున్నారు. నేను ఒక్కడినే విపరీత ప్రవాహదిశ మళ్ళీ మంచి వైపు ప్రవహిస్తుందని, ప్రవహించి తీరుతుందని ఖచ్చితంగా చెప్పుచున్నాను. నా ఈ భవిష్య వాణిని చాలా గంభీరముగా తీసుకొనవలెను. ఈనాడు ఆకాశములో కనిపించుచున్న సర్వనాశనము కలిగించగలిగే మేఘాలు ప్రచండవాయువు యొక్క తీవ్రవేగముతో ఎక్కడికో కొట్టుకుపోతాయి. చీకటిని చీల్చి వెలుతురు వాతావరణమంతా నిండుతుంది. ఇది ఋషుల పరాక్రమము వల్లనే సంభవము. ఇది జరగటానికి కొంత ప్రత్యక్ష పాత్ర నాది కూడ కావచ్చు.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

1985లో పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తమ ఆత్మకథలో వ్రాసుకున్న వాక్యాలు ఈనాడు సక్రియముగా నిరూపించబడటం మనం గమనించవచ్చు. కాని 600 కోట్ల మానవజాతిలో ఈనాటి విపత్కర పరిస్థితుల యొక్క వాస్తవస్థితిని ఎంతమంది గుర్తించగలుగుతున్నాం? గుర్తించగలిగినా ఈ వినాశకర పరిస్థితుల్ని నివారించటానికి ప్రచండ వేగంతో సాగిపోతున్న ఋషుల కార్యక్రమాల్లో ఎంతమందిమి, ఏ మేరకు భాగం పంచుకోగలుగుతున్నాం? సమాధానం నిరాశాజనకంగానే ఉంది.

మాష్టారు వివిధ సందర్భాలలో ఇచ్చిన ఈ సందేశాలు ప్రస్తుత వాస్తవస్థితిని గుర్తించటానికి, ఋషులు ఏమి చేయదల్చుకున్నారు అనేది. అవగాహన చేసుకుని మన మనుగడ కొరకు, పృథ్వీమాత ఉనికిని సంరక్షించడానికి జరుగుతున్న ప్రయత్నాలలో సక్రియముగా భాగము పంచుకోవటానికి మనకు ప్రేరణ కలిగిస్తాయని ఆశిస్తున్నాము.

జై మహాకాల్ - జై జై మహాకాల్

విషయ సూచిక:

1. మానవుడ్ని దేవమానవుడిగా మార్చే విధానమే భారతీయ ఆధ్యాత్మికత ........1
2. చరిత్రలోని అతి ముఖ్య సంఘటనలలో పరమగురువుల ప్రత్యక్ష పాత్ర ...... 28
3. ఈనాటి విశిష్ట కాలాన్ని ఉపయోగించుకోవటానికి గురుసత్తా మార్గదర్శనం ......52
4. కార్యరంగంలో సప్తఋషులు ......73

## ముఖచిత్రం

దాదా గురుదేవులుగా, బాబాజీగా, స్వామి సర్వేశ్వరానందగా పిలువబడుతూ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య, లాహిరీ మహాశయ, కబీరు, శంకరాచార్య మొదలైన అనేకమంది భారతీయ ఆధ్యాత్మిక మహామహులకు మార్గదర్శనం చేస్తూ ఈనాడు మనమందరము కూడ వారిని గుర్తించటానికి అవకాశం కల్పించటానికే కాబోలు ముఖచిత్రంపై వేంచేశారు. ఇప్పటికైనా మన బద్ధకాల్ని వదులుకొని మనపై ఋషులు ఉంచిన బాధ్యతను నెరవేర్చటానికి తగిన శక్తి సామర్థ్యాలను అనుగ్రహించాల్సిందిగా వారి అపార కరుణను కోరుకుందాం.

# మానవుడ్ని దేవమానవుడిగా మార్చే విధానమే భారతీయ ఆధ్యాత్మికత

(29-12-95న హైదరాబాదులోని వెంగళరావు నగరంలో ఇచ్చిన ఉపన్యాసము)

ఓం... ఓం.. ఓం...

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥3సార్లు॥

## భగవత్‌శక్తికి వారసులం అయినప్పటికి ఆ సిలబస్ పూర్తి చేసుకోవాలి

ఈనాడు సమావేశమైన మనం భారతీయ ఆధ్యాత్మికత గురించి కొన్ని విశేషమైన విషయాలు పూర్తిగా అవగాహన చేసుకోకపోవడం వలన పొందవలసినంత ఎక్కువ లాభాలు పొందలేకపోతున్నాము అనేది చర్చించుకుంటే ఎక్కడ మనం తప్పటడుగు వేస్తున్నాం అనేది తెలుస్తుంది. లలితాసహస్రనామంలో కాని, విష్ణు సహస్రనామంలో కాని, శివ సహస్రనామంలో కాని, అనేక లాభాలు చెప్పబడుతూ ఉంటాయి మనకి. కాని నిత్యజీవితంలో చూస్తే మనం ఎక్కడున్నామో అక్కడే ఉన్నామేమో అనిపిస్తూ ఉంటుంది. ఒక్కొక్కసారి ఏమనిపిస్తూఉంటుందంటే ఆధ్యాత్మిక జీవితం జీవిస్తున్న వాళ్ళకంటే కూడా మామూలు వ్యక్తులు ఇంకా ఎక్కువ సుఖంగా ఉన్నారేమో అనిపిస్తుంది. దీనంతటకి కారణం ఏమిటి? మనం ఏ విధమైనటువంటి అవగాహన పెంచుకుంటే ఋషులు మన భారతీయ సాంప్రదాయంలో చెప్పిన ఫలితాలు మనం పొందగలం అనేది మాట్లాడుకోవడానికి ఇక్కడ మనం ఏకత్రితమయ్యాము. ఎమ్.బి.బి.ఎస్. కోర్సులో మొదటి సంవత్సరంలో

సీటు రాగానే అతన్ని డాక్టరే అంటాం మనం. కాని అతను డాక్టరు ఎప్పుడు అవుతాడు, హౌస్ సర్జన్‌షిప్ పూర్తి చేసుకుని ఆ తరువాత తానంతటతాను తను నేర్చుకున్నటువంటి విద్యను ఇతరులకు సహాయము చేయడానికి ఉపయోగిస్తూ ఇతరులకు కూడా ఆ విద్యను నేర్పగలిగినప్పుడే అతన్ని మనం పూర్తిగా డాక్టరయ్యాడు అంటాం. అదే విధంగా మానవ జీవితంలోకి వచ్చిన మరుక్షణము మనము ఆ భగవంతుడి యొక్క శక్తికి వారసులం అయినప్పటికీ కూడా ఆ సిలబస్‌ని పూర్తి చేసుకోవాలి. మనం అందరం కూడా భగవత్ స్వరూపాలమే అంటే తప్పేమీ లేదు అందులో. నూటికి నూరు శాతము కరక్టే. ఎమ్.బి.బి.ఎస్. కోర్సులో జాయిన్ అయిన వాళ్ళందరూ కూడా డాక్టర్లే అనటంలో తప్పులేదు. నూటికి నూరు శాతము కరక్టే అది. కాని అది ఎప్పుడు కరెక్టు అవుతుంది అంటే వాడు మధ్యలో స్ట్రైక్ చేయకుండా, సినిమాలకి వెళ్ళిపోకుండా, డ్రగ్ ఎడిక్ట్ కాకుండా, నేను డాక్టర్ని అయిపోయాను అని అహంకరించకుండా ఇంకా రకరకాల అడ్డంకులున్నాయి మధ్యలో. ఈ అడ్డంకులన్ని దాటుకుంటూ ఆ డాక్టర్లు అనేటటువంటి విద్యను. చెప్పబడినటువంటి సిలబస్‌ను పూర్తి చేసుకుంటే డాక్టరు అవుతాడు.

## ఆధ్యాత్మికత వల్ల మన జీవితాల్లో ఏం మార్పులు వస్తున్నాయి?

మరి మన ఆధ్యాత్మికతకు సిలబస్ అంటూ ఏదైనా ఉందా? రామా అనుకోవడమో. కృష్ణా అనుకోవడమో. శివుడు అనుకోవడమో, లేకపోతే రాముడు కంటె శివుడు గొప్పవాడా. శివుడు కంటే రాముడు గొప్పవాడా, శివుడ్ని ఎవరు పూజించాలి, రాముడ్ని ఎవరు పూజించాలి, రామాలయంలోకి ఎవరు రావాలి అనేటటువంటి దాంట్లోనే కొట్టుకుంటూ ఉండటమే ఆధ్యాత్మికత అవుతుందా? భారతీయ ఆధ్యాత్మికత మనకిచ్చిన సిలబస్ ఏమిటి? మన మందరం గూడా భగవత్ స్వరూపాలమే, మన మందరం కూడా భగవత్ సృష్టికి వారసులమే అని మనం చెప్పుకుంటూ ఉంటే ఆ వారసత్వానికి కావలసినటువంటి ఆ వారసత్వానికి అర్హతనిచ్చే భారతీయ ఆధ్యాత్మికతకు సిలబస్ ఏంటి? ఏది సాధిస్తే మనము మానవ శరీరధారులం అయినప్పటికి కూడా ఈ శరీరంలో ఉన్నటువంటి మనము భగవత్ స్వరూపాలుగా మారుతాము? ఈ ఒక్క విషయాన్ని తప్ప ఆధ్యాత్మిక జగత్తులో మిగతావన్నీ మనం చర్చించుకుంటున్నాం. ఈ ఒక్క విషయాన్ని మనం మాట్లాడుకోవడం లేదు. దేవాలయాలు కట్టిస్తున్నాం, గుళ్ళు గోపురాలు కట్టిస్తున్నాం, సత్సంగాలు ఏర్పాటు చేసుకుంటున్నాం, కలుస్తున్నాం. చెప్పబడినటువంటి సాధనలన్నీ గూడా మనం చేస్తున్నాం తప్ప అసలీ సాధనలంతా దేని కోసం



ఉపయోగిస్తున్నాం? ఏ లక్ష్యాన్ని సాధించటానికి మనం చేస్తున్నాం? చిన్న కుర్రాళ్ళను ఎలిమెంట్రి స్కూల్లో జేర్పించిన తరువాత ఇంటికొస్తే ఇవాళ స్కూల్లో టీచర్ ఏ చెప్పార్రా అని అడుగుతాం. ఏదో ఓ అక్షరం ముక్క చెప్తాడు. 'ఏ' అనో 'బి' అనో 'సి' అనో 'అ' వ్రాయించారనో 'ఇ' వ్రాయించారనో ఏదో ఒక క్రొత్త విషయాన్ని నేర్చుకుంటాడు వాడు. సంవత్సరాలు తరబడి మనం ఆధ్యాత్మిక జీవితం గడుపుతూ ఏ విషయాన్ని నేర్చుకున్నాం మనం? మన జీవితాలలో ఏం మార్పులు వచ్చాయి? సంస్కారాలలో ఏ విధమైనటువంటి మార్పులు వచ్చాయి అనేది అవగాహన చేసుకోకుండా ఎప్పుడైతే మనం సాధనలు మొదలుపెట్టామో భారతదేశం యొక్క ఆ గొప్ప స్థాయి తగ్గిపోయి ఇప్పుడున్న మామూలు స్థాయికి దిగజారిపోయింది.

## పూర్వకాలంలో ఋషుల గొప్పతనం ప్రపంచమంతా ఎలా వ్యాపించింది?

భారతదేశం గురించి చెప్పుకుంటూ ఒకప్పుడు దీన్ని రత్నగర్భ అనేవారని జగద్గురువుగా భాసిల్లేది ఈ భారతదేశం అని చెప్పుకుంటూ ఉంటాం. ఎలాంటప్పుడు జగద్గురువుగా భాసిల్లేది ప్రపంచం అంతటికి? ఈనాడు ఉన్నటువంట్ కమ్యూనికేషన్స్ అప్పుడు లేవు. ఇప్పుడు మనం కేవలం ఒక నాలుగైదు నెంబర్లు నొక్కేస్తే ప్రపంచంలో ఎవరితో అయినా మాట్లాడుకోవచ్చు. పేజింగ్ సిస్టం అని వస్తోంది. మీరు రోడ్డుమీద నడుస్తూ కూడా ప్రపంచంలో ఎవరితో అయినా మాట్లాడుకోవచ్చు. గంటలలో ప్రపంచంలో ఏ మూరుమూల ప్రదేశంలోకయినా మీరు వెళ్ళిపోవచ్చు. ఇలాంటి పరిస్థితులలో భారతదేశం జగద్గురుత్వం వహించలేదు. పేపరు వస్తుంది. పేపరు కటింగ్‌లో 31న, రేపు యోగాపై అవగాహన కార్యక్రమం. కోఠి, ఇసామియా బజారులో హోటల్ హరిద్వార్ వెనుకనున్న మేఘరాజ భవన్‌లో ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగ సాధకులు గౌరీ శంకర్ తెలిపారు అని వస్తుంది అందులో. ఆ న్యూస్ మీ దగ్గరకు వచ్చేసింది. ఆ వ్యక్తి మీ దగ్గరకు రాలేదు, ఆయనెవరో మీకు తెలియదు. అయినా ఏమవుతుంది ఎవరు ఎవరికి ఏమి చెప్పదలుచుకున్నా కూడా రకరకాల మాధ్యమాల్ని ఉపయోగించుకుని రకరకాల మీడియమ్స్‌ని ఉపయోగించుకుని మనము చెప్పవలసిన విషయాల్ని ఇంకొకళ్ళకు చెప్పగలుగుతున్నాం. ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళు ఈ సి.వి.వి. తత్వంలో, యోగా తత్వంలో అవగాహన ఉన్నవాళ్ళు ఇది గుర్తుంచుకొండి. కాని ఇది నేను దేనికి ఉపయోగించుకుంటున్నాను అంటె ఈ విషయాన్ని మీకు చెప్పడానికి ఉపయోగించుకుంటున్నాను. నేను చెప్పదల్చుకున్నదానికి

ఉపయోగించుకుంటున్నాను. ఏమిటంటే అది ఇన్ని చోట్ల ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి అని. మనకి తెలిసినప్పటికీ కూడా ఈనాడు మనం జగద్గురు పీఠంలో లేము. మనవాళ్ళు అమెరికాలో చదువుకుంటున్నారు అంతే గొప్పగా ఫీలవుతున్నాం తప్ప పూర్వకాలంలో ఈ కమ్యూనికేషన్ సిస్టం లేనప్పుడు, హిమాలయాలు దారిని అడ్డుకుంటున్నప్పుడు, మిగతా మూడు వైపులా సముద్రజలాలు ఉన్నప్పుడు కూడా 'స్పెయిన్' నగరంలోంచి ఒక నావికుడు బయల్దేరాడు. తెలిసి ఉంటుంది మీకు 'ఆయన పేరు, కొలంబస్.' ఎక్కడికి బయల్దేరాడు? అమెరికాకు బయల్దేరలేదతను. ఇండియాకి రావాలనుకున్నాడు. ఈనాడు ఉన్న కమ్యూనికేషన్ సౌకర్యాలు ఉపయోగించకుండా ఒక విషయాన్ని ఇంకొక చోటకు తెలపడానికి పూర్వకాలంలో ఎంత కష్టపడాల్సి వచ్చేదో ఊహించుకోండి. నాకు తెలుసున్నంతవరకు 1940లో గూడా కాశీయాత్రకు వెళ్ళారు అంటే వీలునామా వ్రాసి వెళ్ళేవారట. మా తాతగారు అంటూ ఉండేవారు కాశీయాత్రకు వెళ్ళారంటే ఏమో మనం చెప్పలేం. తిరిగి వస్తాడో తిరిగిరాడో అని. ఇప్పుడేముంది ప్లేన్‌లో వెళ్ళొస్తే ప్రొద్దున బయల్దేరి సాయంత్రానికి తిరిగి వచ్చేయవచ్చు. ఏ విధమైనటువంటి కమ్యూనికేషన్స్ లేకుండా. ఏ విధమైనటువంటి వాహన సాధనాలు లేకుండా' గూడా మన ఋషుల యొక్క ఈ గొప్పతనం ప్రపంచమంతా ఎలా పాకిపోయింది? ఇది మనం అవగాహన చేసుకోగలిగితే ఇన్ని ప్రసార సాధనాలు ఉన్నా గూడా మనం తిరిగి ఆ జగద్గురు పీఠానికి ఎందుకు వెళ్ళలేక పోతున్నామో అనేది మనం ఆలోచించుకుంటే మళ్ళీ మన యొక్క ఋషుల గొప్పతనాన్ని వారి ప్రతిభను ప్రపంచమంతా చాటవచ్చు.

## ఋషుల గురించి ఇప్పుడు చెప్పుకోవాల్సిన అవసరం ఏమిటి?

ఏది చెయ్యొచ్చు. ఏది చేయకూడదో కాదు మనం ఆలోచించాల్సింది. ఋషుల తత్వము మళ్ళా తిరిగి జగత్తు అంతటికి కూడా వ్యాపింపజేయటం అవసరం. ఎందుకు మాష్టారు. ఋషుల గురించి ఇప్పుడు మనం ఎందుకు చెప్పుకోవాలి? చెప్పుకోకపోతేఏమి? ఎప్పుడో అడవుల్లో జీవించేటటువంటివాళ్ళు, కందమూలాలు తినేవాళ్ళు, మాకు తెలుసున్నంతవరకూ ఋషులకు ఒక గోచి గుడ్డ తప్ప ఇంకేమీ ఉండేవి కావు. అడవుల్లో ఉంటూ ఉండేవారు. పడుకోవటానికి ఎండుగడ్డి మాత్రమే వేసుకుని ఉంటూ ఉండేవారు. ఇప్పుడు వారు చెప్పిన విషయాల గురించి ఆలోచించడం, ప్రపంచం అంతా వాటిని చాటి చెప్పాల్సిన అవసరం మనకు ఏం వచ్చింది? ఎందుకు ఇంత అవస్థపడుతున్నాం అంటే



ఈనాడు ప్రపంచమంతా ఏది కోరుకుంటోందో అది వాళ్ళు స్థాపించారు. ఏది కోరుకుంటోంది ఈనాడు ప్రపంచమంతా? అందరికీ సుఖాలున్నాయి. ఎవ్వరింట్లో అయినా టి.వి.లుంటాయి, ఫ్రిజ్‌లుంటాయి, టెలిఫోనులుంటాయి, ఒకవేళ వాళ్ళకి సొంతంగా కారు లేకపోయినా బస్సులున్నాయి. సొంతంగా వాహనాలు లేకపోయినా రైళ్ళలో దూరపు ప్రయాణాలు చేయవచ్చు. అన్నీ చేయవచ్చు వాళ్ళు. అన్ని సుఖాలు ఉన్నాయి భౌతికంగా. కాని లేనిది ఒకటే, శాంతి లేదు. ఎవరింటికి వెళ్ళండి, ఎక్కడికి వెళ్ళండి ఏదో ఒక అశాంతి. ఏదైనా కారణం చెప్పవచ్చు దానికి. అశాంతికి లేబుల్ ఏదైనా పెట్టండి. బయట ఏదో కారణం చూపించుకుంటున్నాం. ఆరోగ్యం బాగా లేదనో, కొడుక్కి ఉద్యోగం దొరకలేదనో, కూతురుకి పెళ్ళి కాలేదనో ఏదో కారణం మనం చెప్పుకున్నా, కారణం ఏమిటి అంటే ఇంత సుఖసామాగ్రి ఉన్నప్పటికీ కూడా మనకి శాంతిలేదు.

## శాంతిని పొందడానికే యోగవిద్య

ఉపనిషత్స్, వేదాలు ఒకసారి తెరిచి చూడండి. మన మందరం సత్సంగాలు మొదలైన వాటిలో రకరకాలుగా గీతాయజ్ఞాలని, ఉపనిషత్ ప్రవచనాలు, రామాయణ, మహాభారత కథలని, గోదా వైభవమని, తిరుప్పావై అని చెప్పుకుంటూ ఉంటాం. కాని వీటన్నిటిని చెప్పుకున్న తరవాత ముఖ్యంగా ఉపనిషత్స్ చివర ఏం చెప్పుకుంటాం? మనము మొదలుపెట్టేముందు, మొదలు పెట్టిన తరువాత కూడా ఓమ్ శాంతిః శాంతిః అది లేదు. దాని కోసం ఉపనిషత్‌లు చదవటం లేదు మనం. దేని మీద అయితే స్ట్రెస్ చెయ్యాలో, దేని కోసం అయితే మనం ఆధ్యాత్మిక జగత్తులోకి రావాలో ఏది పొందటానికి మనం ఆధ్యాత్మికమైన మార్గంలోనికి రావాలో దానికి తప్ప మిగతా వాటికన్నింటికి ఆధ్యాత్మికతను ఉపయోగిస్తున్నాం. ఆ శాంతిని పొందటం ఎలా? ఆ శాంతిని పొందటానికి కావలసినటువంటి మార్గాలు మనం ఏమైనా నేర్చుకోగలమా అన్నదానికి భారతీయ ఋషులు యోగవిద్యను కనిపెట్టారు.

## క్రొత్తగా ఏదో చెప్పటానికి రాలేదు

యోగా గురించి అవగాహన పెంచడానికి రకరకాలైనటువంటి ప్రయత్నాలు, రకరకాలైనటువంటి వ్యక్తులు చేస్తున్నారు. అన్నీ కరెక్టే. నేను క్రొత్తగా ఏదో చెప్పటానికి మాత్రం రాలేదు. అది గుర్తుంచుకొండి. వాళ్ళు చెప్తున్నప్పుడు ఏది వినాలో అది వినటం లేదు, మిగతాదంతా వింటున్నాము అన్నది చెప్పటానికి

వచ్చాను. క్రొత్త విషయాలేం చెప్పటానికి రాలేదు.

## దేహానికి దేవాలయానికి గల సంబంధం

భగవద్గీతలో, వేదాల యొక్క సారాలలో యోగ శాస్త్రం గురించి చెప్తూ రెండు విషయాలు మనం చెప్పుకుంటూ ఉంటాం. మనం ఏంటవి చెప్పుకుంటూ ఉంటాం, దేహో దేవాలయ ప్రోక్తః జీవ భూత సనాతనః దేవాలయంలో మనం ఉన్నాం. అంజనేయస్వామి దేవాలయానికి, శివుడు దేవాలయానికి మిగతా వారి దేవాలయాలకు వెళుతున్నాం. ఈ నోటితో మనం ఈ మంత్రం చెప్తాం మనం: దేహో దేవాలయ ప్రోక్తః. ఏది దేవాలయము? ఈ దేహమే దేవాలయం అంటున్నాం. మరి ఈ దేహానికి ఈ దేవాలయానికి ఉన్న సంబంధం తెలుసుకున్నామా మనం? ఎక్సరే మిషన్ దగ్గర నుంచున్నాం మనం. స్విచ్ నొక్కలేదు. కరెంటు లేదు, ఎక్సరే పని చేయటం లేదు. తలవంచేశాం. ఎక్సరే తీసేసుకున్నాం అనుకుని ఇంటికి వెళ్ళిపోయాం. అక్కడ ఎక్సరే ఆపరేటస పనిచేయటం లేదు. ఏం వస్తుంది అక్కడ ఎక్సరే? దేవాలయాలలో ఉంటూ కూడా ఇన్ని దేవాలయాలు మన చుట్టు ప్రక్కల ఉన్నప్పటికి కూడా, దేవాలయాలకి, మన శరీరానికి ఉన్నటువంటి సంబంధాన్ని తెలుసుకోకుండా దేవాలయాల్ని మనం ఏం ఉపయోగిస్తున్నట్టు? ఆధ్యాత్మిక జగత్తులో మొదటి తప్పు అక్కడ చేస్తున్నాం.

## దేవాలయము, వైద్యాలయము, విద్యాలయముల సమన్వయమే ఆధ్యాత్మికత

పూర్వకాలంలో దేవాలయాలు, వైద్యాలయాలు, విద్యాలయాలు మూడు ఒకే చోట,ఉండేవి. ఈ మూడు ఇంటర్‌కనెక్టెడ్, ఒకదాని కొకటి సంబంధించినవి. వేరు చేయలేం వాటిని. మనం వేరు చేసి కూర్చున్నాం. ముక్కముక్కలు చేసి కూర్చున్నాం. **'అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్'** మర్చిపోయాం. అఖండమంతా ఖండితమయింది. ఇది విద్యాలయము, అది వైద్యాలయము, ఇది దేవాలయము. వీటి మూడింటి మధ్య సమన్వయం ఉన్నాదా? మనం నేర్చుకునేటటువంటి విద్య ఆరోగ్యకరమైనటువంటి విద్యా? విద్యకు, ఆరోగ్యానికి సంబంధాలు తెంచేశాం. అంటే చదువుకునే బదులకి, వైద్యాలయాలకి సంబంధం పోయింది. కట్. సంబంధం లేదు రెండింటికి. తరవాత భగవంతుడికి మనకు ఉన్న సంబంధం పోయింది. దేవాలయాలకు, వైద్యాలయాలకు సంబంధం పోయింది. ఈ మూడింటికి మధ్య ఉన్నటువంటి సమన్వయము ఆధ్యాత్మికత. ఋషులు ఈ సమన్వయము దేవాలయాలలో జరిగేటట్టు ఏర్పాటు చేశారు.



దేవాలయాల యొక్క నిర్మాణంలో దేవాలయాల వెనకాతల ఉన్నటువంటి రహస్యార్థాలలో మొత్తము ఏ విధంగా ఈ సంబంధం మనం పెట్టుకోవాలో ఋషులు చాలా స్పష్టంగా చెప్పారు. వాళ్ళ తప్పేమీ లేదు.

## ఆత్మవిద్యను దేవాలయాల్లో నేర్చుకోవాలి

ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కడ మనం తప్పు చేస్తున్నాం అంటే అత్యద్భుతమైన ఆత్మవిద్యను దేవాలయాలలో నేర్చుకోవటం లేదు, అన్ని శాస్త్రాలకు పరాకాష్ట అయినటువంటి శాస్త్రము, ఉపనిషత్తుల్లో ఒక కథ చెప్తూ ఉంటారు. ఒక ఋషి తన కొడుకుని అడుగుతాడు గురువుగారి దగ్గరికి వెళ్ళొచ్చావు కదా నాయనా ఆశ్రమానికి. పాఠాలు అవీ అన్నీ నేర్చుకుని వచ్చావు కదా! ఏం నేర్చుకుని వచ్చావు? సరే ఏదో దీని గురించి నేర్చుకున్నాను, దాని గురించి నేర్చుకున్నాను, ఈ విద్య నేర్చుకున్నాను, దాని గురించి నేర్చుకున్నాను, ఈ యోగం నేర్చుకున్నాను, ఆ యోగం నేర్చుకున్నాను అని చెప్పుకొస్తాడు కొడుకు. అది కాదయ్యా, ఏ ఒక్కటీ నేర్చుకుంటే అన్నీ మనకు అర్థం అవుతాయో, ఆ విద్య నీవు నేర్చుకున్నావా అని అడుగుతాడు. అసలు ఆ మాటే నాకు అర్థంకాలేదు అంటాడు కొడుకు. ఇక్కడ ఆ ఆత్మవిద్యను నేర్చుకోవాలి. దేవాలయాలలో, గురువుల దగ్గర యోగము అనే పేరుతో ఆ విద్యను మనం నేర్చుకోవాలి. ఆ విద్య గురించి అసలు మనం ఆలోచించడంలేదు. అందుకని రిపీటెడ్‌గా నేను ఎందుకు చెప్తున్నానూ అంటే దయచేసి ఇది అర్థం చేసుకోండి.

## మనం ఓంకార స్వరూపులం అని గుర్తించటానికి ఉపయోగపడే రామాయణ, మహాభారతాలు

ఓం అంటూ ఉంటాం మనం. మనమందరం ఓంకార స్వరూపులే అంటారు ఋషులు. ఎవరు మనమందరం అంటే? కేవలం మానవజాతి అనేనా? కాదు. మానవజాతే కాదు, ఈ సంపూర్ణ చరాచర జగత్తు, చరాచర జగత్తులో ఈ రాయి దగ్గర్నుంచి ఈ మైక్ దగ్గర్నుంచి, ఈ పేను దగ్గర నుంచి ఆ ఫేనులో ఉన్నటువంటి అణువుల దగ్గరనుంచి ఈ మొత్తము గూడా ఓంకారమే అని చెప్తారు వాళ్ళు, మనం కూడా తలూపేస్తాం ఓంకారమే అని? కాని ఓంకారం అంటే ఏమిటి అని. ఆ ఓంకారం సంపూర్ణ చరాచర జగత్తు ఎందుకయింది అనేటటువంటి ఒక చిన్న ప్రశ్న కనక మనం వేసుకోగలిగితే అక్కడే అర్థమయిపోతుంది మన మందరం కూడా ఓంకారమే అని. కాని మన మందరం ఓంకారమే అయినప్పటికి ఆ ఓంకారంలో

ఉన్నటువంటి శక్తిని మనం సంపాదించుకోవటానికి వెళ్ళవలసిన మార్గంలో చాలా మెట్లున్నాయి. ఇందాక నేను మొదటే చెప్పాను కదా? ఎమ్.బి.బి.ఎస్.లో జాయిన్ అవటానికి, డాక్టర్ అవటానికి మధ్య చాలా అంతరాలున్నాయి. అలాగే మన మందరమూ ఓంకార స్వరూపులమే అనుకోవడానికి, మన మందరమూ కూడా ఓంకార స్వరూపులమే అని గుర్తించడానికి మధ్య చాలా స్టేజెస్ ఉంటాయి. ఆ స్టేజెస్‌లో మనకు ఉపయోగపడేటటువంటి పుస్తకాలు రెండున్నాయి. రామాయణ, మహాభారతాలు. ఈ రామాయణ, మహాభారతాల్ని మనం కథల్లాగే చదువుకుంటున్నాం తప్ప మన జీవితాలను మార్చుకోవటానికి ఉపయోగించుకోవటం లేదు. జీవితాలను మార్చుకోవడానికే ఉపయోగించమని ఋషులు చెప్తున్నారు. ఎలా మార్చుకోమని చెప్తున్నారు?

## త్యాగమయ సంస్కృతికి అలగ్జాండర్ కాలంలోని సంఘటన

రామాయణ, మహాభారతాలలో ఉన్నటువంటి ఏ విధమైనటువంటి చేతనత్వము, ఏ విధమయినటువంటి జీవిత విధానము మనకు వస్తే మనం నిజంగా ఆధ్యాత్మికత యొక్క, ఋషుల యొక్క వారసులం అనిపించుకుంటామో తెలుసుకోవటానికి ఎప్పుడో ఋషుల కాలంలో, వేద కాలంలో జరిగిన సంఘటనే మనం చెప్పుకో అక్కరలేదు. అలెగ్జాండర్ మన దేశం మీద ఆక్రమణ చేసినప్పుడు అలెగ్జాండర్ యొక్క గురువు ముందే చెప్తాడు అతనికి, నీవు వెళ్తే వెళ్ళావులే ప్రపంచాన్ని గెలవటానికి, జగత్ విజేత అవ్వటానికి, నాకేం అభ్యంతరం లేదు కాని భారతదేశం వైపు మాత్రం వెళ్ళకు. నువ్వు ఇరుక్కుపోతావు అక్కడ. భారతదేశంలో ఉన్నటువంటి తమాషా ఏంటంటే అన్ని సంస్కృతుల్ని కలిపేసుకుంటుందది. అక్కడే ఇరుక్కుపోతావు నువ్వు. అక్కడ యోగులుంటారు. వాళ్ళజోలికి అస్సలు వెళ్ళకు అన్నాట్ట. వాళ్ళ జోలికి వెళ్ళావంటే ప్రపంచాన్ని జయించాలి అనేటటువంటి కోరికే నీకు ఉండదు. ఇంక ఈ పన్లు అవీ నీవు చేయలేవు కాబట్టి జాగ్రత్త అని చెప్పాట్ట. కాని ప్రపంచం అదృష్టం బాగుందో ఎవరి అదృష్టం బాగుందో కాని ఆ సలహాను అలెగ్జాండర్ వినలేదు. వచ్చాడు భారతదేశానికి. వచ్చింతరువాత అసలు భారతదేశంలో రాజుల యొక్క ప్రవర్తన ఎలా ఉంటుంది? ఎందుకు భారతదేశం గురించి ఇంత గొప్పగా చెప్పుకుంటారు అని చెప్పి మారువేషంలో పురుషోత్తముడి యొక్క ఆస్థానానికి వెళ్ళాడు. పోరస్ అని చెప్పుకుంటూ ఉంటాం అతన్ని మనం. పురుషోత్తముడు ఆస్థానానికి వెళితే అక్కడ ఒక కేసు నడుస్తోంది. ఆ కేసు వేసుకున్న వాళ్ళు ఇద్దరూ అక్కడ ఉన్నారు. మారు వేషంలో వచ్చిన అలెగ్జాండరుకి



ఆ కేసు వింటే అసలు ఇలాంటి కేసులు కూడా ఉంటాయా అని ఆశ్చర్యం వేసింది. అక్కడికి వచ్చిన కేసు ఏమిటంటే, ఎవరిద్దరి మధ్యనయితే కేసు నడుస్తోందో వాళ్ళిద్దరిలో ఒకడు 5 సంవత్సరాలు క్రిందట తన భూమిని ఇంకొకడికి అమ్మాడు. 5 సంవత్సరాలు గడిచిపోయింది. తరవాత అతను, కొనుక్కున్న అతను ఏదో కారణాలవల్ల ఒక చోట త్రవ్వుతూ ఉంటే నిధి దొరికింది. కోట్ల కోట్ల రూపాయలు విలువ చేసేటటువంటి నిధి. ఇతను ఆ నిధిని తీసుకుని భూమిని అమ్మినతను దగ్గరకు వెళ్ళి ఏమయ్యా! భూమి అమ్మినప్పుడు ఈ భూమిలో నిధి నిక్షేపాలు ఉన్నాయని నీకు తెలియదు. అది నాకు దొరికింది. కాబట్టి అది నీదే నీవు తీసుకో అంటే నాకు అదంతా తెలీదు అమ్మినప్పుడు భూమినంతా నీకు ఇచ్చేశాను కాబట్ట ఆ కోటి రూపాయలూ నావి కాదు నీవే అన్నాడు అమ్మినతను. ఇదీ కేసు అక్కడ. పురుషోత్తముడి దగ్గరకు వెళ్ళిన కేసు ఎంత విచిత్రమైనదో చూడండి. ఈనాడు మనం ఎంత క్రిందికి దిగజారామో ఆధ్యాత్మికమైన పేరు చెప్పుకున్నా గూడా. అంతే కదా! ఆ కేసు వేసుకున్నవాళ్ళు ఆధ్యాత్మిక వ్యక్తులు కాదు, మామూలు వ్యక్తులే. అంత ఉచ్ఛస్థాయి మానసిక స్థితిని కలిగియుండేవారు. అది మనం కాస్త గుర్తు చేసుకుంటే మళ్ళీ పైకి లేవగలం తప్ప, మనస్సులు మారకుండా, చేతనత్వాలు మారకుండా ఆధ్యాత్మిక ప్రగతి ఉండదు. అక్కడ నడుస్తున్న కేసు అది. ఈ డబ్బు నీది అంటే నీది అని దెబ్బలాడుకుంటున్నారు. అలెగ్జాండర్ అనుకున్నాట్ట చాలా సింపుల్ సొల్యూషన్. దీనికేముంది. నీకూ చెందదు, నీకూ చెందదు. భూమి సర్కారు వారిది కనుక డబ్బు ఎవరికి వెళ్ళాలి? సర్కారుకు వెళ్ళాలి. కాబట్టి నాకు ఇచ్చేయండి అని తీర్పు చెప్తాడు కాబోలు పురుషోత్తముడు అనుకున్నాడు. కాని పురుషోత్తముడు అదీ చెప్పలేదు. మీ ఇద్దరికి పిల్లలున్నారా అన్నాడు. ఉన్నారు అన్నారు. అబ్బాయి, అమ్మాయి పెళ్ళిచేసే వయసులలో ఉన్నారా అన్నాడు. ఉన్నారు అన్నారు. అయితే వాళ్ళద్దరికి పెళ్ళిచేసి డబ్బు వాళ్ళకిచ్చేయండి అన్నాడు. ఆ సంస్కృతి, ఆ త్యాగమయ జీవితము. అంతా నాకే కావాలని కాదు. నీకు కూడా వచ్చాక నాకు కావాలి అనేది భారతీయ సంస్కృతి చెబుతుంది.

## త్యాగమయ సంస్కృతికి మహాభారతంలోని సంఘటన

మహాభారతంలో చూద్దాం. ఆ సంస్కృతిని మనం మహాభారతంలో చదవం. భారతం చదివితే నాకెంత పుణ్యం వస్తుంది అనే తప్ప అదికూడా నాకే, నాకే రావాలి ఆ పుణ్యం అంతా ఎక్కువగా. ఆ ఉద్దేశంతో ఆ పుస్తకాలు చదివితే ఎట్టా? ఏం చెప్పబడి ఉంది మహాభారతంలో? ఏకచక్రనగరంలో లిటరల్‌గా, అక్షరాలా

పాండవులు అడుక్కుతింటున్నారు. తెలుసుకదా కథ మీకు. ఎందుకు అడుక్కుతింటున్నారో, దాని వెనకాతల ఉన్నటువంటి ఆధ్యాత్మికమైన సందేశం ఏమిటి అనేది తరువాత ఆలోచిద్దాం మనం. అసలు భారతీయ సంస్కృతి యొక్క మొదటిమెట్టు అయిన ఈ విషయం అర్థం చేసుకోండి. ఒకచోట, ఒక పంచన కుంతీదేవి తన ఐదుగురు పిల్లలతో కూర్చుని అడుక్కుతింటున్నది. వచ్చిందేదో అందరికి సమానంగా ఇచ్చి భీముడికి కొంచెం ఎక్కువ ఇచ్చేది. తెలుసుకదా ఈ కథ మీకు. ఒక రోజు రాత్రి వీళ్ళు ఏ ఇంట్లో అయితే జీవిస్తున్నారో ఆ ఇంట్లో కాస్త వాగ్వివాదాలు అవి ఏర్పడితే వీళ్ళు లేచారు. అక్కడ జరిగే వాగ్వివాదాలు ఏమిటంటే బకాసురుడు అనేటటువంటి రాక్షసుడు ఆ ఊర్ని దోచుకుతింటూఉంటే, రాజుకు బకాసురుడికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ప్రతిరోజు నీకు ఆహారాన్ని పంపిస్తాను, ఒక బండెడు ఆహారం. ఈ ఆహారంతోపాటు నంజుకోవడానికి అప్పడాలు కావాలి కదా, అప్పడాలు ప్రకారం ఒక మనిషిని పంపిస్తాను అని. బకాసురిడి యొక్క ఈ బాధని తట్టుకోవడానికి ప్రతి ఇంటినుంచి ఒక వ్యక్తిని పంపిస్తామని ఆ ఊరిలో ఉన్న వారందరూ కూడా నిర్ణయించుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం కుంతీదేవిఎక్కడైతే బస చేసియున్నదో ఆ ఇంటికి ఛాన్సు వచ్చింది. ఆ ఇంట్లో ఏమిటి దెబ్బలాట, తండ్రి నేను వెళతాను అంటాడు, కొడుకు నేను వెళతాను అంటాడు. అందరూ నేను ముందు అంటే నేను ముందు త్యాగం చేయటానికి. ఇది కుంతీదేవి విని పిల్లలవైపు సాభిప్రాయంగా చూసింది. పిల్లలకి అర్థమయింది తల్లి పొజిషన్. మీ ఇంట్లో మేముంటున్నాం, మీ పంచన బ్రతుకుతున్నాము. మీరు వెళ్ళడమెందుకు మా పిల్లవాడ్ని ఇస్తానంది. ఈ ఐదుగురూ కొట్టుకున్నారు నేను వెళతానంటే, నేను వెళతానని. ఇదంతా దేనికి, చచ్చిపోవడానికి. మహాభారతంలో ఈ ఒక్క పాయింటు అర్థం చేసుకోగలిగితే ఈ అశాంతి ఉండేది కాదు మనకి. తరవాత కథ మీకు తెలిసినదే.

## త్యాగమయ సంస్కృతికి రామాయణంలోని సంఘటన

ఇంతేనా, రామాయణంలో ఏం జరిగిందో చూద్దాం. కైకేయి తన కొడుకు కోసం రాజ్యం సంపాదించింది. భరతుడు అప్పుడు ఊళ్ళో లేడు. వస్తాడు. అప్పటికే రాముడు వనవాసాలకి వెళ్ళిపోయాడని తెలుస్తుంది. ఏమంటాడు? నాకు ఈ రాజ్యం వద్దంటాడు. మాతృదేవో భవ అని చెప్పిన ఋషులు వ్రాసిన రామాయణంలోనే తల్లి తప్పు విధానంగా మీకు కనక సహాయం చెయ్యబోతే తల్లిని ఎదిరించండి. తప్పు మార్గంలో ఎవరు చేసినా ఎదిరించాల్సిందే అనే కదా



అక్కడ చెబుతోంది. అంటే ఇక్కడ నేను పెద్దలను ఎదిరించమని కాదు నేను చెప్పేది. తప్పు జరుగుతూ ఉంటే మీకు తప్పు అని తెలిసినప్పుడు చిన్నపిల్లలయినా పెద్దవాళ్ళను ఎదురించవచ్చు అని చెబుతున్నాను అంతే. వెళ్తారు రాముడు దగ్గరికి. లేదయ్యా నేను వదిలేశాక మళ్ళా ఎలా తీసుకుంటాను అంటాడు. తీసుకోనన్న తరువాత ఏం జరుగుతుంది, నీవూ వద్దు, నేనూ వద్దు నీ పాదుకలు నాకియ్యి అంటాడు. పాదుకలు తీసుకువచ్చి పెడతాడు. పాదుకా పూజ ఆ రామాయణంలో కూడా ఉంది. గురువులయొక్క, మహాత్ముల యొక్క పాదుకల్ని పూజించవచ్చు. తీసుకొచ్చి పెట్టాక రాముడు అక్కడ సుఖంగా లేనప్పుడు రాజ్యభారాన్ని అయితే నేను నిర్వర్తిస్తాను కాని నేను సుఖంగా ఎలా ఉండను అని చెప్పి తను కూడా ఒక ఆశ్రమం కట్టించుకుని, నంది గ్రామం, అక్కడే భరతుడుంటాడు. రాజ్యం తనదే లాజికల్‌గా, లీగల్‌గా కూర. అన్న రాముడు కూడా నీవే రాజ్యం చేయి అన్నాడు. అయినా కూడా భరతుడు సుఖాన్ని వాంచించలేదు. ఏ భారాన్ని తన మీద మోపారో, ఆ భారాన్ని అవుతే మోసాడు తప్ప ఆ భారం వల్ల వచ్చేటటువంటి సుఖాల కోసం తాపత్రయ పడలేదు.

## శత్రుఘ్నుని యొక్క ఉదాత్తమయ వ్యక్తిత్వం

కాని ఇంత కంటే గొప్పదయినటువంటి పాత్ర మనం రామాయణంలో మర్చిపోతూ ఉంటాం. శతృఘ్నుడు. లక్ష్మణుడు రాముడుతో వెళ్ళాడు బాగానే ఉంది. భరతుడు రాముడు వలే జీవించాడు, అదీ బాగానే ఉంది. మరి శతృఘ్నుడు ఏం చేశాడు? అసలు చాలా గొప్ప ఉదాత్తమైనటువంటి కేరెక్టర్ కనుక అంతపైకి రాలేదేమో! మనకి ఉదాత్తత అక్కర్లేదుగా! శతృఘ్నుడు ఏం చేశాడు? భరతుడేమో రాజ్యం అయితే చేస్తాను తప్ప రాచరికంలో ఉన్నటువంటి భోగాలు అక్కరలేదు, అడవిలోనే ఉంటాను అని వేషం మార్చేశాడు. రాముడు ఏ విధమైనటువంటి వేషం వేశాడో అదే వేషం వేశాడు. కాని శతృఘ్నుడు వేషం కూడా మార్చలేదు. రాజరికపు డ్రస్సే వేసుకుని అయోధ్యలో ఉంటూ రాజ్యం చేస్తూ ఉండేవాడు. కానీ ఆ రాజ్యం చేస్తున్నప్పుడు ఆ శతృఘ్నుడి యొక్క మనస్సు ఎలా ఉండేదో ఒక చిన్న సంఘటనలో చెప్తాడు వాల్మీకి. ఎలా ఉండేదట? టిఫిన్‌కి కూర్చునేవాడట పొద్దున్నే. రాజు రాజ ప్రసాదం రకరకాల భోజనాలు వచ్చేవి. వాటిని నోట్లో పెట్టుకోబోయేవాడట. నోట్లో పెట్టుకోబోతూ ఉంటే ఎవరు గుర్తు వచ్చేవారు మొదట? అడవిలో ఉన్న రాముడు గుర్తొచ్చేవాడు. ఆ తరవాత పాపం మా అన్నకి తిండి ఉన్నదో లేదో, తిన్నాడో లేదో అని బాధపడుతూ తినగలిగి కూడా

తినకుండా ఉన్న భరతుడు గుర్తొచ్చేవాడు. వాళ్ళిద్దరూ ఏమీ తినకుండా నేను ఎలా తింటాను అని క్రిందపెట్టేవాడట. ఇతనెప్పుడైతే క్రింద పెడతాడో రాజు, అదంతా ప్రొటోకాల్ ఉంటుంది కదా! ఆ ఎదురుగుండా ఉన్న ముగ్గురు తల్లులు కూడా క్రింద పెట్టేసేవారు. ఇప్పుడు తాను తినకపోతే వాళ్ళు తినరు. తనకి తినాలని లేదు. తినాలని లేకుండా తినటం అనేటటువంటి బాధ ఎప్పుడైనా అనుభవిస్తేనే తెలుస్తుందది. రామాయణాన్ని చదివినప్పుడు మనం ఈ విషయాన్ని కనుక అర్థం చేసుకోగలిగితే మన జీవితాలు, ఇతరుల కోసం మన మెలా జీవించాలి అనేది అర్థం అవుతుంది. మన కోసం ఇతరులు కాదు జీవించడం.

## ప్రకృతి, ప్రకృతిలోని 84 లక్షల జీవకోట్లు మనిషి కోసమే అనే భ్రమ వదులుకోండి

ఇంత పెద్ద సృష్టిలో సూర్యుడు, ఆ సూర్యుడు చుట్టూ ఉన్నటువంటి నవగ్రహాలలో భూమి కూడా ఒక గ్రహమే. ఈ భూమి అనే ఒక గ్రహంలో జీవిస్తున్నటువంటి 84 లక్షల జీవకోటిలో మానవుడు ఒకడు. అంటే మానవులు అనేటటువంటి ఈ జీవ సముదాయాన్ని మనం ప్రక్కన పెట్టేస్తే ఇంకా 83 లక్షల 99,999 జీవకోట్లు, కోట్లు అంటే ఏమిటి? మానవులందరూ కలిస్తే ఒక జీవిత విధానం. అలాంటి ఎన్నిరకాల ప్రాణుల సమూహాలు జీవిస్తున్నాయో అవన్నీ కూడా మనం ఏమనుకుంటున్నాం అంటే మన కోసం జీవిస్తున్నాయి అని. భూమిలో ఉన్నటువంటి ఇనుము మనకోసం, భూమిలో ఉన్నటువంటి పెట్రోలు మనకోసం, భూమిలో ఉన్నటువంటి సంపద మన కోసం, చుట్టూరా ఉన్నటువంటి అడవి మనకోసం, ఇదీ మన అవగాహన. అంతా చేసి ఏం చేస్తున్నాం చివరికి ఇప్పుడు మనం? ప్రకృతితో సంబంధాన్ని పోగొట్టుకుని శాంతిని కోల్పోయాం.

## ప్రకృతితో సంబంధాన్ని ఏర్పరచే చతుర్దశ భువనాలు

ఆధ్యాత్మిక జగత్తులో ప్రకృతితో ఉన్నటువంటి తాదాత్మ్యతకు పద్నాలుగు సూత్రాలు చెప్పారు. ఈనాటి నుంచి మీరు ఎప్పుడు ఏ యోగ సాధనకు వెళ్ళినా, ఏ రామాయణ మహాభారతాలు విన్నా, వేదాలు చదివినా, ఏది చదివినా, సహస్ర నామ స్తోత్రాలు చదివినా ఈ పద్నాలుగు మీరు గుర్తుంచుకుని ప్రకృతితో ఈ సంబంధాన్ని మనం పెట్టుకోగలగాలి. ఈ పద్నాలుగింటిని చతుర్దశ భువనాలు అంటాం మనం. ఇది కనక మనం నేర్చుకోగలిగితే, ఎందుకు నేర్చుకోవాలి? మీ కున్నాయి కనుక, ఈ చతుర్దశ భువనాలు లేనటువంటి వ్యక్తి ఎవడూ లేడు. ప్రతివ్యక్తి శరీరంలోనూ ఉన్నాయి. ఆ శరీరంలో ఉన్నటువంటి ఈ పాయింట్స్‌ని సెట్ చేయటానికి ఈ



దేవాలయాలు నిర్మించుకున్నాం. ఈ దేవాలయాలకి మన శరీరానికి ఉన్నటువంటి సంబంధం గూడా నేను చెప్పే విషయాలు బట్టి మీకే తెలుస్తుంది. కాని ఈ తెలిసే ముందు రెండు మూడు విషయాలు మనం గుర్తుంచుకోవాలి. మొట్టమొదటి మనం చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమంటే ఏ ఆధ్యాత్మిక సాధన చేస్తున్నా ఏ విధంగా అయినా మనం అభివృద్ధి సాధించాలని, తెలుసుకోవాలని కోరుకున్నా మూడు రకాలుగా అభివృద్ధి సాధించాలి. కేవలము ఒక రకంగా మాత్రమే అభివృద్ధి సాధిస్తే మిగతా రకాలుగా నష్టపోతున్నాం.

## నిరుపయోగం అవుతున్న 2/3వ వంతు మానవజీవితం

ఆ మూడు రకాల అభివృద్ధి ఏమిటో గుర్తుంచుకోండి. దాన్నే మన వేద భాషలో స్థూల, సూక్ష్మ, కారణ అంటాం. ఈ స్థూల, సూక్ష్మ, కారణ అని చెప్తే కన్‌ఫ్యూజ్ అవుతాం మనం. ఇలా అని చెప్పకుండా మనము మెలుకువగా ఉంటాం, మనం కలలు కంటూ ఉంటాం. మనం నిద్రపోతూ ఉంటాం. ఈ విధంగా మనం మూడు రకాలుగా జీవిస్తూ ఉంటాం. ఈ మూడు రకాల జీవితాలలో కలలు కనేటటువంటి జీవితం ఎలా ఉంటుంది? నిద్రపోతున్నప్పుడు జీవితం ఎలా ఉంటుందో మనం ఆలోచించం. అసలు దాన్ని మర్చిపోయాం మనం. అంటే మన జీవితంలో 2/3 వ వంతు జీవితాన్ని మనం ఉపయోగించుకోవటం లేదసలు. స్వప్న జగత్తును మనం ఉపయోగించుకోవడం లేదు. నిద్రపోతున్నప్పుడు ఉండే జీవితాన్ని మనం ఉపయోగించుకోవడం లేదు.

## నిద్రా స్థితిని ఉపయోగించుకోవచ్చుననే నిరూపణలు

నిద్రపోతున్నప్పుడు మన శరీరాలను ఏ విధంగా మనం ఉపయోగించుకోవచ్చో మహాభారతంలో చెప్పబడి ఉంది. సుభద్ర గర్భంలో అభిమన్యుడు ఉన్నప్పుడు అర్జునుడు చెప్తారు, దేని గురించి చెప్తాడు? చక్రవ్యూహం గురించి చెప్తూ ఇలా చెయ్యాలి,అలా చెయ్యాలి అంటే సుభద్ర వదుకుంది. పిల్లవాడు గర్భంలోపలున్నాడు, ఇంకా బయటికి గూడా రాలేదు. ఆ పిల్లవాడు ఊఁ ఊఁ ఊఁ అంటున్నాట్ట . ఈయన సుభద్ర వినటం లేదని తెలుసుకోలేదు. ఎవరికైనా వాళ్ళ సబ్జెక్టు వచ్చేసి దాని గురించి చెప్పడం మొదలుపెడితే ఎదుటివాడు వింటున్నాడా లేదా అని కూడా పట్టించుకోరు. అలాగే అర్జునుడు కూడా ఆ ఉత్సాహంలో సుభద్ర వింటోందో లేదో అనేది పట్టించుకోలేదు. అలా చెప్పుకుంటూ పోతున్నాట్ట. ఈ లోపల మన వాడున్నాడు కదా, శ్రీకృష్ణులవారు. ఆయనకు బెంగ

తగులుకుంది. చక్రవ్యూహం గురించి అభిమన్యుడికి తెలిసిపోతే నేను చాలా ప్రమాదంలో ఇరుక్కోవలసి వస్తుంది అని చెప్పి ఆ చెప్పడాన్ని ఆపేస్తాడు. తల్లి గర్భంలో ఉన్నప్పుడే శిశువుకు మనం అంతా నేర్పేయవచ్చు అనేది బెంగుళూరులోని న్యూరాలజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఈనాడు నిరూపిస్తున్నారు. శిశువు ఏ విధంగా పెరగాలో, శిశువు కంప్యూటర్ ఇంజనీర్ అవుతాడా, ఎలక్ట్రికల్ ఇంజనీర్ అవుతాడా, డాక్టరు అవుతాడా, సోషియాలజిస్ట్ అవుతాడా అన్నది పెరిగి పెద్దయ్యాక ఇంటర్ మీడియట్ అయ్యాక మీరు రెసిడెన్షియల్ కాలేజీలో చేర్పించాల్సిన అవసరం లేదు. నా శిశువు పూర్తిగ ఈ విధంగానే పెరగాలి, ఇటువంటి శిశువే నాకు కావాలి అని మీరు పుట్టక ముందే నిర్ణయం తీసుకోవచ్చు. మహాభారతంలో కుంతీదేవికి జరిగింది అదే కదా! వాయుపుత్రుడు, వాయువు యొక్క శక్తితో కావలసిన పుత్రుడు కావాలి అనుకుంటే అలాంటి పుత్రుడే జన్మిస్తాడు. ఇంద్రుడు యొక్క అంశతో కావాలి అంటే అలాగే జన్మించాడు. అశ్వనీదేవతల శక్తితో కావాలి అనుకుంటే నకుల, సహదేవులు అలాంటి పిల్లలే జన్మిస్తారు. మహాభారతం చదివి ఇది నేర్చుకోం మనం. ఇది ఎలా సంభవం ఇది. ఎలా జరిగింది కుంతీదేవికి? ఆ శక్తి ఎలా వచ్చింది? ఇదీ ఈ స్థూల, సూక్ష్మ కారణ శరీరాలలో నిద్రపోతూ గూడా నేర్చుకోగలము. అవ్యక్త స్థితిలో ఉన్నప్పుడు కూడా మనం నేర్చుకోగలము.

## అవ్యక్త స్థితిలోని పరిస్థితుల అనుకూలతకు మనో,బుద్ధి, చిత్త, అహంకారాలు

అవ్యక్త స్థితిలో మనం నేర్చుకోగలిగేటటువంటి విషయాలనే దేవాలయాలు అంటాం. దేవాలయాలలో వ్యక్తము కానటువంటి, మన కోరిక ఇంకా వ్యక్తం కాలేదు. నాకు ఉద్యోగం కావాలి. నా కూతురికి పెళ్లి కావాలి అనే మన కోరికలు అవ్యక్త స్థితిలో ఉన్నాయి. మన వేదభాషలో చెప్పుకోవాలి అంటే అవి సూక్ష్మ జగత్తులో ఉన్నాయి. మా బామ్మగారు చెప్తూ ఉండేదట ఎప్పుడూ, ఒక వైపు నుంచి మేము రెడీయె రెండవ వైపు నుంచి ఇంకా తెలియలేదు అని. పెళ్ళికి కొంచెం తెర అర్థంగా ఉంది, కూతురు పెళ్ళికి ఎదిగి రెడీగా ఉంది. మేము రెడి. పెళ్ళికొడుకు ఎవరో తెలియడం లేదు. అది తెలిస్తే పెళ్ళి చేసేస్తాం అనేదట.

ఆ అవ్యక్త స్థితిలో, ఆ సూక్ష్మ జగత్తులో ఉన్నటువంటి ఆ పరిస్థితుల్ని మనం ఎలా ఆకర్షించుకోవాలి, ఆ పరిస్థితులను మనం ఎలా మార్చుకోవాలి అనేది తెలుసుకోవడానికి మనం చేయవలసినటువంటి ప్రయత్నాలకు రామాయణ, మహాభారతాలలోని ఒక చిన్న ఉదాహరణ చెప్పి నేను ముందుకు వెళ్తాను. రామాయణ, మహాభారతాలను ఈ విధంగా చదవాలి. పరిస్థితులు మార్చటానికి,



మనకు కావలసిన వనరులు ఏర్పరచుకోవటానికి మనం ఏం ఉపయోగించుకుంటాము? మనస్సును ఉపయోగించుకుంటాం, బుద్ధిని ఉపయోగించుకుంటాం, చిత్తాన్ని ఉపయోగించుకుంటాం. అహంకారాన్ని ఉపయోగించుకుంటాం. మనో, బుద్ధి, చిత్త, అహంకారాలనే నాలుగింటిని ఉపయోగించుకుంటాం.

## మనో బుద్ధి చిత్త అహంకారాలను ఉపయోగించుకునే విధానాన్ని తెలియజేస్తున్న సుందరకాండ

ఈ మనో, బుద్ధి, చిత్త, అహంకారాలను ఉపయోగించుకోవడానికి ఏ విధమైనటువంటి మార్గం మనం ఉపయోగించుకోవాలో పూర్తిగా చెప్పిన టువంటి కాండ ఉంది రామాయణంలో. దాన్ని సుందరకాండ అంటాం. సుందరకాండ అని పేరు పెట్టడానికి గల కారణం ఏమిటీ అంటే సుందరంగా మన జీవితాలని ఎలా మలచుకోవచ్చు, మన జీవితాలన్నీ గూడా ఎలా చాలా అందంగా ఉంటాయనేది మనకి తెలియజేస్తుంది కనుక దాన్ని సుందరకాండ అంటాం. రామాయణంలో, రామాయణంలోని మిగతా కాండల్ని అక్కడ జరిగిన చరిత్రను బట్టి చెప్తాం. యుద్ధకాండ అని, బాలకాండ అని, అయోధ్యకాండ అని ఆ సందర్భాన్ని బట్టి పేరు పెట్టాడు వాల్మీకి. కాని సుందరకాండకి సీతను వెతుక్కోవటం అనేటటువంటి పేరు పెట్టలేదు, సుందరకాండ అని పేరు పెట్టాడు.ఎందుకు? మొత్తము మన జీవితాలను అందంగా ఎలా మార్చుకోవచ్చో చెప్పేటటువంటి విద్య అందులో చెప్పాడు. **ఆ విద్య గురించి చెప్తూ మనో, బుద్ధి, చిత్త, అహంకారాలలో మనస్సుని హనుమంతుడితో పోల్చాడు, బుద్ధిని సుగ్రీవుడితో పోల్చాడు, చిత్తమును వాలితో పోల్చాడు, రావణాసురుడిని అహంకారంతో పోల్చాడు.**

రామాయణం మనం చదువుతున్నప్పుడు ఈ సిలబస్ మనం గుర్తుంచుకుంటే ఆధ్యాత్మిక జగత్తులో మీరు ఏ ఉపన్యాసం విన్నా, ఈ సిలబస్ లోకే వస్తుంది. మనో, బుద్ధి, చిత్త, అహంకారాలను ఉపయోగించుకుని మన జీవితంలో కావలసినది పొందడం ఎలా? ఇదీ సుందరకాండ చెప్పేది. ఎలా చెప్పాడు, ఏమని చెప్పాడో చూద్దాం.

## మనస్సు యొక్క లక్షణాలు హనుమంతుడు

మనస్సు యొక్క లక్షణం ఏంటి? తన శక్తి తనకి తెలీదు. ఇంకొకడు ఎవడో వచ్చి నీవు చాలా గొప్పవాడివి నీవు చేయగలవు అని చెప్తే వాడు చేస్తాడు. లేకపోతే

నేనా, నేను ఎక్కడ చేయగలను అనుకుంటాడు. హనుమంతుడి లక్షణం కూడా మీకు తెలుసుకదా! మొదటి లక్షణం అదే. హనుమంతుడికి తన శక్తి తనకి తెలీదు. ఒకళ్ళు వచ్చి నీవు చాలా గొప్పవాడివిరా, నీవు ఇది చెయ్యి అంటే చేసేవాడట. మనస్సు యొక్క రెండవ లక్షణం ఏమిటి? తను ఏది కావాలనుకొంటుందో అదే జరిగిపోతోంది అనుకుంటుంది. ఓ స్నేహితుడు వస్తాడు అని వెయిట్ చేస్తూ నేను మీతో మాట్లాడుతూ ఉంటాను. నా మనసులో ఉంది అతడు వస్తాడేమో అని. అటువైపునుంచి ఏ మనిషి వచ్చినా గూడా నాకు ఏమనిపిస్తుంది, నా స్నేహితుడే వచ్చాడు అనుకుంటాను. దగ్గరకి వచ్చాక అబ్బే వీడు నా స్నేహితుడు కాదు అనుకుంటాను. హనుమంతుడు లంకలోకి వెళ్ళిన తరువాత సీతను వెదుకుతూ ప్రతీ స్త్రీని చూచి సీతే అనుకుంటాడు ముందు. తరువాత మళ్ళీ పెదవి విరుస్తాడు. అబ్బే, ఇది సీతకాదు అని ఇంకాస్త ముందుకు వెళతాడు. తోకకి నిప్పు అంటిస్తారు. ఏం చేస్తాడు హనుమంతుడు ? కాల్చేస్తాడు లంకని. ఆ కాలుస్తున్నప్పుడు సీత కూడా అక్కడ ఉంది అన్న సంగతి మర్చిపోయాడు. సీత గూడా కాలిపోతుంది అన్న సంగతి మర్చిపోయాడు. మనస్సు కూడా కోపము, ఆవేశము లాంటిది వచ్చినప్పుడు అసలు సంగతి మర్చిపోయి, ఉద్రేక పడిపోయి ముందుకు వెళ్ళిపోతుంది. వెళ్ళిపోయింతర్వాత బాధ పడుతుంది మనస్సు. అయ్యో! సీత కాలిపోయిందేమో! సీత కాలిపోయింది అని రాముడుకు చెప్తే రాముడు ఉండడేమో! రాముడు ఉండకపోతే లక్ష్మణుడు కూడా ఉండడు. లక్ష్మణుడు ఉండకపోతే, మనస్సు ఇలాగే ఆలోచిస్తుంది. బాధలు , దీనివల్ల ఈ బాధ వస్తుందేమో ,దీని వల్ల ఈ బాధ వస్తుందేమో, దీని వల్ల ఈ బాధ వస్తుందేమో! ఎందుకు చచ్చిపోదాం అని ప్రాయోపవేశానికి కూర్చుంటాడు. మనస్సు యొక్క లక్షణాలు హనుమంతుడికి. ఓ మంచి శకునం కనిపిస్తుందక్కడ. మళ్ళా ఉత్సాహం వస్తుంది. ఆ శకునాన్ని చూసి మళ్ళా కాదు, కాదు, కాదు, సీత బ్రతికే ఉంది. ఇంతలో ఉత్సాహం, ఇంతలో నిరుత్సాహం. నేను చేయగలనా, నేను చేయలేనా? చేయగలిగి ఉండి చేయలేనేమో అనేటటువంటి మనస్తత్వమంతా గూడా మనస్సులో ఉంటుంది. మనస్సును మీరు ప్రక్కన పెట్టాలి.

## వాలి - చిత్తము - అలవాట్లకు బానిసలం

మనస్సును ప్రక్కన పెట్టాక ఎక్కడికి వెళ్ళాలి మీరు? సుగ్రీవుడు దగ్గరకు వెళ్ళాలి. బుద్ధి దగ్గరకు వెళ్ళాలి మీరు. బుద్ధి ఏం చేస్తూ ఉంటుంది? ఇది మంచిది, ఇది చెడు అని చెప్తూ ఉంటుంది. కాని అలవాట్లకు మనం ఎంతలా బానిసలం



అయిపోయాం అంటే ప్రతీ సిగరెట్ ప్యాకెట్ మీద సిగరెట్ త్రాగకండి చాలా ప్రమాదము, ఇట్ ఈజ్ ఇంజురియస్ టు హెల్త్ అని వ్రాసి ఉంటుంది. మీ యొక్క అలవాట్ల మీద వాళ్ళకు ఎంత ధైర్యమో చూడండి. మేము ఇది విషము అని వ్రాసినా గూడా ఇది మీరు కొని త్రాగుతారు అనే ధైర్యము మాకు ఉంది అని చెబుతున్నారు వాళ్ళు. కారణం ఏమిటి? మనం అలవాట్లకు బానిసలం అయిపోయాం, వాలి - అలవాటు- (చిత్తము) వాలి ముందుకి ఎవడు వచ్చినా గూడా వాడి యొక్క సగం శక్తి పోతుంది.

## ఉరిశిక్షను సైతం తప్పించగలిగిన మోతీలాల్ నెహ్రూ ప్రతిభ

నిజంగా అలహాబాద్ హైకోర్టులో జరిగిన ఒక సంఘటన చెప్తాను నేను మీకు. అలవాట్లకి మనం ఎలా బానిసలం అయిపోతామో! మోతీలాల్ నెహ్రు గురించి మీరందరూ వినే ఉంటారు. జవహర్‌లాల్ నెహ్రు యొక్క నాన్నగారు. ఆయన అలహాబాద్‌లో చాలా గొప్ప హైకోర్టు అడ్వకేట్. ఆయన గురించి ఒక కథ ప్రచారంలో ఉంది. ఈ కథ ఎంతవరకూ నిజమో నాకు తెలియదు కాని, ఆయన తెలివితేటల గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటారో వింటే ఉరికంబం మీదకి ఎక్కిపోయిన వాడినైనా సరే ఆయన రక్షించేస్తాడు అని ప్రసిద్ధి. క్రింది కోర్టులో ఉరిశిక్ష పడినటువంటి ఒక వ్యక్తి అలహాబాదు హైకోర్టులో మోతీలాల్ నెహ్రుని లాయరుగా పెట్టుకున్నాడట. ఈయన కూడా రక్షించేస్తాను అన్నాడు. ఆ కాలంలోనే 5 లక్షల ఫీజు అడిగాడట. ఆ కాలంలో. ఊహించుకోండి ఇప్పుడు అది కోట్లు, కోట్లు. కాని ప్రాణం కోసం 5 లక్షలే ఏంటి, ఎంతయినా ఇస్తారు. ఒప్పుకున్నాడు. 5 లక్షలు ఫీజు ఇచ్చాడు. జడ్జిమెంట్ వచ్చింది. ఉరికంబం ఎక్కించండి అని. ఏమయ్యా 5 లక్షలు నీవు ఫీజు అడిగావు మేము ఇచ్చాము అంటూ వీళ్ళందరూ పరిగెట్టారు. ఉరికంబం ఎక్కించమన్నారు శిక్ష కన్‌ఫర్మ్ అయింది అంటే మీ కెందుకు భయం, భయపడకండి నేనున్నాను కదా అన్నాడు. శిక్ష వేసేశారు, ఆర్డరు కూడా వచ్చేసింది. ఫలానా 6వ తారీఖున వాడ్ని ఉరిశిక్ష వేసేస్తారు. ఇంకా నువ్వు ఉండేదేంటయ్యా అన్నారు. నేను చూసుకుంటాను కదా మీకెందుకు అన్నాట్ట. 6వ తారీఖున మాత్రం మీరందరూ వచ్చేయండి ఆ ఉరిశిక్ష పడే స్థలానికి అంటే, అక్కడ ఉరిశిక్ష వేస్తూ ఉంటే అక్కడకి ఎందుకు రావడం? నేను చూస్తాను మీ కెందుకు, నేనున్నాను కదా అన్నాడు. సరే బంధువులు వాళ్ళందరూ కూడా ఉరిశిక్ష పడే స్థలానికి వెళ్లారు. సరే హేంగ్ చేశారు. హేంగ్ చేయటం మొదలు పెట్టగానే ఈయన పరిగెట్టుకు వెళ్ళార్ట. ఎవరు? మోతీలాల్ నెహ్రు. తన భుజాన్ని అతని కాళ్ళ

క్రింద పెట్టాట్ట. పెట్టిం తరువాత ఇంక దింపేయండి అన్నాడు. అదేంటి ఇతనికి ఉరి శిక్ష వెయ్యమన్నారు కదా అంటే, అవును అక్కడ చూడండి ఏమని వ్రాసుందో అన్నాట్ట. ఏమని వ్రాసుంది ఆర్డరులో? హి షుడ్ బి హేంగ్‌డ్ అని వ్రాసుంది. వ్రేలాడదీయమని వ్రాసుంది. మీరు వ్రేలాడదీశారు. అయిపోయింది కదా! దింపేయండి అన్నాడట. అప్పటి నుంచి కోర్టులో ఉరిశిక్ష వేసినప్పుడు హేంగ్‌డ్ అంటే మోతీలాల్ నెహ్రు లాంటి వాళ్ళు ఎవరైనా వచ్చి రక్షిస్తారేమోనని చెప్పి హి షుడ్ బి హేంగ్‌డ్ 'టిల్ డెత్' అనే పదం అప్పటినుంచి కలిపారట. అంత మేధావి అతను.

## చిన్న అలవాటు ముందు ఓడిపోయిన మోతీలాల్ నెహ్రూ ప్రతిభ

చనిపోతున్న వాడిని గూడా కేవలము ఆ మాటల గారడీతో రక్షించినటు వంటి వ్యక్తి అలవాట్లకి ఎలా లొంగిపోయాడో చెప్పబోతున్నాను నేను మీకు. అలవాట్లకు మనం ఎలా బానిసలం అవుతాము అన్నది రామాయణంలో వాలి ద్వారా తెలుస్తుంది. అటువంటి మోతీలాల్ నెహ్రుయే ఇంత అద్భుతంగా మాటలు గారడీ పెట్టి చనిపోతున్న వాడ్ని బ్రతికించినటువంటి ఆ మహావ్యక్తి ఇంకో కేసులో వాదిస్తున్నాట్ట. ఇది మామూలు కేసే. ఎవడి తరపున అయితే మోతీలాల్ నెహ్రూ వాదిస్తున్నాడో వాడు గ్యారంటీగా గెలిచిపోతాడని అందరికి తెలుసు. కాని మోతీలాల్ నెహ్రుకి ఎదురుగుండా ఉన్నటువంటి ఆ వాదికి డబ్బులు అవీ లేవు కనుక, ప్లీడరుని పెట్టుకునే సామర్థ్యం లేనప్పుడు కోర్టులో ఏం చేస్తారు అంటే ఓ ప్లీడరుని కోర్టు వారే ఇస్తారు . ఈ సంఘటనలో మోతీలాల్ నెహ్రు ఎదురుగా వాదించేవాడు అప్పుడప్పుడే 'లా' చదివి పాసయినటువంటి వాడు. మోతీలాల్ నెహ్రు ముందు వాడేం వాదిస్తాడులే అనుకుంటూ ఉండేవారు. దానికి తగ్గట్టే వాడేం చేసేవాడు, మోతీలాల్ నెహ్రు ఆర్య్గుమెంట్స్ చేస్తూ ఉంటే వింటూ ఉండేవాడు. తరువాత ఇతన్ని ఆర్గ్యుమెంట్ చేయమని చెప్తే నో క్వశ్చన్స్ అనేవాడు. నేనేం ప్రశ్నలు వేయను అనేవాడు. కూర్చుండిపోయేవాడు. సరే వాదోపవాదాలతో అయిదు, ఆరు నెలలు గడిచింది. చివరి రోజు వచ్చింది. చివరి రోజు ఏంటవుతుంది, ఇటు మోతీలాల్ నెహ్రు వాదించాలి, అటువైపు చిన్న ప్లీడరూ వాదించాలి. దాని తరువాత జడ్జి తాను ఇవ్వవలసిన జడ్జిమెంట్ ఏదో ఇస్తాడు. అది చివరి రోజు పరిస్థితి. ఈ చిన్న ప్లీడరు మోతీలాల్ నెహ్రు ఎదురుగా ఉన్నటువంటి ప్లీడరు ఏం చెస్తాడు, మోతీలాల్ నెహ్రు ఇంటికెళ్ళి మోతీలాల్ నెహ్రు కారు డ్రయివర్‌తో ఒక చిన్న మాట చెప్పాడట. ఇదెంత పని తప్పనిసరిగా చేసిపెడతాను అన్నాడట ఆ కారు డ్రయివరు.



కోర్టుకి వచ్చాడు మోతీలాల్ నెహ్రూ. ఆ చిన్న ప్లీడరుని నీవు ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నావు కదా నువ్వే ముందు మాట్లాడదలుచుకుంటే నువ్వు ముందు మాట్లాడు, తరువాత నేను మాట్లాడతాను అన్నాట్ట. వద్దు సార్, మీరు చాలా పెద్దవారు. ముందు మీరే మాట్లాడండి. తరువాత నేను మాట్లాడతాను అన్నాడట. అంటే కేసు మొదలయిన దగ్గరనుంచి చివరిరోజు వరకూ గూడా ఆ ప్లీడరు ఏమీ మాట్లాడలేదు. మీరు మాట్లాడండి, మీరు మాట్లాడండి అన్నాడు. సరే మోతీలాల్ నెహ్రు లేశాట్ట. లేచి నుంచుని మట్లాడబోతున్నాట్ట. నోట్లోంచి మాటలు రావడం లేదట.ఏంటి కారణం అంటే మోతీలాల్ నెహ్రుకి ఒక అలవాటు ఉంది. వాదించేటప్పుడు తన కోటు బొత్తాన్ని ఇలా ఇలా ఇలా (తడుముకుంటూ) అనుకొంటూ ఉంటాడు. అలా అనుకొంటేనే ఆయనకు నోట్లోంచి మాట వస్తుంది. ఇలా అనుకోకపోతే నోట్లోంచి మాటరాదు. ఆ కుర్ర ప్లీడరు అది గుర్తించాడు. ఏం చేశాడు? ఆ కోటు బొత్తాని పీకించేశాడు. కారు డ్రైయివరుకు చెప్పింది అది. ఆ కోటు బొత్తాని ఊడి పడేయవయ్యా అని. అలవాట్లు. అంత మహామేధావికి, కోటు బొత్తాంకి సంబంధం ఏముంది? ఉందా ఏమైనా? అలవాటు. బానిస.

## యోగము అంటే మనస్సుని నిరోధించటం కాదు, చిత్త వృత్తుల్ని మార్చటం

వాలి ముందుకి ఎవరు వెళ్ళినా ఆఖరుకు రావణాసురుడు వెళ్ళినా అలవాట్లకు బానిసయిపోయి ఓడిపోయేవాడు. రామాయణంలోని ఈ కథ తెలుసు కదా మీకు. ఇది వినం మనం. యోగః చిత్తవృత్తి నిరోధః అలవాట్లకు బానిస కాకుండ ఉండటం ఎలాగ అనేది యోగము అని చెప్తే, యోగము అంటే మనస్సుని నిరోధించడం అని మనం అర్థం చెప్పుకుంటున్నాం. ఎంత పెద్ద తప్పటడుగు వేస్తున్నామో ఆలోచించండి. పాతంజలి యోగ సూత్రాలలో యోగః చిత్తవృత్తి నిరోధః అలవాట్లను మార్చుకునే విద్య యోగము అన్నాడు. అలవాట్లు మార్చుకోవడం ఎంత కష్టమో ఊహించండి. అది యోగము అన్నాడు కాని, మఠం వేసుకుని గాలి పీల్చివదిలి అది యోగం అనుకుంటే ఎట్టా? మీ అలవాట్లు మారాలి. మీ అలవాట్లు, ఈ అలవాట్లు మార్చటానికి, రామాయణంలో ఇచ్చిన లక్షణాలు చూడండి. ఎంత చిన్నగా, ఆ సుందరకాండను కాస్తమనం అర్థం చేసుకుంటే మన జీవితాలలోకి ఆ హనుమంతుణ్ణి, ఆ సుగ్రీవుణ్ణి, ఆ వాలిని మనం ప్రవేశింపచేసుకోగలిగితే, మన జీవితంలోకి రావాలి. అప్పుడు అలవాట్లు మారేది.

## మంచి స్థలంలో (ఋష్యమూక పర్వతం) అలవాట్లు మనల్ని ఏమీ చేయలేవు

కెమిస్ట్రీ చదువుతాం. మనల్ని ఏమంటారు, కెమిస్ట్ అంటారు. ఫిజిక్స్ చదువుతాం, ఫిజిసిస్ట్ అంటారు. ఎకానమిక్స్ చదువుతాం, ఎకానమిస్ట్ అంటారు. మరి రామాయణం చదివాక మనం రాముడిగా మారకపోతే రామాయణం చదివినట్టు ఎలా అవుతుంది? కెమిస్ట్రీ చదివిన వాడు కెమిస్ట్ అయినప్పుడు, రామాయణం చదివినవాడు రాముడు అవ్వాలి. ఆ స్థాయికి ఎదగాలి. ఆ జ్ఞానం రావాలి. మనని చూస్తే మనం ఆ స్థాయిలో జీవించగలగాలి. ఆ విధంగా జీవించటానికి ఇచ్చినటువంటి మార్గము హనుమంతుడు ద్వారా సుగ్రీవుడు, సుగ్రీవుడు అంటే ఏమిటి మంచి వాక్కు. ఈ మంచి వాక్కు గూడా అలవాట్లకు బానిస అయిపోయిన వాళ్ళకు పని చేయదు. ఎంచేతంటే సుగ్రీవుడు మాట వాలి వినడు. అసంభవం. సుగ్రీవుడు, వాలి దెబ్బలాడుకుంటే ఖచ్చితంగా మంచి మాట ఓడిపోతుంది. సిగరెట్టు త్రాగొద్దురా నాయానా అని సిగరెట్ త్రాగుతూ చెప్తాడు డాక్టరు. ఏం చేస్తాడు, వీడూ వాటికి బానిసే, వాడూ వాటికి బానిసే .అంచేత అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలి, మనం అలవాట్లకి బానిస కాకుండా ఉండాలి అంటే ఎక్కడికి వెళ్తాడు సుగ్రీవుడు? సుగ్రీవుడు అంటే బుద్ధి. బుద్ధి ఎక్కడకు వెళ్తాడు ఋష్యమూక పర్వతానికి వెళ్తాడు. ఋషుల దగ్గరకు వెళితే, దేవాలయాలలో మనం సిగరెట్లు కాల్చం. ఇంకా మనం ఆ స్థితికి ఎదగలేదు. ఎక్కడయినా ఒక మంచి స్థలానికి వెళ్తే మనం అలవాట్లకి బానిసలం అయినా ఆ అలవాటుని అక్కడ మనం ఆచరణలో పెట్టము. అందువల్ల ఋష్యమూక పర్వతం మీద ఉన్నంతవరకు సుగ్రీవుణ్ణి వాలి ఏమీ చేయలేడు. ఎప్పుడూ నిరంతరము ఋషుల దగ్గరే ఉండగలిగాం అనుకోండి మనం, అలవాట్లకు బానిసలం కాము. యోగవిద్యలో ఉన్నటువంటి ఒక చిన్న రహస్యాన్ని ఒక చిన్న సంఘటనలో చెప్పారు అక్కడ.

## రామ సుగ్రీవుల కలయికతో అలవాట్లను జయించగలం

కాని ఈ యోగవిద్యలో అలవాట్లను దాటుకుంటూ అలవాట్లకు బానిస కాకుండా ఉండటానికి ఋష్యమూక పర్వతం మీదే మనం ఉండిపోతే లాభం లేదు. ఆ సుగ్రీవుడికి రాముడితో మైత్రి జరగాలి. రామ సుగ్రీవులు కలిస్తే తప్ప అలవాట్లను మనం లొంగ దీయలేం. చాలామంది మీ రామాయణంలో ఏముందండి? వాలిని వెనకాతల నుంచి బాణం వేసి చంపాడు. ధైర్యంగా



ముందుకొచ్చి చంపలేదు కదా! ఇదా మీరు చెప్పేటటువంటి నియమాలు అవీను. దాన్నేమో మీరు చాలా గొప్పగా చదవమని చెప్తారా అని అంటూ ఉంటారు. కారణం ఏమిటంటే ఆ సంఘటనలో దేని గురించి మనం మాట్లాడుతున్నానో తెలియక మనకి దాని మీద నమ్మకం ఉన్నా అది ఏం చెప్తోందో తెలీక. రాముడు సుగ్రీవుడు కలవాలి అని చెప్పుకున్నాం గదా! రాముడు, సుగ్రీవుడు ఎందుకు కలవాలి? వాలిని, అలవాట్లను చంపటానికి. వాలిని చంపటానికి కాదు, మనలో ఉన్నటువంటి దురలవాట్లను చంపటానికి. త్రాగుడు మాని వెయ్యాలి అనుకొనేటటువంటి వ్యక్తి నేను ప్రతీరోజు బార్‌కి వెళ్లి కూర్చుంటాను. కాని త్రాగుడు మానేస్తాను అంటే కుదురుతుందా? ఏం చెయ్యాలి? బార్ వైపుకి వీపు పెట్టాలి. వెనకాతల ఉండాలి బారు. బార్ వైపు వెళ్తూ అలవాట్లను మానుకుంటాను అంటే ఎట్టా? ఆ అలవాటు ఎక్కడ ఉండాలి? నీకు వెనకాతల పడాలి. వెనకాతల పడ్డాక దాన్ని చంపగలవు. అంచేత వాలిని ఎక్కడ నుంచి కొట్టాలి? వెనకాతల నుంచే కొట్టాలి. అలవాట్లను గెలవాలంటే ముందు నుంచి ఎలా కొడతారు? కొట్టలేరు దాన్ని. అసంభవం అది.

## రామాయణంలో 6 చక్రాలను ఉపయోగించుకునే విధానం

14 భువనాలు గురించి చెప్తూ ఇవి చెప్పుకుంటూ వచ్చాన్నేను. మన శరీరంలో 6 చక్రాలు ఉన్నాయి అని చెప్పుకుంటాం మనం. భారతదేశ యోగశాస్త్రంలో ప్రవేశం ఉన్నవాళ్ళకి, యోగశాస్త్రం గురించి అంత అవగాహన లేని వాళ్ళకి కూడా మన వెన్నుపూస మీద 6 చక్రాలు ఉన్నాయి అని తెలుసు. కాని ఆ ఆరు చక్రాలని మనం ఉపయోగించుకోవటం లేదు. ఎలా ఉపయోగించుకోవాలి అనేది కూడా రామాయణంలో ఉంది. కాని 6 చక్రాలను ఎలా ఉపయోగించుకోవాలి అనేది రామాయణంలోనే ఉందా? ఒకవేళ రామాయణం మనకి తెలియకపోతే ఏమౌతుంది అనేదానికి ఋషులు ఇచ్చినటువంటి మార్గం ఏమిటి అంటే ఒకవేళ ఏదైనా విషయం మీకు తెలియకపోతే, ఏదైనా విషయాన్ని మీరు అర్థం చేసుకోలేకపోతే ప్రకృతిలో చూడండి. బయట చూడకండి. ఈనాడు సైన్సు కూడా అదే గదా చెప్తోంది. నేను మా ఫ్రెండ్స్ అందరికీ కూడా చెప్తూ ఉంటాను నేను. లైట్ అనేటటువంటి పుస్తకం చదువుతూ ఉంటాడు. మీ పిల్లల్లో కూడా సైన్సు చదివేవాళ్ళుంటే తెలుస్తుంది. కాంతి, లైట్ అనేటటువంటి ఒక పుస్తకం ఉంటుంది. వాడు రాత్రి చదువుతున్నాడు ఆ పుస్తకాన్ని. రాత్రి వాడా పుస్తకాన్ని చదువుతూ ఉంటే కరెంటు పోయింది. పుస్తకం లోంచి లైట్ రాదు కదా? లైట్ ఎక్కడనుంచి

వస్తుంది? ఆ కాంతిని ఎలా ఉపయోగించుకోవాలో మనకు తెలిస్తే, అది ప్రకృతిలో మనం ఉపయోగించుకుంటే తెలుస్తుంది. మన శరీరంలో ఉన్నటువంటి 6 చక్రాలు మనం ఇప్పుడు కూడా ఉపయోగించుకుంటున్నాం. యోగ సాధకులే కాదు, ఇక్కడ మనం కూర్చుని మాట్లాడుకుంటున్నప్పుడు మన మందరం కూడా ఉపయోగించుకుంటున్నాం. కాని ఆ ఉపయోగించుకొనేటటువంటి విద్యను మర్చిపోతున్నాం. ఏ విధంగా అయితే మనం ఊపిరి పీల్చుకుంటున్నాము అన్నది మనం మర్చిపోయామో, ఇప్పుడు గుర్తుందా మీకు ఊపిరి పీల్చుకుంటున్నాం అని? ఎప్పుడో జలుబు చేస్తే యాక్షన్-500 కావల్సి వచ్చినప్పుడు మనకి గుర్తుంటుంది. ఊపిరి పీల్చుకుంటున్నాం అని. లేకపోతే మనం ఊపిరి పీల్చుకుంటున్నాం అనేది మనకు గుర్తుండదు. అదే విధంగా 6 చక్రాలను ఉపయోగించుకుంటున్నాం కాని గుర్తించటంలేదు.

## మహాభారతంలో పంచతత్వాలని ఉపయోగించుకునే విధానం

మన ప్రపంచంలో 5 తత్వాలు ఉన్నాయి. పృథ్వీ, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము. ఈ 5 తత్వాలతో సంబంధం పెట్టుకునేటటువంటి శరీరం మనకు ఇవ్వబడింది. ఎలా ఇవ్వబడింది? మనమందరం వాసన చూడగలం. సువాసన, దుర్వాసన. ఈ వాసన చూడగలిగేటటువంటి శక్తి పృథ్వీతత్వానిది. మన శరీరంలో ఉంది. చాలా మంది నా దగ్గరకు వచ్చి మాష్టారూ కుండలినీ జాగరణ సాధన గురించి మీరేమైనా చేయగలరా అని అడుగుతూ ఉంటారు. జాగృతం అయ్యే ఉంది బాబు నీకు. మళ్ళా మీరు దాన్ని సాధన చేస్కోవటానికి ఏం ఉంది అంటాను నేను.

మీ ముక్కు వాసన చూస్తోంది. మీ ముక్కు వాసనలు చూడగలుగుతోంది అంటేనే అర్థం ఏమిటి? మీలో పృథ్వీతత్వం పని చేస్తోంది అని. లేకపోతే మీరు వాసనలు చూడలేరు. ఈ మైక్ పనిచేస్తోంది అంటే అర్థం ఏంటి? కరంటు ఉంది అని. మళ్ళా మీరు అడగక్కర్లే కరెంటు ఉందా, లేదా అని. కరెంటు లేదనుకోండి, వినిపించదు మీకు. అంచేత మీరు వాసనలు చూడగలుగుతున్నారు అంటేనే అర్థం ఏమిటి అంటే మీ శరీరంలో ఉన్నటువంటి పృథ్వీతత్వాన్ని కంట్రోల్ చేసేటటువంటి పాయింట్ పనిచేస్తోంది అని. మీకు జలుబు చేసింది అంటే పృథ్వీతత్వం దెబ్బతింది అని అర్థం ఇంకోక విధంగా.

రుచి. కారంగా ఉందా? తియ్యగా ఉందా? ఎలా ఉంది? జలతత్వం.



అతను ఎర్రరంగు బుష్ షర్టు వేసుకున్నాడు. ఇది పసుపురంగులో ఉంది. ఇది ఎర్రగా ఉంది. ఇలా ఉంది. మీరు రంగులు చూడగలుగుతున్నారు. అగ్నితత్వం.

ముట్టుకోగలుగుతున్నారు. ఇది మెత్తగా ఉంది. ఇది గరుకుగా ఉంది అనేది మీకు తెలుస్తూ ఉంది. వాయుతత్వం.

ఇదంతా కాకుండా ఆకాశతత్వం. నా మాటలు మీరు వింటున్నారు గదా! వినిపిస్తోంది గదా! ఆకాశతత్వానికి సంబంధించిన లక్షణం శబ్దము.

ఇది అంతా ఉండిగూడా రామాయణము, మహాభారతము, పంచభూతాలని ఎలా వాడుకోవాలో అదంతా తెలిసి గూడా మన శరీరంలో ఇదంతా గూడా పెట్టుకొని ఎక్కడికి వెళ్తున్నాం మనం? ఈ శక్తులు ఏవీ ఉపయోగించుకోకుండా గాఢ నిద్రలో ఉన్నాము. ఈ నిద్రని ఎలా మేల్కొలిపించగలగాలి? ఆ నిద్ర నుంచి బయటకి ఎలా వెళ్ళాలి అనే దానికి రెండు ఫార్ములాలు ఇచ్చారు మన ఋషులు. ఆ రెండు ఫార్ములాలు మీరు మననంలో ఉంచుకోండి. ఎలా ఉపయోగించుకొంటారు అన్నది మెల్లి మెల్లిగా మీకే అవగాహనలోనికి వస్తుంది.

## యోగవిద్య వలన ధర్మాచరణయే మీ సహజ ప్రవృత్తి అవుతుంది

భగవద్గీతలో అర్జునుడు మన అందరి మనస్సుల్లోను వచ్చేటటువంటి అనేక ప్రశ్నలు శ్రీకృష్ణ భగవానుడికి వేస్తాడు. అందులో చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్న ఏంటి అంటే అథకేయ ప్రయుక్తోయం పాపంచరతి పూరుషః తెలిసికూడా మనిషి ఈ తప్పు ఎందుకు చేస్తాడు? ఇది తప్పు అని తెలుసు. ఇది చేయకూడదని తెలుసు. అయినా కూడా మనిషి తప్పెందుకు చేస్తాడు? ఆ మహాభారతంలోనే దుర్యోధనుడు కూడా ఒక మాట అంటాడు, జానామి ధర్మం నచమే ప్రవృత్తిః ధర్మం అంటే ఏంటో నాకు తెలీక కాదు, నాకు తెలుసు. కాని ధర్మాచరణ చెయ్యాలనే ప్రవృత్తి నాలో లేదు అంటాడు. పాపం ఏడుస్తూ చెప్తాడు విదురుడితో. నాకు తెలీకేం కాదు, తప్పు చేస్తున్నానని తెలుసునాకు. ఏది అధర్మమో నాకు తెలుసు. 'కానీ నచమే విముక్తిః నేను బయటపడ లేకుండా ఉన్నాన్నేను. ఏం చెయ్యమంటావునన్ను అంటాడు. దానికి జవాబు చెప్తాడు శ్రీకృష్ణుడు. యోగవిద్యను మీరు నేర్చుకోండి. మొత్తం భగవద్గీత అంతా అదే. ఆ యోగవిద్యను గనక మీరు నేర్చుకోగలుగుతే ఈ ప్రశ్నకు జవాబు మీకు దొరుకుతుంది. ధర్మాచరణ చెయ్యటంలో సహజంగానే మీకు ప్రవృత్తి వస్తుంది. అధర్మము చెయ్యకుండా ఉండటంలో

సహజంగానే నివృత్తి వస్తుంది.

## యోగవిద్యను అందిస్తున్న సూర్యుని వైపే ఈనాటి వైజ్ఞానికుల దృష్టి

ఆ యోగమార్గం ఎక్కణ్ణుంచి నేర్చుకోవాలి మనం? ఆ యోగ మార్గాన్ని నేర్చుకోవటానికి ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్. ఈ యోగాన్ని మొట్టమొదట నేను సూర్యుడికి చెప్పాను అన్నాడు. ఇందాకా నేను చెప్పాను కదా ఏవిధంగా మన శరీరంలో 5 తత్వాలు ఉన్నా, ఆ 5 తత్వాలు ఉపయోగించుకునే సామర్థ్యం ఉన్నా, దాని గురించి మనం ఉపయోగించకుండా ఆలోచించకుండా ఉన్నామో, యోగశాస్త్రం మొత్తం రహస్యం సూర్యుడు దగ్గర నుంచి వస్తోంది. ఆ సూర్యుడి దగ్గరనుంచి సృష్టి ఆదిలో వచ్చినటువంటి ఆ యోగశాస్త్ర రహస్యాలు అలాగే వస్తోన్నప్పటికీ కూడా సకాలేన మహతా యోగోనష్టః పరంతప. కాల ప్రవాహంలో ఆ యోగం నాశనం అయిపోయింది అంటాడు. ఇది గుర్తుంచుకోండి. ఇప్పుడు యే యోగం గురించి మనం మాట్లాడుతున్నామో, దేని గురించి మనం మాట్లాడుతున్నా వచ్చేది ఆ సూర్యుడి దగ్గరనుంచే. ఈనాడు మళ్ళా వైజ్ఞానికులు కూడా అ సూర్యుడు దగ్గరికే వెలుతున్నారు. ఇంకోగతి లేక. మీరందరు పెట్రోలు కొట్టించుకోవడానికి బంకు దగ్గరకు వెళితే అక్కడ పెద్ద బోర్డు కనిపిస్తోంది. ఒక బిందువు వేస్తాడు, ఒక చుక్క. ఆ చుక్కని మీరు రక్షించకపోతే, ఆ పెట్రోలు చుక్క మీరు వేస్టు చేస్తే ఇంక నడకే గతి మీకు. ఇంకేం లేదు అని రాసి ఉంటుంది. అంటే ఏంటి, ప్రకృతిలో అన్ని రకాలైనటువంటి శక్తుల్ని మనం పీల్చుకొని తినేశాం, తాగేశాం, ఇంక మిగిలిన శక్తి ఒకటే. సూర్యుడు యొక్క శక్తిని మనం ఉపయోగించుకోవటం నేర్చుకోలేదు ఇంకా. కానీ సూర్యుడు యొక్క శక్తిలో ఉన్నటువంటి అద్భుతమైనటువంటి గొప్పతనం ఏంటంటే, మీరు ఎంత ఉపయోగించుకున్నా అది తరగదు. కొన్ని కోట్ల సంవత్సారాల నుంచి ఆ శక్తి అలాగే వస్తోంది. ఇంకా కొన్ని కోట్ల సంవత్సరాల వరకూ కూడా ఆ శక్తి అలాగే ఉంటే ఆ యోగవిద్యను నేర్పేటటువంటి ఆ సూర్యుని వదిలేసి మిగతా చోట్ల పడ్డాం మనం. తరవాత యేం చేస్తాడో చూడండి అక్కడ, ఈ దేవాలయంలో మనం కూర్చున్నందుకే కాబోలు ఈ విషయానికి ప్రాముఖ్యత ఎక్కువ.

## సూర్యోపాసన వల్లనే ఇక్ష్వాకు వంశపు సామర్థ్యం

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయం వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వా కవేబ్రవీత్ ఇక్ష్వాకు వంశంలో పుట్టినటువంటి ఆ రాముడు, ఆ



ఇక్ష్వాకు వంశీయులు చేసిన సూర్యోపాసనను మరచిపోయాం. ఆ రాముణ్ణి అయితే తలుస్తున్నాం తప్ప ఆ రాముడికి శక్తి వెనకాతల ఎక్కణ్ణుంచి ఉంది? ఏ సూర్య భగవానున్ని ఉపయోగించుకొని ప్రాణ జాయతో వచన న జాయ్. ప్రాణం పోతేపోవుగాక! కానీ నువు చెప్పిన మాట పోకూడదు అనేటటువంటి ఆ అద్భుతమయినటువంటి సామర్థ్యం ఆ ఇక్ష్వాకు వంశానికి, ఆ రాముడు యొక్క వంశంలో ఎక్కడనుంచి వచ్చింది? సూర్యభగవానుడి ఉపాసనవల్ల, అది వినం. మిగతాదంతా చదువుతాం. రామాయణం మొత్తం చదివేస్తాం. కానీ ఆ సూర్యుణ్ణి ఎలా పట్టుకున్నారో, రామాయణంలో ఆ సూర్యుడి దగ్గర ఉన్న శక్తిని ఎలా పట్టుకున్నారో అనేది మనం ఆలోచించం.

## ప్రకృతిలోని లయబద్ధతే గాయత్రి

భగవద్గీతలో ఆ సూర్యుణ్ణి ఎలా పట్టుకోవాలో చెప్పాడు. ప్రకృతి అంతా కూడా ఒక లయబద్ధంలో ఉంటుంది. ఎవ్రి థింగ్. ప్రతీ 24 గంటలకు సూర్యుడు ఉదయిస్తాడు, మళ్ళా అస్తమిస్తాడు. ప్రతీ సంవత్సరానికి పృథ్వి ఒకసారి సూర్యుడు చుట్టు తిరుగుతూ ఉంటుంది. ప్రకృతిలో ప్రతీది కూడా ఒక లయబద్ధత కలిగి ఉంటుంది. ఆ లయబద్ధతనే గాయత్రి అన్నారు. ప్రకృతిలో ఉన్నటువంటి గాయత్రిని పట్టుకోండి అని ఆ భగవద్గీతలోనే చెప్తాడు. ఛందస్సుల్లో గాయత్రిని నేనే అని.

## గాయత్రీ మంత్ర అనుసంధానంతో సూర్యకిరణాల ద్వారా వేదవిద్య

ఆ గాయత్రిని వదిలేశాం మళ్ళీ మనం. అది తప్ప మిగతావంతా పట్టుకొంటున్నాం. కాని పట్టింది ఇప్పుడు ఎలక్ట్రిసిటీ ఉంటే మైకు పని చేస్తుంది, మీ ఫేనులు పనిజేస్తాయి, ట్యూబ్‌లైటులు పని జేస్తాయి, అన్నీ పని జేస్తాయి. కాని ఎలక్ట్రికల్ కనెక్షను వద్దే వద్దు. నాకు మైకూ కావాలి. ట్యూబ్ లైటూ కావాలి, టీ.వీ. కావాలి అంటే పెట్టుకోండి, అవేమీ పని చెయ్యవు. మన భారతదేశ సంస్కృతి అంటేనే ఏంటో తెలియకపోవడానికి కారణం ఏంటీ అంటే సూర్యుడు నుంచి వస్తోన్నటువంట ఈ విద్యను, వేదవిద్యను, సూర్యుడు నుంచి వచ్చేటటువంటి ఈ కిరణాలను గాయత్రీమంత్రంతో అనుసంధానం చేసుకొని, ఎలా చదువు కోవాలో మర్చిపోయాం.

## అంతర్ దృష్టిని కలిగించే ఉపనయన సంస్కారం

ఉపనయన సంస్కారం అంటాం మనం. సంస్కారం, అలవాట్లను

మార్చుకోవటం. ఉపనయన సంస్కారంలో యే అలవాట్లు మార్చుకొంటాం? బయట కాదయ్యా నీవు వెతుక్కోవలసింది. ఏదైన జ్ఞానం కావాలి అంటే లోపల ఉంటుంది. ఓ పెద్ద డాక్టరు ప్రక్కనుంచి వెళ్లిపోతూ ఉంటాడు. చాలా గొప్ప డాక్టరండి, అయనకు తెలీని విషయాలు ఏమీలేవు వైద్య విద్యలో అంటాం. ఎలా ఉంటాడు? మామూలుగానే ఉంటాడు. కాని అసలు తేడా ఎక్కడ వచ్చింది? అతని అంతరంగంలో వస్తుంది. అతని జ్ఞానంలో వస్తుంది. అతని జ్ఞానానికి, మన జ్ఞానానికి తేడా ఏ విధంగా అవుతే వస్తోందో ఆవిధంగా సూర్యుడు నుంచి వచ్చేటటువంటి ఆ అద్భుతమైనటువంటి జ్ఞానాన్ని మనమందరం పట్టుకోవటానికి చేయవలసినటువంటి మార్గము గాయత్రీమంత్రంలో ఉంది. ఆ మార్గాన్ని పట్టుకునే విధానం ఉపనయన సంస్కారం ద్వారా అందజేయబడుతుంది.

కానీ అంతకంటే ముఖ్యంగా దాంట్లో ఉన్నటువంటి రహస్యాలను మనం తెలుసుకోవడానికి మూడు ముక్కలు మీరు మనసులో గుర్తుంచుకోండి. గాయత్రీ రామాయణం అంటూ ఉంటాం. వాల్మీకి గురించి చెప్తూ చాలామంది పండితులు ఏం చెప్తారు అంటే, రామాయణము కేవలము గాయత్రీమంత్రాన్ని వివరించటానికి వ్రాసారు అని. గాయత్రీ రామాయణం అని అసలు వేరుగా చాలా ప్రచారంలో గూడా ఉంది. దాని గురించి కూడా ఒకసారి చూసుకుని నేను చెప్పిన విషయాలు మళ్ళా గుర్తుంచుకోండి ఒకసారి.

## మనలో భగవత్ శక్తి వ్యక్తీకరణకు తోడ్పడే దేవాలయాలు

దేహో దేవాలయ పోక్తః ఫస్ట్ పాయింట్, దేవాలయానికి మన శరీరానికి ఉన్నటువంటి సంబంధాన్ని గుర్తుంచుకొని మీరు దేవాలయాలకి వచ్చినప్పుడు ఆ భగవంతుడి యొక్క శక్తి మనలో రావటానికి కావలసినటువంటి ఇన్స్టుమెంట్స్ అంతా ఆ దేవాలయాల్లో ఉంటాయి. దాన్ని మీరు ఎలా ఉపయోగించుకొంటార్లు అనేది కొంచెం ఆలోచిస్తే మీకే తెలుస్తుందది. మీకు తెలీక కాదు. మర్చిపోయారంతే ఆ విషయం మీరు ఈ ఏంగిల్‌లో మీరు ఆలోచించలేదు.

## మొత్తము ఆధ్యాత్మికత సిలబస్ - ఆరు చక్రాలు, అయిదు కోశాలు, మూడు గ్రంధులు

రెండోది నేను ఏం చెప్పాను. మన శరీరంలో 6 చక్రాలు ఉంటాయి. 5 తత్వాలు ఉంటాయి. 6 చక్రాల గురించి రామాయణము, 5 తత్వాల గురించి



మహాభారతము చెబుతాయి. అంచేత రామాయణ, మహాభారతాల్ని కథల్లాగా చదవకండి. రామాయణాన్ని మీ షట్చక్ర జాగరణకు ఉపయోగించుకోండి. మహాభారతాన్ని మీ పంచకోశ జాగరణకు ఉపయోగించుకోండి. మొత్తం ఎంతయ్యాయి? 6+5=11. ఈ ఆరు చక్రాలు, ఈ 5 కోశాలతో పాటు మీరు చేయవలసిన పని ఇంకొకటి ఉంది. జాగ్రత, స్వప్న, సుషుప్తి అవస్థల్ని దాటండి. వీటిని మూడు గ్రంధులు అంటాం మనం. ఇదీ మొత్తం అధ్యాత్మికత యొక్క సిలబసు. ఈ సిలబసును మీరు గుర్తుంచుకుని ఏ పుస్తకమయినా చూడండి, ఇదే ఉంటుంది. మీరు తిరుప్పావై అనండి దాన్ని, యజ్ఞం అనండి, దేవాలయం అనండి, వేదాలు అనండి, ఏదైనా అనండి. సిలబస్ ఇది. మన శరీరంలో ఉన్నటువంటి 6 చక్రాలు, మనలో ఉన్నటువంటి 5 కోశాలు ఈ 6+5 పదకొండింటిని ఉపయోగించుకొని జాగ్రదావస్థను, స్వప్నావస్థను, గాఢ నిద్రను దాటి ఆ తురీయస్థితికి మనం వెళ్ళగలుగుతేనే శాంతి లభిస్తుంది తప్ప శాంతి, శాంతి, శాంతి అనుకొని ఎన్ని గుడులు, ఎన్ని గోపురాలు తిరిగినా ఏమీ లాభం ఉండదు.

## ఈ చతుర్ధశ భువనాల కొరకే సాధన, స్వాధ్యాయాలు చేయండి

కాని ఈ విషయాన్ని మాత్రము మళ్ళీ మళ్ళీ నేను చెబుతున్నాను. మీరు దయచేసి రిపీట్ చేసుకోండి మళ్ళా. ఆరు చక్రాలకి, తత్వాలకి ఉన్న సంబంధము, 5 కోశాలకి, తత్వాలకి ఉన్నటువంట సంబంధము, జాగ్రదావస్థలో, స్వప్నావస్థలో. నిద్రావస్థలో ఎలా జీవించగలం అనేది మీరు ఆలోచించగలుగుతే మొత్తము మన భారతీయ సంస్కృతి మన చేతిలో ఉంటుంది. కాని చెప్పటం చాలా తేలికే. ఈ యాంగిల్‌లో వెళ్ళాలంటే మీరు చాలా స్వాధ్యాయాలు చేయాలి, చాలా సత్సంగాలు చేయాలి. కాని ఏ సత్సంగాలు చేసినా ఏ స్వాధ్యాయాలు చేసినా దయచేసి ఇది మర్చిపోకండి. దీని కోసం చేస్తున్నాం మనం. ఆరు చక్రాల జాగరణకైనా చేస్తూ ఉండాలి అది. లేకపోతే జాగ్రదావస్థని దాటి స్వప్నావస్థలోకి వెళ్ళటానికి అయినా చేస్తూఉండాలి. లేకపోతే స్వప్నావస్థను దాటి నిద్రావస్థలోకైనా వెళ్ళటానికి చేస్తేనే ఉపయోగం ఉంటుంది తప్ప, మనం చేసేటటువంట సాధనలన్నీ ఎక్కడున్నాయి అంటే జాగ్రదావస్థలోనే ఉన్నాయసలు. లోపలకి వెళ్ళటం లేదు. ఆ లోపలకి వెళ్ళి మనమందరము కూడా ఆ ఋషుల యొక్క అనుగ్రహాన్ని పొందగలగాలి.

# చరిత్రలోని అతి ముఖ్య సంఘటనలలో పరమగురువుల ప్రత్యక్ష పాత్ర

(1991 లో ఒంగోలులో యిచ్చిన ఉపన్యాసం.)

ఓం...ఓం....ఓం...

ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్

## విశిష్టమానవుల సమూహము - ఐన్‌స్టీన్

ఈ 10 సంవత్సరాలకాలంలో (2 సం॥) మనకి ఇంతవరకు తెలియనటువంటి ఒక విశిష్టమానవుల సమూహము ఏం చేయాలని అనుకొంటున్నదో మనం తెలుసుకోవటానికి మొట్టమొదటి ప్రయత్నం చేద్దాం. ఇది తెలియటానికి ముందు మన 20వ శతాబ్దంలో జరిగినటువంటి రెండు ప్రపంచయుద్ధాలు 1914 నుంచి 1918 అది ఒక పీరియడ్. 1939 టూ 1945 రెండవది. ఈ రెండు ప్రపంచ యుద్ధాలు జరిగిన తర్వాత ఐన్‌స్టీన్‌ని మూడవ ప్రపంచయుద్ధం పరిస్థితి ఎలాగుంటుంది అని అడిగారట. మూడవ ప్రపంచయుద్ధం వచ్చినప్పుడు ఎలాగుంటుంది అంటే మూడవ ప్రపంచయుద్ధం గురించి నేను చెప్పలేను కాని, 4వ ప్రపంచ యుద్ధం గురించి మాత్రం నేను ఖచ్చితంగా చెప్పగలను. దాన్ని మాత్రం కర్రలతోను, రాళ్ళతోను కొట్టుకుంటారు అన్నాట్ట. అంటే మూడవ ప్రపంచయుద్ధమే కనుక జరుగుతే ఇంతవరకు మానవజాతి సంపాదించుకున్నటువంటి, సమీకరించుకున్నటువంటి సో కాల్డ్ సివిలైజేషన్, సో కాల్డ్ అని ఎందుకంటున్నాను అంటే, యాక్చువల్‌గా సివిలైజేషన్ లేదు. సంస్కృతీ లేదు. కాని సంస్కృతి ఉన్నది అనే ఒక అపోహ ఉంది. దట్ వుయ్ ఆర్ సివిలైజ్డ్ అనే ఒక కూడని అహంకారము. దీని గురించి ఐన్‌స్టీన్ ఇంకొక మాట గూడ చెప్పాట్ట. ఏమని చెప్పారు అంటే ఇప్పుడు ప్రపంచంలో శాంతి లేదు. శాంతి అని మీరు అనుకుంటున్నది రెండు యుద్ధాల మధ్య ఉన్నటువంటి ప్రిపరేషన్‌కి కావలసిన సమయము అని. ఐన్‌స్టీన్ గురించి నేను ఎందుకు చెప్తున్నాను అంటే మనం ఏ విశిష్టవ్యక్తిసమూహాన్ని గురించి మాట్లాడుకుందామని అనుకుంటున్నామో, ఆ వ్యక్తి సమూహాలు మొట్టమొదటి సారిగ ఐన్‌స్టీన్‌ని పోజిటివ్ వేలో కాంటాక్ట్ చేశాయి.



## హిట్లరు - జ్యూస్ (యూదులు)

ఎలా కాంటాక్ట్ చేశాయి అంటే అటు హిట్లరు ముందుకొచ్చేస్తున్నాడు. హిట్లరు చరిత్ర తెలుసున్న వాళ్ళు హిట్లరు యొక్క స్ట్రేచరు అంటే భౌతికమైన పర్సనాలిటి చూస్తే నవ్వొస్తుంది. చార్లీ చాప్లిన్ స్టైలులో ఉండేవి అతని మీసాలు, మనిషి, ఆ అరుపు. మీరు హిట్లరు మోహం గుర్తుచేసుకుంటే అదేదో పెద్ద భయంకరమైనటువంటి పర్సనాలిటీ కాదు. కానీ అతను అసలు ప్రపంచాన్నంతటినీ శాసించటానికి కలలు కనగలిగాడు అనేదే ఒక విచిత్రమైనటువంటి పరిస్థితి. అసలు ఆ సంఘటన వెనకాతల ఉన్నటువంటి కారణాలు గనక మనం ఆలోచించుకుంటే దీని వెనకాతల హిమాలయాల్లో ఉన్నటువంటి గ్రీన్‌లార్డ్ అనే సంస్థ పని చేసింది అని తెలుస్తుంది. దీని గురించి స్పెషల్‌గా డిటైల్డ్‌గా తెలుసుకోవాలి అంటే స్పియర్ ఆఫ్ డెస్టినీ అని ఓ పుస్తకం ఉంది. అది మొదలెడితే ఒకేసారి మీరు పూర్తి చేయలేరు. అందులో ఓ చాలా తమాషా అయినటువంటి ప్రయోగం చేస్తాడు హిట్లరు. హిట్లర్‌కి జ్యూస్ అంటే పడేది కాదు. జ్యూస్ ఉండకూడదు అని. ప్రపంచంలో మనిషి అంటే ఆర్యుడే అని. భారతీయులు, సుభాస్ చంద్రబోస్ అంటే చాలా ఇష్టం. ఏంచేతంటే ఆర్యులు కనక. అంతకంటే పెద్ద కారణం ఏం లేదు. హిట్లర్‌కి జ్యూస్ మీద ఉన్నటువంటి అసహ్యం ఏ స్థాయికి వెళ్ళిపోయింది అంటే ఒక్కరోజులో 60 వేల మందిని చంపిస్తాడు. హిస్టారికల్ ఫేక్ట్ లో ఒకే ఒక్క రోజులో గేస్ ఛాంబర్‌లో పడేసి 60వేల మంది జ్యూస్‌ని తీసుకెళ్ళి జస్ట్ ఒక స్విచ్ నొక్కటం 60 వేల మంది హుష్ అంటం. (అప్పుడే జరిగింది.) ఎక్సటెర్మినేషన్ అఫ్ జ్యూస్. మనం ఈ పెస్టిసైడ్స్‌కి వాడతామే, బొద్దింకలు అవీ వచ్చాయి, వాటిని తీసి పారెయ్యాలి, ఎక్స్టెర్మినేట్ చేసెయ్యాలి అని. అతను వాడిన భాష అది, జ్యూస్‌ని పూర్తిగా ఎక్స్టెర్మినేట్ చేసెయ్యాలి. అసలు వాళ్ళకి జీవించే హక్కు లేదు, అసలు వాళ్ళు మనుష్యులు కాదు అనేవాడు. మానవ జాతిలో ఉన్నటువంటి యానిమల్స్ అనేవాడు.

## అవతారమూర్తి క్రైస్ట్ రాబోతున్నాడు అని మొదట స్లోగన్ ఇచ్చింది యూదులే

ఈ జ్యూస్‌మీద మానవజాతికి ఇంత అసహ్యం రావటానికి కారణం గూడా మనం కొంచెం తెలుసుకుంటే ఈ అయిదో పూర్ణిమ గురించి మనం మొట్టమొదట నుంచీ చెప్పకుంటూ వస్తోన్న గురువుగారి తపన ఉందే అది అర్థమవుతుంది. అసలు ఒక అవతారమూర్తి రాబోతున్నాడు, ఆ అవతారమూర్తికి మనం తయారయ్యి

ఉండాలి అని మొట్టమొదట ఆ స్లోగన్ ఇచ్చింది జ్యూసే. పాలస్తీన్ అదేంటి బెంతలెహము ఆ ఏరియాలో అసీమ్స్ అనే జ్యూస కల్ట్ ఉండేది. వాళ్ళు ద ఏడ్వంట్ ఆఫ్ క్రైస్ట్, జాన్ ద బాప్టైస్ట్ అతను ముందు చెప్తూ ఉండేవాడు. క్రైస్ట్ అనే అతను రాబోతున్నాడు, ఓ అవతారమూర్తి రాబోతున్నాడు, అంచేత మీరందరూ రెడీగా ఉండాలి అని చెప్తూ ఆ అవతార మూర్తి కోసం మీరందరూ రెడీగా ఉండాలి అన్నాడు. ఆ అవతారమూర్తి జ్యూస కుటుంబంలోనే పుట్టాడు. అతను గూడా జ్యూసే. క్రైస్ట్ కూడా జ్యూసే. అవతారమూర్తి వస్తాడు అని కలలుకనే సమాజంలోనే అవతారమూర్తి రావాలి. కాని తర్వాతేమయింది? మనిషి యొక్క దౌర్భాగ్యం అనుకోండి, లేకపోతే మనిషి యొక్క ఆలోచించగలిగే నైజం అనుకోండి, ఏమైనా అనుకోండి. ఎవడి కోసం అవుతే వాడు కలలు కంటాడో వాడు వచ్చినప్పుడు వాణ్ణి గుర్తించడు. అంతవరకూ వాడి కోసమని వెయిట్ చేస్తూ ఉంటారు, ప్రార్థనలు చేసేస్తూ ఉంటారు, అన్నీ చేసేస్తూ ఉంటారు గానీ ప్రతీ అవతారమూర్తి వెనకాతల జరిగినటువంటి చాలా విచిత్రమైన సంఘటన అసలు. అంటే యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత నేను వస్తాను అని చెప్పినట్టే అక్కడా చెప్తాడు నేను వస్తాను అని. కానీ ప్రతీసారి డౌట్ వస్తానే ఉంటుంది. కృష్ణుడు మీద గూడా డౌటే, రాముడి మీర గూడా డౌటే. అసలు భక్తుడు జీవితం మొత్తం గూడ అనుమానాలతో స్టార్ట్ అవుతుంది. అసలు శ్రద్ధతో, ఏ విధమైనటువంటి అవిశ్వాసం లేకుండా ఉన్నటువంటి వ్యక్తిత్వం భక్తుడు. కానీ అసలు అన్ని అనుమానాలు భక్తుడికే ఉంటాయి. హనుమంతుడుతో సహా.

## శాధనాపథంలో ఎదురయ్యే అడ్డంకులు

### ఎ) మనస్సు - చేయగలనా చేయలేనా అనే అనుమానం

హనుమంతుడి కేరెక్టరు వాల్మీకి ఎంత బాగా చిత్రీకరిస్తాడంటే అసలు నేను దాటగలనా, దాటలేనా? అక్కణ్ణుంచి స్టార్ట్ అవుతుంది. అసలు నేను సాధన చేయగలనా, చేయలేనా? అలాగే అసలు నేను సముద్రాన్ని దాటగలనా, దాటలేనా? సరే ఓ పదిమంది కలసి తోస్తారు, అబ్బే నువ్వు చాలా మంచి సాధకుడివి, మాకు తెలుసుగదా! అంచేత ఇది ఫస్ట్ డౌట్ అసలు. స్టార్ట్ అవుతాం. సరే గెంతుతాడు.

### బి) మైనాకుడు - శారీరక లోటుపాట్లు - జెనెటిక్ ఫేక్టరు

గెంతిన మరుక్షణం మొట్టమొదట అడ్డు తగిలేది ఎవరు? మైనాకుడు అడ్డు తగుల్తాడు. ఏమని చెప్తాడు, నేను మీ తండ్రి స్నేహితుడ్ని అంటాడు. అంటే



జెనెటిక్ కోడ్. ఒకొక్కసారి మన శారీరక నిర్మాణము మనం ఎన్నుకున్న సాధనా పద్ధతికి అనుకూలంగా ఉండదు. అది ఒకటి సాధకులు చూసుకోవాలి. అంటే హఠయోగంలో బద్ధపద్మాసనం వేసుకుని మూడు గంటలసేపు కూర్చోవాలి అనుకున్నాం అనుకోండి. నా ఉద్దేశ్యం ఎవరూ కూర్చోలేరు మనలో. కనీసం నేను కూర్చోలేను. అసలు పద్మాసనమే వేయలేను. బద్ధపద్మాసనం ఎక్కడ్నుంచి వేస్తాను. అంచేత ఈ మైనాకుడు అనేది ఏంటీ అంటే మన జెనెటిక్ ఫేక్టరు. మనకి శారీరకంగా ఉన్నటువంటి లోటుపాట్లు అవీ తెలుసుకుని సాధన మొదలుపెట్టాలి తప్ప చాలా బావుందే ఈ సాధన అనుకుని చేస్తే లాభం లేదు. గురువుగారుతో పాటు గురుభాయీ అంటాం హిందీలో-తెలుగులో ఏమంటారు దాన్ని? క్లాస్మేట్స్‌లాగా అన్నమాట. అంటే ఒకే గురువు యొక్క శిష్యులు. మనం పండిత శ్రీరామశర్మ ఆచార్యకి శిష్యులం కనక, మనమందరం గురుభాయిలం అన్నమాట. అలాగే గురువుగారి సహాధ్యాయి ఒకతను జయపూర్‌లో ఉన్నాడు. ఇప్పటికీ గూడా. గురువుగారు అఖండజ్యోతి అనే మాగజైన్ పబ్లిష్ చేస్తే, అతను యంత్ర్ మంత్ర్ తంత్ర్ అనేదటువంటి మాగజైన్ పబ్లిష్ చేస్తున్నాడు. అంటే ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే మన శారీరకమైన లోటుపాట్లను తెలుసుకోకుండా ఆ పేరు అదీ చూసి చాలా బావుంది ఆ విధమైన సాధన చేద్దాం అనుకుంటే వచ్చేదటువంటి ఇబ్బందులు గమనించుకోవాలి. ఆయన ఒక 40 డేస్ కేంప్ హిమాలయాల్లో శ్రీ నగర్ దాటాక పెట్టాడు. కేంప్ ఏంటీ అంటే ఆకాశ గమన సిద్ధి. ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళు 400 రూపాయలు ఏవో కేంప్ ఫీజ్, అంటే మరి హిమాలయాలపైకి తీసుకెళ్ళాలి గదా; అంచేత ఫీజ్ పెట్టాడు. హీ ఈజ్ కేపబుల్ ఆఫ్ దట్. గురువుగారి గురువుగారి (దాదాగురుదేవులు) శిష్యుడే అతను గూడా. పేరు వినుంటారు, నేను చాలాసార్లు చెప్పాను, పండిత శ్రీమాలి. ఆశ్చర్యం ఏంటీ అంటే ఆయన భార్యపేరు గూడా భగవతీదేవి శర్మాయే. ఆయన ఇలాంటి సాధనలు చేయిస్తూ ఉంటాడు. కానీ ఆయన ఒక కండిషన్ పెట్టాడు. మీ అంతట మీరు ఏదో డబ్బు కట్టేస్తాను వచ్చేయాలి అంటే రాదది. కొన్ని కండిషన్స్ ఉన్నాయి, కొన్ని జెనెటిక్ కోడ్స్ ఉన్నాయి. దాని ప్రకారం నేను ఎన్నుకున్నాక మీరువస్తే మీకు గ్యారంటీ ఉంది. మాకు ఆ గ్యారంటీ వద్దు మేం నేర్చుకుంటాం మాకు నేర్పేయండి అంటే గ్యారంటీ లేదు అంటాడు. ఆశ్చర్యం ఏంటి అంటే, నేను గ్యారంటీ ఇస్తానన్నా గూడా ఎవడూ చెక్ చేయించు కోకుండా మాకు వచ్చినా రాకపోయినా మేం కేంప్ కొస్తాం అని డబ్బులు ఇచ్చుకుని వచ్చేస్తారు తప్ప, ఎవరూ

నాకు అర్హత ఉందా లేదా అని చెక్ చేయించుకుని ఇంత వరకూ రాలేదు అని ఓ పుస్తకం వ్రాశాడు. సాధనాసే సిద్ధి అనే పుస్తకంలో. ఇంత వరకూ దాన్ని ఎవడూ నేర్చుకోలేదట. ఎంచేత? అర్హత ఉందో లేదో తెలుసుకోకుండా అర్హత లేనివాళ్ళే ఎక్కువమంది డబ్బు కట్టేసి వెళ్ళిపోవటం, ఎంచేతంటే శ్రీనగర్ పైకి తీసుకెళ్ళిపోతాడు గదా! హిమాలయాల్లో తిరగటం, వచ్చెయ్యటం. ఇదే మైనాకుడు అడ్డు తగలడం అంటే.అడ్డు తగుల్తాడు. ఈ మైనాకుణ్ణి దాటతాడు హనుమంతుడు.

సి) సురస - సాధనలో వచ్చే సిద్ధులు

ఈ మైనాకుడు అడ్డు తగిలిన తరవాత అడ్డొచ్చేది ఎవరు, సురస. సాధనలో రుచి పెరుగుతుంది. కబుర్లు చెప్పుకోవాలి అనే బదులు జపంచెయ్యాలి అని ఎవరికో అనిపిస్తుంది. వాళ్ళు సురసని ఫేస్ చేశారు అన్నమాట. అంచేత ఆ సురస, దేవతల నుంచి వస్తుంది. అంటే సిద్ధులు. సాదనలు చేసేటప్పుడు వచ్చేటటువంటి సిద్ధులు మనకి అడ్డు తగుల్తాయి. అక్కడ నాకింత సిద్ధి వచ్చింది కనక నేను చాలా గొప్పవాణ్ని అనుకోకుండా ఉండి ఓ దోమలాగా అయిపోతే వాడు, అంటే హెమిలిటీ కనక వాడికి పూర్తిగా వచ్చేస్తే, దోమలాగ కనక అయిపోతే, అందుకే ఇన్ని ధోమలు వస్తున్నాయేమో, అలా తయారయిపోవాలి అని మనకి ట్రైనింగ్ ఇస్తున్నాయేమో అవి. ఈ దోమలాగ అయిపోయి నోట్లోంచి బయటకి వచ్చేస్తాడు.

డి) సింహిక - పాస్ట్ కర్మ

సరే తరవాత సింహిక అడ్డు తగుల్తుంది. అంటే వాడి పాస్ట్ యాక్షన్స్, వాడి పాస్ట్ కర్మ. వాడి నీడ ఎప్పుడూ వాడితో పాటే వస్తూ ఉంటుంది కదా!

## క్రైస్ట్‌కి శిలువ వేయించటంద్వారా మొత్తం తమ జాతికే శిలువ వేసేసుకున్న యూదులు

ఈ విధంగా ఈ గ్రీన్‌లాఢ్జీ యొక్క యాక్షన్స్ అన్నీ గూడా ఆ స్పియర్ ఆఫ్ డెస్టినీలో ఏ విధంగా వర్ణిస్తాడు అంటే అసలు హిట్లర్‌కి ఆర్యుల మీదింత ప్రేమ ఎందుకుంది? జ్యూస్ అంటే ఇంత అసహ్యం ఎందుకుంది అనే దానికి ఎక్స్‌ప్లనేషన్ ఇస్తూ ఆ ఎక్స్‌ప్లనేషన్‌లో మనం తీసుకోవలసిన జాగ్రత్తలు చాలా ఉంటాయి. సాధకులలో వచ్చేదటువంటి చాలా ప్రమాదకరమైనటువంటి, నోరు చాలా చోట్ల జారుతూ ఉంటాం మనం. అలాంటివి జారకుండా ఉండటానికి ఈ సంఘటన, నిజంగా రికార్డెడ్ ఎవిడెన్స్ ఉంది అందులో, ఆ పుస్తకంలో. అందులో ఏం



జరిగిందిట అంటే క్రైస్ట్ అవతరణ వస్తోంది అని వెయిట్ చేశాడు. సరే క్రైస్ట్ వచ్చాడు. క్రైస్ట్‌కి చాలా పెద్ద ఇబ్బంది ఒకటుంది. ప్రతీ అవతార మూర్తి 80 ఏళ్ళో 90 ఏళ్ళో 125 ఏళ్ళో ఉంటాడు. కృష్ణుడు 125 ఏళ్ళు ఉంటాడు. రాముడు అసలు శరీరం వదిలే మూడ్‌లో లేడు. యమధర్మరాజు వచ్చి చెప్పాల్సి వచ్చింది .నాయనా చాలు, ఎంత సేపు ఇంక ఇది అని. కదా! అంచేత సాధారణంగా అవతారాలూ వాటికి చాలా లాంగ్ టైముంటుంది. క్రైస్ట్‌కి లాంగ్ టైమ్ లేదు. 30 నుంచి 33. ఓన్లీ త్రీ ఇయర్స్. ఎంత మందికి చెప్పగలిగినా ఎంత మందికి చెప్పినా ఈ మూడేళ్ళ కాలంలో చెప్పదల్చుకున్నది చెప్పేయ్యాలి ఆయన. ఎంతమందికి చెప్పగలిగినా, ఎంతమందికి చెప్పినా. అతనికి తెలుసు 3 ఏళ్ళే ఉంది నాకు అని. అంచేత అతను ఏం చేస్తాడు చాలామందికి చెప్పటానికి ట్రై చేస్తాడు. చెప్పటమే కాకుండా నేను వచ్చాను, మీ కోసమే వచ్చాను, మీ బాధలు తీర్చటానికే వచ్చాను అని చాలామందికి చెప్తాడు. ఈ జ్యూసే నమ్మరు. మిగతావాళ్ళందరూ నమ్ముతారు. రోమన్స్ వాళ్ళూ గూడా. అందుకే ఆ రోమన్ అంబాసిడర్ ఫిలాతె చేతులు కడుక్కుంటాడు, బాబూ ఈ హత్యతో నాకు ఏ విధమైనటువంటి సంబంధంలేదు, మీరు వెయ్యమంటున్నారు కనక ఈ మరణ శిక్ష విధిస్తున్నాను అని. కాదు విధించాల్సిందే అంటారు. క్రైస్ట్‌ని ఎక్కించేస్తారు. ఎక్కేసింతరవాత జ్యూస్‌కి కొంపలంటుకు పోయింది ఏంటీ అంటే వాళ్ళకి లోపల తెలుసు, వాళ్ళు ఏ అవతారమూర్తి కోసం అవుతే వాళ్ళు వెయిట్ చేస్తున్నారో ఆ అవతారమూర్తి ఇతను కావచ్చును అని. కానీ వీళ్ళు ఏం చేశారు? అతను చెప్పిన మాట వినకుండా అతణ్ణి శిలువ ఎక్కించేశారు. కర్మ అనేది చాలా తమాషాగా ఉంటుంది. ఎప్పుడో చేసిన పనికి ఇప్పుడు ఫలితం వస్తుంది . కదా! కానీ క్రైస్ట్‌లాంటి వ్యక్తి కాలచక్ర భ్రమణంలో ఇరుక్కుని ఉండడు. ఇప్పటికీ జీవించే ఉంటాడు. అంచేత క్రైస్ట్‌ని శిలువ ఎప్పుడు వేసినట్టు? అప్పుడు వేసినట్టా, ఇప్పుడు వేసినట్టా? అనంతంగా వేసినట్టే. రజనీష్ చాలా బాగా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాడు ఈ స్టోరీని. చాలా బావుంటుంది. అతనిలోని కొన్ని అంశాలే తీసుకుని చెప్తున్నాను నేను ఇది. అంచేత ఈ శిలువ ఎప్పుడవుతే క్రైస్ట్‌కి వేశారో, వాళ్ళ జాతికే వేసేసుకున్నారు వాళ్ళు. వాళ్ళ జాతి మొత్తం ఎగిరిపోయింది.

## ఈనాడు ఋషిసాంప్రదాయం నాశనమైపోయిందంటే మనం కూడా అలాంటి తప్పు చేశామేమో!

ఒక్కొక్కసారి మన ఋషి సాంప్రదాయము ఇదంతా గూడా నాశనమై పోవటానికి

అలాంటి కారణాలు ఏవైనా ఉన్నాయేమో ఆలోచించుకోవటం చాలా మంచిది మనం. అలాంటి పిచ్చిపని ఏమైనా చేసామా అన్నది కాస్త తెలుసుకుంటే, ఎంచేతంటే ఈ సంఘటనలన్నీ ఎందుకు చెప్తారంటే వాళ్ళేదో తప్పు చేశారని, వాళ్ళు ఉత్తవెధవలని అనుకోవటానికి కాదు. అలాంటి తప్పు మనం గూడా ఏదైనా చేసి ఉంటే, అలాంట తప్పు మనం చేయకుండా ఉండి ఉంటే మళ్ళా మనం ఆ మంచి దారిలో వెళ్ళగలం ఏమో! ఎందుకో ఆ ఋషి సాంప్రదాయం అంటే ఎవరికీ తెలీదు. దేవతల గుళ్ళు అంటే ఎంత తమాషాగా అయిపోయిందంటే ఆఖరికి మనం చాలా భయపడేడటువంటి వెంకట రమణమూర్తి టెంపుల్ గూడా బిజినెస్ అయిపోయింది. దేవుడితో వ్యాపారం అయింది తప్ప దైవము, భక్తి అనేటటువంటి యాంగిల్స్ లేవు. అంచేత ఈ మందిరాలు, ఇందాక గౌరీ పాడింది కదా మందిరోంమే అంధేరా ఘనా చారహాహై ఇళ్ళల్లో సంగతి వదిలేద్దాం . అసలు మందిరాలు ఎలా తయారయ్యాయో ఆలోచిస్తే మన ఋషులు చెప్పినటువంటి టెంపుల్స్‌కి ఇప్పుడున్న టెంపుల్స్‌కి ఎంత తేడా వుందో తెలుస్తుంది.

## ఈ రెండు సంవత్సరాల కొరకు ఎన్నుకోబడిన వ్యక్తుల సమీకరణ

అన్నిట కంటే ఒక బాధ శ్రద్ధాంజలి పుస్తకంలో మనం చదువుతాం. ఒక వ్యక్తి అసలు అవతరించిందే ఈ పని చెయ్యటానికి. గురువుగారు. (పండిత శ్రీరామశర్మ ఆచార్య) ఎప్పుడు ? 600 ఏళ్ళ కిందట. కబీరు నుంచి ఆయన హిస్టరీ చెప్తాడు. కాని అంతకు ముందు నుంచి గూడా ఆయనకు హిస్టరీ ఉంది. మనం వెతుక్కుని పట్టుకోగలిగితే ఆ వ్యక్తి యొక్క చరిత్రని పట్టుకుని గుర్తించవచ్చు ఆయన్ని. అప్పట్నుంచీ ఈ 10 సంవత్సరాల కోసమని ఆయన చాలా కష్టపడి ఎన్నుకున్నటువంటి కొంతమంది వ్యక్తుల్ని ఒక చోట జేర్చాడు. ఎన్నుకోబడిన కొంతమంది వ్యక్తుల్ని. అందర్నీ కాదు. చాలా సార్లు చెప్తారు గాయత్రీ పరివార్‌లో ఉన్న వ్యక్తులు ఎవ్వరూ గూడా సాధారణ వ్యక్తులు కారు అని. అసాధారణమైన వ్యక్తులు కనక ఈ కాలంలో వాళ్ళు సాధారణ వ్యక్తులుగా కనిపిస్తూ ఉంటారు. ఏంచేతంటే ఎం.ఎల్.ఏ. టికెట్ దొరకాలి అంటే కొన్ని కండిషన్స్ ఉన్నాయి ఇప్పుడు. మరి ఆ స్టాండర్డ్స్‌లో చూసుకుంటే మనం చాలా బచ్చాలం. మనం అసలు దోమని చంపితే అయ్యో పాపం చచ్చిపోయింది అనుకుంటాం. కదా! అంచేత ఆ లెవెల్‌లో మనం చాలా నెగ్లిజిబుల్. కానీ యాక్చువల్‌గా చూసుకుంటే వాళ్ళకంటే చాలా గొప్పవాళ్ళమే మనం. ఇప్పుడున్న చీఫ్ మినిష్టర్స్ గానీ, ప్రైమ్ మినిష్టర్స్ గాని విత్ డ్యూ రెస్పెక్ట్ టు దైర్ పోస్ట్స్ . రికార్డ్ గూడా చేసేస్తున్నారు



మీరు. కాస్త దాన్ని ఎవరికీ వినిపించకండి. అంచేత ఎన్నుకోబడ్డ వ్యక్తులు అన్నదాన్ని ఎందుకని చెప్తాం అంటే ఇటువంటి పరిస్థితుల్లో గూడా మనస్సు అటువైపు వెళ్ళాలి అనిపించటం లేదు మన ఎవరికీ గూడా అన్నది ఫేక్ట్. ఇటువంటి పరిస్థితుల్లో మనం ముందుకి ఎలా వెళ్ళాలో మనక్ తెలీదు, అర్థం చేసుకోలేకపోతున్నాం కానీ ఆ మార్గం (స్వార్థపరమైన మార్గాల) వైపు వెళ్ళాలి. అడుగు వేసేద్దాం అనే ఆకాంక్ష కలలో గూడా రాదు మనకి. అదే పెద్ద గుర్తు దేవత్వానికి. ఈ కాలపు వ్యక్తుల్లో, ఈ కాలపు చేష్టల్లో అంటే ఇప్పుడు రావణాసురుడు రాజ్యంలో ఋషులతో మనం కంపేర్ చేసేసుకుంటున్నాం అంటే తప్పేంలేదు. ఎంచేతంటే గురువుగారే కంపేర్ చేస్తున్నారు. కదా!

## దేవాలయంము, వైద్యాలయంము, విద్యాలయంముల సమన్వయముతో శక్తికేంద్రాల స్థాపన

అంచేత ఇటువంటి పరిస్థితుల్లో ఎప్పుడవుతే ఎన్నుకో బడ్డ వ్యక్తులు, అవతరించిన వ్యక్తులు వచ్చినప్పుడు ఒక చోటికి వాళ్ళని ఒక సమూహంగా చేర్చి 60 ఏళ్ళు వాళ్ళ మీద కష్టపడి తన తపః శక్తినంతా ధారపోసిన తరువాత. ఇప్పుడున్నటువంటి దేవాలయాలు కరెక్ట్‌గా లేవు. దేవాలయాలు శక్తి కేంద్రాలుగా ఉండాలి అనే కోరికతో దేవాలయాల్లో కనీసం మూడు పన్లు జరుగుతూ ఉండాలి అనే కోరిక గురువుగారికి ఎప్పుడూ ఉండేది. ఎప్పుడు ఆయనతో మాట్లాడినా మీతో ఒక 20 మాటలు మాట్లాడితే ఖచ్చితంగా ఈ మాట అందులో వస్తుంది. ఆయనకు అంత వ్యామోహం అన్నమాట. ఏంటి, ఈ టెంపుల్స్ ఎలా ఉండాలి అని. ఆయన. ఎప్పుడూ ఏం చెప్పేవారంటే. టెంపుల్స్‌లో మూడు యాక్టివిటీస ఎప్పుడూ జరుగుతూ ఉండాలి. అవి దేవాలయాలే కాకుండా, పుస్తకాలయాలు కూడా అవ్వాలి, లైబ్రరీస్ కూడా దేవాలయాల్లోనే ఉండాలి. అక్కడే వైద్యాలయం గూడా ఉండాలి అని. మూడూ ఉండాలి. త్రీ ఇన్ వన్‌గా ఉండాలి ఎప్పుడూ గూడా. అంతే తప్ప దేవాలయాలు వేరుగా ఉండటం, పుస్తకాలయాలు వేరుగా ఉండటం ఆయనకి అసలు ఇష్టం ఉండేది కాదు ఎప్పుడూ గూడా. ఈ మూడు ఒకేచోట ఉండాలి అనే కోరిక ఆయనకు ఎప్పుడూ ఉండేది. దాని కోసమని ఆయన ఏం చెసారు అంటే కనీసం 24 శక్తి కేంద్రాలు మీరు స్థాపించండి, వాటిని గాయత్రీశక్తి కేంద్రాలు అందాం అని గాయత్రీశక్తి పీఠ నిర్మాణాలు 24 కట్టమన్నారు. **హనుమంతుడి సంతతి. ఉత్సాహం వస్తే చూసి రమ్మంటే కాల్చి వచ్చేటటువంటి హనుమంతుడు.**

mission RK

Phone: ...74

అర్జునుడితోనే కదా సద్గురు సందేశంలో గూడా మనని పోల్చింది. అంచేత ఆయన 24 కట్టమంటే 3600 శక్తి కేంద్రాలు స్థాపించేసారు. ఆయన అసలు బ్రహ్మానంద పడిపోయాడు. అసలు ఆయన ఆనందానికి అవధులు లేవు అప్పుడు. 77, 78 లో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసినప్పుడు కాస్త ఆయనకి తెలుసున్న వాళ్ళకి ఆయన ఎంత చెప్పేవాడో ఆ శక్తి కేంద్రాలు గురించి. అసలు ఇంకేముంది అయిపోయింది అసలు, నేనుండాల్సిన పని లేదు, నా శిష్యులు చాలు అన్నాడు.

## తండ్రికి మూడు రోజులు నోట మాటరాకుండా చేసిన కొడుకులు

80 లో గురువుగారికి గురువుగారు (దాదా గురుదేవులు) ఉన్నారే ఆయనకి పాపం చాలా అనుభవం శిష్యులతో. ఎంచేతంటే పాపం ఉయనకి 80 యేళ్ళు అనుభవమే. ఆయనకి ఎన్ని వేల సంవత్సరాల అనుభవమో కదా! అంచేత ఆయన ఏమన్నాడంటే ఒక్కసారి ఆ శక్తి కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయో చూసిరా,చూసివస్తే నెక్స్ట్ సాధన చెయ్యటానికి నీకు బూస్ట్ వస్తుంది అన్నాడు. చాలా ఆనందించాడు. ఎంచేతంటే నెక్స్ట్ సాధన చేయటానికి బూస్ట్ వస్తుంది అంటే ఏమనుకుంటాం మనం? చాలా బాగా పనిచేస్తున్నాయి గనక దీన్ని పక్కనపెట్టేసి నెక్స్ట్ సాధన చేయాలి అనుకుని ఆయన బయల్దేరి 2 ఏళ్లు తిరిగాడు ఆయన. ఆయన అన్ని శక్తికేంద్రాలకి వెళ్ళి రెండేళ్ళు తిరిగాడు. దాని తరవాత ఆయన నోట్లోంచి మాట రాక మాతాజీతో మూడు రోజులు మాట్లాడలేదట ఆయన. ఆయనే వ్రాసుకున్నాడు. మాతాజీ ఇంకా ఆనందించేసింది. తల్లి గదా, కొడుకులు అబ్బో మూడురోజులు తండ్రికి నోటమాట రాకుండా చేసారు వీళ్ళు అని చాలా ఆనందించింది. తరువాత చెప్తాదన్నమాట అసలు ఏం జరిగిందంటే నేను చాలా కష్టపడి ఒక కంబళీని తయారు చేసాను నేను. ఇప్పుడు ఆ కంబళి అంతా చిరిగిపోయి ముక్కముక్కలు అయిపోయింది. పనికొచ్చే ముక్క ఏమైనా ఉంటుందేమో అని వెతుకుతున్నాను అన్నాడు. ఎప్పుడు 81,82లో. అంటే ఇంక శరీరం వదిలేద్దాం అన్న పరిస్థితిలో. అంటే ఇదంతా ఎందుకు చెప్పుకొస్తున్నాను అంటే క్రైస్టని జ్యూస్ శిలువ వేసారు. మనమేమైనా గురువుగారికి అలాంటి పని చేసామేమో కాస్త ఆలోచించుకుందాం అని. ఇందులో మీరేం బాధపడిపోవక్కరలేదు. గురువుగారు మనకి చాలా బూస్ట్ ఇస్తున్నారు. ఇప్పుడూ ఉన్నారు. మనమేం తప్పు పని చేయలేదు. ఉత్తినే ఎగ్జాంపుల్, పోలిక తీసుకొస్తున్నాను అంతే. పాలు, హంస తెల్లగా ఉంటాయి అంటాం. పాలు పాలే, హంస హంసే గదా! రెండింటికీ పోలిక లేదు తెలుపురంగులోనే తప్ప. అంచేత ఈ శక్తికేంద్రాలలో గురువుగారి యొక్క ఉద్దేశ్యము, గురువుగారి యొక్క



అంతర్యాన్ని కాస్త మనం జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మనం అప్పుడు చేసినటువంటి కర్మని మళ్ళీ తిరిగి విడదియ్యటానికి స్కోప్ ఉంటుంది. అంటే ఏమైనా తప్పు చేస్తే సవరించుకోటానికి స్కోప్ ఉంది.

## క్రైస్టని పొడిచిన బళ్ళెం ముందు హిట్లరు చూచిన దృశ్యం

కానీ ఈ తప్పు చెయ్యటంలోనూ, దాన్ని సవరించుకోవటానికి స్కోప్ ఉన్న దాంట్లో మనం మళ్ళా ఆ హిట్లరు యొక్క పీరియడ్స్‌లోకి కనక వేళ్తే, క్రైస్టకి శిలువ వేసేశారు. శిలువ వేసేసాకా ఒక కండిషను ఏంటీ అంటే అప్పుడు ఒక సోల్జర్ వచ్చి 5 గంటలో 6 గంటలో అయ్యాక అయిదవ ఎముక ప్రక్కటెముక దగ్గర ఒకసారి పొడుస్తాడు. పొడిస్తే నెత్తురు రాకపోతే చచ్చిపోయినట్టు అతను. నెత్తురు వచ్చిందనుకోండి చచ్చిపోయేంతవరకు ఇంకో రెండు మూడు సార్లు పొడుస్తాడు. కానీ సాధారణంగా అలా ఏం జరగదు. ఆ (పొడవటానికి ఉపయోగించిన) బళ్ళెం అన్న మాట. ఏ బళ్ళెం అవుతే క్రైస్ట చచ్చిపోయాడో లేదో అని టెస్ట్ చేశారో ఆ బళ్ళెము జర్మనీలో ఒక మ్యూజియంలో పెట్టబడి ఉంది. జర్మన్ దేశంలో వియన్నా మ్యూజియంలో పెట్టబడి ఉంది ఇది. వియన్నాయేనా? ఆస్ట్రియానా? వాట్ ఎవర్ ఇట్ ఈజ్. ఊరు పేరు మాత్రం వియన్నాయే. అక్కడ ఓ 22, 23 ఏళ్ల చిరిగిపోయిన బట్టలు వేసుకున్న ఒక వ్యక్తి పెయింటింగ్స్ పట్టుకుని సార్ మీ బొమ్మ వేస్తాను, సార్. మీ బొమ్మ వేస్తాను అని మ్యూజియం ముందు తిరుగుతూ ఉండేవాడు. హిట్లర్. అంత కంటే గొప్ప స్టేచరు ఏం లేదు హిట్లర్‌కి. ఓ రూపాయో, పావలాయో సంపాదించుకుంటే తినేవాడు, లేకపోతే ఆ పూట తిండి లేదు. యుద్ధం రాకముందు అది హిట్లరు పరిస్థితి. సోల్జరు కూడా కాదు అతను. అతను ఒకసారి మ్యూజియంలోకి వెళ్ళాడు. బై ఛాన్స్, యాక్సిడెంటల్. మెకాఫే అని తన ఆత్మ కథ వ్రాసుకుంటాడు. అందులో వ్రాస్తాడు ఈ సంఘటన. వ్రాసి ఏం.చెప్తాడూ అంటే ఆ బళ్ళెం ముందుకి వెళ్లి నుంచున్నాను. అతనికి తెలీదు అసలు ఆ బళ్ళెం యొక్క ఇంపార్టెన్స్. నేను అక్కడ ఆ బళ్ళెం ముందు నుంచోని ఉండగా సడన్‌గా ప్రపంచం అంతా మాయం అయిపోయింది. ఒక మబ్బు మబ్బుల్లాంటి ప్రదేశంలో అంటే మబ్బు మబ్బుల్లాంటి ప్రదేశం అంటే అతను కరెక్ట్ ఏం వర్డ్ వ్రాశాడు అంటే Behind a screen of transperent curtains ఆ పుస్తకంలో అతను వ్రాసిన వర్డ్ అది. అంటే ఏంటి? తెరల మాటున ఏదో, అంటే పారదర్శకమైనటువంటి తెరల మాటున ఒక భయంకరమైనటువంటి యుద్ధం జరుగుతూ ఉండటం నేను చూశాను. కొంతమంది వ్యక్తులకి చాలా పవిత్రమైనటువంటి మొహం ఉంది. చేతిలో కత్తి ఉంది కాని

వాళ్ళ మొహాలలో నాకు దైవత్వం కనిపిస్తోంది. యుద్ధం చేస్తోన్న వాళ్ళల్లో ఇంకొంత మంది వ్యక్తులున్నారు, వాళ్ళల్లో రాక్షసత్వం కనిపిస్తోంది. అది నేను చూశాను. అదంతా చూశాక చివరికి ఆ బళ్ళెం యొక్క చివరి అంచున జేరి ఆ బళ్ళెంలోకి ఆ శక్తి దూరిపోయింది అని చెప్తాడు. అది అతను చూసిన విజన్ అనుకోండి, దృశ్యం అనుకోండి, ఏదైనా అనుకోండి. అది చూసాకా దాని గురించి పెద్దగా పట్టించుకోడు.

## హిట్లరుకు నెగెటివ్ వేలో గురువులతో సంబంధాన్ని ఏర్పరచిన నీర్సే

కానీ కొన్ని విచిత్ర పరిస్థితుల్లో ఈ సంఘటన అంటే ఇతను ఇలాంటి పరిస్థితి చూశాడు అనేటటువంటి ఫేక్ట్, నీర్సే అని ఒక వ్యక్తికి తెలుస్తుంది. పేరు మీరు వినే ఉంటారు, నీర్సే అని చాలా పెద్ద ఫిలాసఫరు. అతను చాలా బ్రహ్మాండమైన బుక్ వ్రాసాడు. బుక్ టైటిల్ చదివితే మనకు ఇంకా ఆనందం వేస్తుంది. కానీ బుక్ చదివింతరువాత, బుక్కు పేరు విన్నాక అది కరెక్టేమో అనిపిస్తుంది అప్పుడప్పుడు నాకు. ఆ బుక్కు పేరు ఏంటీ అంటే ద గాడ్ ఈజ్ డెడ్. దేవుడు చచ్చిపోయాడు అని పుస్తకం పేరు వ్రాస్తాడు నీర్సే. ఆ పుస్తకంలో అతను ఏవేవో వ్రాస్తాడు. సూపర్ మేన్ రాబోతున్నాడు, దివ్యమైనటువంటి పురుషుడు రాబోతున్నాడు అంత మళ్ళా గురువుగారు చెప్పినవి చెప్తాడు కాని వక్ర బుద్ధితో ఆలోచిస్తాడు . అంచేత దానికి తగినటువంటి మీడియమ్ కావాలి అని చెప్పి హిట్లర్‌ని ఎన్నుకుని అతనికి తంత్రాలో ట్రైనింగ్ ఇచ్చి, నెగిటివ్ వేలో ఈ గురువులతో సంబంధం పెట్టిస్తాడు. అతను ఏ సాధనలు చేశాడో ఏం చేశాడో అది వేరే కథ. అదంతా మనకి అక్కర్లేదు. ఎలాగో అలా ఆ సంబంధం ఏర్పడింది.సంబంధం ఏర్పడిన తరువాత సరే యుద్ధం ప్రకటిస్తాడు. ఏదో మెల్లిగా హిట్లరు జనరల్ అన్నీ అవుతాడు అక్కడ అంతా అయింతరువాత అతనికి గుర్తు వస్తుంది, నేను కనక ప్రపంచాన్ని గెలవాలి అనుకుంటే ఆ బళ్ళెం ఎవరి దగ్గరుంటే వాడు జగద్విఖ్యాతి పురుషుడు అవుతాడు మంచికి కాని, చెడుకి కాని. ఆ సీరిస్ ఆఫ్ డేట్స్ అవంతా ఉన్నాయి ఆపుస్తకంలో. అంచేత ఎలాగైనాసరే ఆ బళ్ళాన్ని నేను కనక పట్టుకోగలుగుతే, నా చేతిలోకి కనక వచ్చేస్తే నేను ఎలాగో ప్రపంచాన్ని గెలిచేస్తాను అని, ఇదంతా నేను ఎందుకు చెప్తున్నానో గుర్తుంచుకోండి. గాయత్రీ పరివార్ ఉద్దేశ్యం కూడా ప్రపంచాన్ని గెలవటమే. గాయత్రీ పరివార్‌కి కూడా ఆ బళ్ళెం కావాలి. మరి అది ఉందో లేదో గురువుగారి దగ్గర రీసెర్చ్ వర్క్ చేసి మనం తెలుసుకుందాం, కానీ ఆ లింక్ హిట్లర్‌కి ఇదంతా ఎందుకు చెప్పుకొస్తున్నాను అంటే చెయ్యకూడని పన్లు ఏవో కనక మనం తెలుసుకోగలుగుతే కనీసం ఆ రాంగ్ ట్రాక్ లోకి మనం వెళ్ళకుండా



ఉంటాం. హిట్లరు దాన్ని పొందటానికి చాలా ప్రయత్నం చేస్తాడు.

## హిట్లర్‌ని గురువులకి రికమెండ్ చేసిన మరొక వ్యక్తి ఎకార్ట్

ఆలాప్రయత్నం చేయటంలో ఎకార్ట్ అనేటటువంటి ఇంకో ఫిలాసఫర్ హెల్ప్ చేస్తాడు. మంచివాళ్లే హెల్ప్ చేసేది గూడా. రాక్షసులగ్గూడా పాపం నారదుడే మధ్య మధ్యన చెప్తూ ఉంటాడు. అలాగే ఈ ఫిలాసఫర్సే కొంప ముంచుతూ ఉంటారు మధ్య మధ్యలో. ఎకార్ట్ ఎలాంటి వాడంటే అతను ఒకసారి భగవద్గీత పుస్తకం చూశాడు. చూసి ఆ పుస్తకాన్ని నెత్తిమీద పెట్టుకుని రోజల్లా డాన్స్ చేస్తూనే ఉన్నాట్ట, ఇంత గొప్ప పుస్తకం ప్రపంచంలో ఉందా అని. అటువంటి వ్యక్తి అతను. ఇంకా అతను ఎటువంటి వ్యక్తి అంటే ఎకార్ట్ జమిందారు. పూర్వకాలం ఫిలాసఫరు అంటే జమిందారు అనే. బాగా డబ్బు ఉంటే తప్ప ఫిలాసఫీకి, చర్చలకి టైముండదు కదా! అంచేత ఒకసారి రాత్రి అతను తన తోటలో బయటకి వచ్చాట్ట. బయటకి వస్తే తోటమాలి అడిగాట్ట ఎవరూ, ఎంటీ, ఎందుకు అని. అంటే అతను అన్నాట్ట, ఆ ప్రశ్నలకి జవాబు తెలిస్తే నేను ఇక్కడెందుకు తిరుగుతూ ఉంటాను, అది తెలీకే కదా ఇక్కడ అవస్తపడుతున్నాను అని. అంటే ఎటువంటి వ్యక్తులు హిట్లర్‌కి సహాయం చేశారో తెలుసుకోండి. ఆ స్థాయి వ్యక్తులు నేచురల్లీ హిమాలయాల్లో ఉన్నటువంటి గురువులతో సంపర్కం పొంది ఉంటారు కనక వీళ్ళందరూ కలసి ఏం చేసారంటే హిట్లరు పేరు రికమండ్ చేసారు. చాలా మంచి వ్యక్తి, మంచి మీడియమ్, ఇంకే ముంది, ఇతనే కనక మీకు దొరికితే ప్రపంచాన్ని గెలిచిపోతారు అని.

## ధోరణి మారటంతో హిట్లర్ పతన ప్రారంభం

హిట్లర్‌లో చాలా తమాషా అయిన శక్తి ఉండేదిట. మా తాతగారు చెప్తూ ఉంటారు అది. ఏడుస్తోన్న పిల్లలు కూడా హిట్లర్ గొంతుక రేడియోలో వింటే ఏడుపు ఆపేసేవారట. భయపడి కాదు. ఆ మాటల్లో ఆ ఆకర్షణ ఉండేదిట. వాక్‌శక్తిలో. హిట్లర్ యొక్క విశిష్టత అది. తంత్ర సాధన ద్వారా డెవలప్ చేసాడు అని ఓ పుస్తకంలో వ్రాస్తాడు. మొదట్లో హిట్లర్ ఎప్పుడూ గెలుస్తూ ఉండేవాడు. ఈ మొదటి 4,5 ఇయర్స్ సెకండ్ వరల్డ్ వార్‌లో ఎప్పుడూ హిట్లరే గెలుస్తూ ఉండేవాడు. తరువాత హిట్లర్ ఓడిపోవటం మొదలెట్టాడు. ఈ హిట్లర్ గెలుపు, హిట్లర్ ఓడిపోవటానికి గల కారణాలు గనక మనం ఎనలైజ్ చేసుకోగలుగుతే మొదటి 5,6 ఏళ్ళు హిట్లర్, నేను యుద్ధం చెయ్యటం లేదు, ప్రపంచంలో ఆర్యజాతి మళ్లీ పునరుద్ధరింపబడాలి

కనక దాని కోసమని నేను శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాను అనే మాటలు స్పీచెస్‌లో ఎక్కువ వాడేవాడు. తరువాత ఎప్పుడవుతే ఇతను నిజంగా ఆ శక్తిని కైవసం చేసుకోగలిగాడో మాటల ధోరణి మారింది.

## పరమ గురువుల సంకల్పము మూర్తీభవించిన వ్యక్తి శ్రీకృష్ణుడు

హిమాలయాలలో ఉండే ఆ వ్యక్తుల సమూహాన్ని ఈనాడు పరమ గురువులు అని పిలుస్తూ ఉంటాం. ఆ పరమ గురువుల కోరిక మేరకు కృష్ణుడు అవతరణ జరిగింది. ఈ రాముడు వాళ్ళ అవతరణ వేరు. కృష్ణుడు యొక్క అవతరణలో వేరుంది. కృష్ణుడు యొక్క అవతరణలో ఉన్నటువంటి చాలా ప్రముఖమైనటువంటి లక్షణం ఏంటీ అంటే అష్టమి నాడు పుట్టటం. నెం. 8. అష్టమి నాడు పుట్టడం, ఈ అష్టమిలో ఉన్నటువంటి గొప్పతనం మీరు తెలుసుకోదలుచుకుంటే ఈ తిథుల యొక్క కరక్ట్ మధ్యలో వస్తుంది అది. పరమ గురువుల యొక్క సంకల్పము మూర్తీభవించినటువంటి వ్యక్తి కృష్ణుడు. ఈనాడు గూడా గురువుగారు ఓ 18 సంకల్పాలు మనని రోజా చదవమంటున్నారు. అవి మాత్రం చదవటం లేదు. **రోజు కనక ఆ 18 సంకల్పాలు చదువుతే ఆ పరమ గురువుల సంకల్పం మళ్ళా కల్కి అవతారంగా చాలా తొందరగా మూర్తీభవిస్తుంది అన్నది ఫేక్ట్.** అది చదవక పోవటం వల్లనే ఇప్పటికీ రాలేదు. వెతుకుతూ ఉన్నాం. అది ఒకటి మనం గుర్తుంచుకోవాలి. ఒకవేళ ఇప్పటికీ చదవటం మొదలెట్టకపోతే గాయత్రి పరివార్ వాళ్ళే కాకుండా మిగతా వాళ్ళని గూడా ఒక మంచి పని చేస్తున్నాం అనుకుని, 18 లైన్లు చదవటానికి ఎంత టైమ్ పడుతుంది, చదవండి అని పదిమంది వ్యక్తుల్ని అడగండి. చదువుతే చాలు అది. అది ఒక పాయింట్. అవుట్ ఆఫ్ డిస్కషన్ అనుకోండి అది. కానీ అది చేస్తే మంచిది. అంచేత ఈ కృష్ణతత్వం ఎప్పుడవుతే భూమి మీద దిగిందో గురువులు చాలా ఆనందించారు. ఈ గురువులు అందరూ కలిసి దింపిన సంపూర్ణ వ్యక్తిత్వం గనక, గురువుల యొక్క కోరికకొ సంపూర్ణ ప్రతిరూపం గనక అన్నిదేశాల గురువుల యొక్క కోరికకి రిఫ్లెక్షన్ కనక కృష్ణవతారానికి ఆ స్పెషల్ టైటిల్ వచ్చింది. కృష్ణం వందే జగద్గురుం అనే మాట మిగతా వాళ్ళకి రాలేదు. ఎంచేతంటే గురువుల యొక్క ఆకాంక్షతో పుట్టినటువంటి అవతారం. ఆ తేడా కాస్త జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

## గురుపరంపరలో తొలిసారిగా శిష్యుణ్ణి దానం అడిగిన గురువు

గురువుగారు కూడా చాలాసార్లు చెప్తారు, చాలాసార్లు మనని



బ్రతిమాలుకుంటారు కూడా పాపం. ఏమని బ్రతిమాలుకుంటారంటే ఎప్పుడో కాని గురువు శిష్యుణ్ని బ్రతిమాలుకోడు. నాయనా నువ్వు ఇది చేసి పెట్టు నాకు, నాయనా నువ్వు ఈ పని చేసి పెట్టు అని. గురువు ఫోజు కొడుతూ ఉంటాడు, శిష్యుడు అడుక్కుంటూ ఉంటాడు. కానీ ఇప్పుడు రోల్స్ రివర్స్ అయ్యాయి. గురువు అడుక్కుంటున్నాడు, శిష్యుడు ఫోజు కొడుతున్నాడు, పోవయ్యా నాకు టైము లేదు అని. దానము అనేమాటే వాడారు గురువుగారు. ఒక **గురుపరంపరలో, భారతదేశంలో గురువు దానం అడగటం అనేది ఎప్పుడూ జరగదు.** డిమాండ్ చేస్తాడు. గురువు దక్షిణ అడుగుతాడు తప్ప దానం అడగడు ఎప్పుడూ కూడా. అంశదానము, సమయదానము అనే మాట యాక్చువల్‌గా గురుదానమే అది. గురువు అడిగేటటువంటి దానాలే కదా! ఇంకో గురువులెవరూ అడగలేదు. మిగతా గురువులందర్నీ చూడండి ప్రపంచంలో. క్రైస్ట్ దగ్గర నుంచి మిగతా అవతారమూర్తులు, ఇప్పుడున్నటువంటి గురువులు, మిగతావాళ్ళు, బాబాలు వాళ్ళు, ఎవ్వడూ కూడా అడుక్కోరు. కానీ ఈ గురువుకి ఒక స్పెషాలిటీ ఉందన్న మాట, శిష్యుల్ని అడుక్కుంటాడు. ఆయన చెప్పాడు గూడా ఇది ఈ యుగం యొక్క స్పెషాలిటీ అని. మళ్ళీ ఇటువంటి ఛాన్స్ రాదు మీకు. గురువు చేత అడిగించుకోవటం అంటే ఎంత గొప్ప? కదా! అంచేతే ఇది చెయ్ అంటున్నాం మనం. పాపం ఆయన అది చేసేస్తున్నాడు. మీకు గుర్తుందా గురువు గారు ఏమన్నారో? తుమ్ హమారా కామ్ కరో న కరో హమ్ తుమ్హారా కామ్ కర్‌దేంగే అన్నాడు ఆయన 80 లో వెళ్ళినప్పుడు. అది చాలా తమాషా అయిన పరిస్థితి అన్నమాట. అసలు ఆ పరిస్థితి బాధగానూ ఉంటుంది, హాస్యాస్పదంగానూ ఉంటుంది. అసలు ఆ సిట్యుయేషను, అదే కలియుగ లక్షణమేమో.

## కృష్ణావతారం తర్వాత 2,500 సంవత్సరాలకు బుద్ధుడ్ని క్రిందకు దింపిన శ్వేతద్వీపపు పరమగురువులు

ఏ పరమగురువులవుతే శ్వేతద్వీపంలో ఉంటూ ఆ గురుతత్వాన్ని క్రిందికి దింపారో ఆ వ్యక్తులే సమానంగా ఆ కృష్ణుడు అవతారం చాలించిన 2500 సంవత్సరాల తరువాత ఇంకో వ్యక్తిని కిందకి దింపారు. బుద్ధుణ్ణి. అతను గూడ సమానంగా 80 ఏళ్ళు బ్రతికాడు బుద్ధుడు. అతను చెయ్యాల్సింది ఏదో చేసాడు, ప్రపంచం అంతా వ్యాపింప చేసాడు. వ్యాపింప చేసేసరికల్లా శంకరాచార్యులు వారు ఉద్భవించి ఆ బుద్ధుడు చెప్పింది భారత దేశంలో ఉండకుండా చేసాడు.

అది రైటో, తప్పో. వుయ్ ఆర్ నాట్ డిస్కసింగ్ ద గ్రేట్‌నెస్ ఆఫ్ శంకర ఆర్ బుద్ధా. క్రిటిసిజమ్‌లోకి నేను వెళ్ళటం లేదు. జరిగిన ఫేక్ట్స్ మనం అర్థం చేసుకుంటే, ఆ ఫేక్ట్స్‌లో మనం చెయ్యాల్సినటువంటి డ్యూటీ ఏంటి, మన బాధ్యత ఏంటి అనేది ఎక్కువ స్పష్టంగా అవగాహన చేసుకోగలుగుతాం. శంకరాచార్యులు వారు బుద్ధియిజంని ఎగర గొట్టేశారు. అందుకే చాలాచోట్ల శంకరాచార్యులువారికి ఓ బిరుదు కూడా ఉంది, ప్రచ్ఛన్న బౌద్ధుడూ అని. శంకరాచార్యులు వారికి మరి అది గొప్ప అనుకోవాలో లేకపోతే శంకరాచార్యుల వారిని వెక్కిరించటమో నాకు తెలీదు కానీ ఆ మాట వాడతారు, ప్రచ్ఛన్న బౌద్ధుడు అని.

## బుద్ధావతారం యొక్క ఉత్తరార్థం పండిత శ్రీరామశర్మ ఆచార్య (నిష్కళంక అవతారం)

సరే బుద్ధుడు తన పని చేసిన తరువాత పని పూర్తి కాలేదు అని చెప్పి మళ్ళా అవతారం ఎత్తాడు. ఉత్తరార్థం, పూర్వార్థము. ఉత్తరార్థము మీకు తెలుసు నేను ఎవరి గురించి చెప్తున్నానో. గురువుగారు ( పండిత శ్రీరామశర్మ ఆచార్య). ఇది నిష్కళంక అవతారము. అంటే ఏ విధమైనటువంటి తప్పు మీరు పట్టుకోలేరు. ఎంచేతంటే శంకరాచార్యులు వారి గ్గాడా ఒక తప్పు పట్టుకున్నాం గదా మనం. పేరుకి ఆయన శంకరాచార్యుల వారుగాని ఆయన ప్రచ్ఛన్న బౌద్ధుడు అన్నాం. కానీ గురువుగారిలో ఉన్నటువంటి తమాషా ఏంటంటే ఏ విధమైనటువంటి తప్పు ఆయనలో పట్టుకోలేం. పట్టుకోగలిగితే ఈ తప్పు, అసలు ఆయనలో తప్పు పట్టుకోలేం అన్న పాయింట్ పట్టుకోవాలి. అంతే. ఇంక మిగతా పాయింట్ దొరకదు అక్కడ.

## బుద్ధావతార లక్ష్యాన్ని పూర్తి చేసిన పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య

కానీ ఆయన చేసివెళ్ళిన పని ఏంటీ అంటే బుద్ధుడు తరువాత బుద్ధుడు ఏ పని అవుతే చేద్దాం అనుకుని చెయిలేకపోయాడో ఆ పని పూర్తి చేసారు ఆయన. ఎంత వరకూ పూర్తి చేసారు, ఎలా పూర్తి చేసారు మరి మీకు ఇందాక చెప్పాను గదా. కంబళిలో ఉన్నటువంటి చిరిగిపోయిన ముక్కలు వెతుక్కుంటున్నాను, ఆ భాష వేరు, ఆ భావం వేరు. ఎప్పుడైనా మనకి అవకాశం అదీ దొరికినప్పుడు గురువుల భాష అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాం. అయన మనని మెచ్చుకున్నారే



తప్ప ఆయన మననేం తిట్టలేదు. ఒక్కొసారి తల్లితండ్రులు అంటూ ఉంటారు గదా, అబ్బో మావాడు ఎందుకూ పనికిరాడండీ అని. అంటే పనికి రాడని చెప్పారా! ప్రేమతో అన్న మాట అది. అలాగన్నమాట. అంచేత కొన్ని పదాలని మీరు లిటరల్‌గా అర్థం చేసుకుని గాభరా పడిపోకండి. ఒకొక్కసారి మెచ్చుకోలు కూడా అలా చేసేస్తు ఉంటారు గురువులు. ఎందుకు చేసారో, ఎందుకు అటువంటి మాటలు వాడారో తరవాత ఎప్పుడైనా టైము వచ్చినప్పుడు మాట్లాడుకుందాం. అంచేత అయన హీ ఈజ్ వెరీ హేపీ. గురువుగారు మాత్రము చాలా ఆనందంగానే సూక్ష్మ శరీరంలోకి వెళ్ళారు తప్ప బాధపడుతూ వెళ్ళలేదు. కానీ నేను చాలా బాధపడుతున్నాను అని శ్రద్ధాంజలిలో రాసింది బాధపడుతోన్న వాళ్ళ బాధ చూసి తప్ప ఆయన శిష్యుల్ని చూసి కాదు. మీరు మళ్ళా కాస్త జాగ్రత్తగా శ్రద్ధాంజలి పుస్తకాన్ని చదవండి. మళ్ళా కొంచెం అటు నుంచి మాట ఇటు, ఇటు నుంచి మాట అటు అవుతే ఉరిశిక్ష వెయ్యబడే వాడు బ్రతికి పోయాడు కదా, అదేదో కథ చెప్తారు. అలాగే కామాలు, ఫుల్ స్టాప్‌లు నేను అటు ఇటు చేసి ఇది వరకు ఎప్పుడైనా గురువుగారు చాలా బాధపడుతున్నారు అని తప్పు చెప్పేసి ఉంటాను. ఇవాళ మాత్రం చాలా ఆనందంగా ఉన్నారు ఆయన. ఆయన ఆనందం ఏంటీ అంటే ఆయన ఏ లక్ష్య సాధన కోసం అయితే పని చెయ్యటానికి ఆయన చేసారో ఆ లక్ష్య సాధన ఈ 5వ పూర్ణిమకి రెండు మూడు రోజుల ముందు సక్సెస్‌ఫుల్ అయిపోయింది. అందుకు గ్యారంటీ ఇస్తున్నాను నేను ఆయన ఆనందించారని.

## 2,500 సంవత్సరాలలో మొదటిసారిగ నెగెటివ్ ఫోర్స్‌పై విజయాన్ని సాధించిన పరమగురువులు

ఎంచేత అంటే బుద్ధుడు శరీరం చాలించిన తరవాత 2500 సంవత్సరాల నుంచి. ఈనాటి వరకూ గూడా ఏ మంచిపని చేసినా అది ఎదురు తిరగటమే తప్ప అది సక్సెస్ అవటమే లేదు. ఇప్పుడు గాంధీ ఉన్నాడు. రామా అన్నాడు, అహింస అన్నాడు, సత్యాగ్రహం అన్నాడు. గుండు వేసి కాల్చి పారేశారు. తరవాత ఏం చేశారు? ఆయన చెప్పినటువంటి సత్యాగ్రహాన్నే ఆయన చెప్పినటువంటి విధానాన్నే ఉపయోగించుకుంటూ చాలా ఆనందంగా బందు చేసేసి స్కూల్సు మూత పడిపోతున్నాయి.అన్నీ మూత పడిపోతున్నాయి కదా! మంచి వాళ్ళు చేసిన పనుల్ని, మంచి వాళ్ళని ఈనాటి వరకు దురుపయోగమే చేసుకుంటూ వచ్చాం. లేకపోతే మంచివాళ్ళని చంపేస్తూ వచ్చాం. కానీ ఈనాడు ఏం జరిగిందీ అంటే ఏ

వ్యక్తి అయితే గురువుల యొక్క మెయిన్ ఇన్‌స్ట్రుమెంట్ అనుకుంటున్నామో, ఆ గోర్బచెవ్ దింపి వేయబడ్డాడు. కానీ మన అదృష్టం ఏంటీ అంటే పూర్ణిమనాడే మళ్ళీ తిరిగి వచ్చేశాడు కనక 2500 సంవత్సరాల్లో మొదటిసారి గురువులు గెలిచారు. వాళ్ళ హిస్టరీ ఆఫ్ ఓటమి, గెలుపు చూసుకుంటే గురువుల రికార్డ్ ఇది. మనం నమ్ముకున్న గురువులు. బెట్ కడితే మనం గురువుల మీద కట్ట కూడదు. ఎంచేతంటే వాళ్ళ హిస్టరీ చూశాం అనుకోండి, 2,500 సంవత్సరాలలో వాళ్ళు ఒకే ఒక్కసారి గెలిచారు. మిగతా సందర్భాలలో నెగెటివ్ ఫోర్సెస్ గెలిచారు. కానీ ఇది హిస్టరీలో టర్నింగ్ పాయింట్ అవుతుంది. అదీ ఆనందం. అందుకు మనం ఆనందించాలి. ముఖ్యంగా గాయత్రీ పరివార్ వాళ్ళు, ఎందుకు ఆనందించాలి అంటే ఈ గోర్బచెవ్ గురించి గురువుగారు ఆయన శరీరం వదిలేసే ముందు చాలాసార్లు చెప్పారు. తాతయ్యగారు, గురువుగారు చెప్పిన మాటల్ని గురువుగారు శరీరం వదలక ముందు చాలాసార్లు చెప్పారు. గోర్బచెవ్ మీద ఋషులు, వాళ్ళు పెంచుకున్న ఆశలు అంతా గూడా మనకి అప్రస్తుతం. ఇందులో మనం తెలుసుకోవలసిన పాయింట్ ఏమిటంటే గురువులకి, ఋషులకీ, వీళ్లందరికీ గూడా గోర్బచెవ్ మీద చాలా అభిమానం ఉంది. గోర్బచెవ్‌ని తమ ఆయుధంగా వాడుకుంటున్నారు అని. అంచేత ఆ గోర్బచెవ్ మిలట్రీ ఎటాక్‌ని దాటి మళ్ళా సక్సెస్‌ఫుల్‌గా పవర్‌లోకి వచ్చారూ అంటే మన గురువుగారే పవర్‌లోకి వచ్చినట్లు కదా! ఆ విధంగా మనందరం గూడా చాలా గర్వించదగ్గ రోజు ఈ పూర్ణిమ.

## శిష్యుల కొరకు గురుదేవుల తపన

కానీ ఈ 5వ పూర్ణిమ వీటిల్లో మనం గుర్తుంచుకోవలసిన ఇంకో పాయింట్ ఉంది. గురువుగారు శరీరం వదిలే ముందు ఋషుల్ని, మిగతా గురువుల్ని చాలా ఇరకాటంలో పడేశారు ఆయన. ఆయన ఎలా ఇరకాటంలో పడేశారు అంటే నేను శరీరం వదలను పో అన్నారు. వాళ్ళు బ్రతిమాలుకున్నారు, నాయనా! నువు శరీరం వదిలెయ్ అని. నేను శరీరం వదిలే ప్రసక్తే లేదు, మా గాయత్రీ పరివార్ వాళ్ళున్నారు, ఇంతమందిని నేను ప్రోగు చేశాను, వీళ్ళందర్నీ వదిలి నేను ఎక్కడికి వెళ్తాను, నేను వెళ్ళను అన్నాట్ట ఆయన. అప్పుడు తాతయ్యగారు (కొత్త రామకోటయ్యగారు) మిగతా ఋషులు, మిగతా గురువులు వాళ్ళందరూ ఒక హామీ ఇచ్చారు. మీ గాయత్రీ పరివార్ సంగతి నేను చూస్కుంటానులే బాబూ, వాళ్ళకే బాధ రానివ్వం, వాళ్ళకేదైనా బాధ ఉంటే అదంతా మేం తీరుస్తాం, నువ్వు మా పని చేసిపెట్టు అని. అది గూడా గాయత్రీ పరివార్ వాళ్ళకి చాలా గర్వకారణం.



ఒక గురువు తన శిష్యులకోసం అంతలాగా తాపత్రయ పడ్డాడూ అంటే శిష్యుల్లో ఏదో శక్తి ఉంది. పాపం శిష్యుడు తన శక్తిని తను గుర్తు పట్టలేకపోతున్నాడు. అంటే మన గురువు గారి లాగే మనం గూడా చాలా హంబుల్ పీపుల్ అన్నమాట. మన గొప్ప మనం చెప్పుకోము. మన గొప్ప మనం గుర్తించం కనక మనకి తెలీదు. కానీ గురువు గారికి మన మీద చాలా నమ్మకం లేకపోతే ఆ హామీ తీసుకోరు కదా! సింపుల్ లాజిక్, అంతకంటే ఏం లేదు అందులో.

## 1998 జూలై 4న తొలిసారిగా ప్రపంచానికి తమ ఉనికిని వ్యక్తపరుస్తున్న జగన్నాటక సూత్రధారులు

కానీ ఇక్కడ మనం గుర్తుంచు కోవలసింది ఏంటి అంటే సృష్టిలో వెనకవైపు జరుగుతున్నటువంటి ఈ భాగవతం, ఈ గురువులు గురించి ఎంత మందికి తెలుసు? ఏదో మనం ఇలా మాట్లాడుకుంటున్నాం కానీ మామూలుగా మనకు తెలిసేదేంటంటే ఓ చీఫ్ మినిష్టరు, ఓ ప్రైమ్ మినిష్టరు, ఓ ప్రెసిడెంటు వాళ్ళకి వీటో పవరుంది అని. కానీ వీళ్ళందర్నీ ఆటలాడిస్తూ, వీళ్ళందర్నీ గూడా మెల్లిగా వాళ్ళ, వాళ్ళ గమ్యస్థానం వైపు వాళ్ళ కిష్టం ఉన్నా లేకపోయినా నడిపిస్తోన్నటువంటి ఒక సమూహం ఉంది అని చెప్పుకుంటున్నామే ఆ సమూహం 1998 జూలై 4వ తారీఖున ప్రపంచం దృష్టిలో మొట్టమొదటిసారి బయటికి వస్తుంది అని ప్రిడిక్షన్స్ ఉన్నాయి. దాన్నే జ్వాలా కూల్ మహర్షి ఒక పుస్తక రూపంలో వ్రాసాడు.Externalisation of Heirarchy. అంటే భూమినే కాదు మొత్తము సౌరమండలము, సౌరకుటుంబాన్ని మొత్తాన్ని గూడా తమ చెప్పు చేతల్లో ఉంచుకుంటూ వాళ్లు ఏ విధంగా దాన్ని తీసుకెళ్ళాలి అనుకుంటున్నారో, ఏవిధంగా దాన్ని మలచాలి అనుకుంటున్నారో ఆ విధంగానే మలుచుకుంటూ వస్తోన్నటువంటి నలుగురు ప్రముఖ వ్యక్తులున్నారు. బ్రహ్మ యొక్క మానసపుత్రులు అని చెప్పుకుంటూ ఉంటాం. వాళ్ళ పేర్లు చాలా మందికి తెలిసుండొచ్చు. సనక, సనందన, సనత్‌సుజాత, సనత్‌కుమారులు. వీళ్ళు నలుగురూ బ్రహ్మతోపాటు పుట్టినవాళ్ళు. బ్రహ్మతో పాటు పుట్టి ఈ మొత్తం భూమండలము అంటే ఈ సోలార్ సిస్టం, సౌరకుటుంబము వీటన్నిటినీ గూడా బ్రహ్మ ఏ విధంగా అయితే దాన్ని తయారు చెయ్యాలి అనుకుంటున్నాడో ఆ విధంగా తయారు చేస్తాము అనే దీక్ష కట్టుకున్నటువంటి వ్యక్తులు. ఇది దీక్షకి ఆధారభూతమైనటువంటి మొదటి స్టెప్. అంటే దీక్ష తీసుకోవటం అంటామే initiation అంటాం ఇంగ్లీషులో. గురుదీక్ష

తీసుకున్నాం అనటంలో ఈ దీక్షా పరంపరకి మొట్టమొదట ఈ నలుగురు వ్యక్తులు కారణం. ఈనాటికే గూడా ప్రపంచములో ఎక్కడ ఎవరు దీక్ష తీసుకున్నా గూడా ఆ సనత్కుమారుని పేరు మీదే ఇవ్వబడుతుంది. అతణ్ణి ద కింగ్ ఆఫ్ ద వరల్డ్ వాళ్ళ భాషలో, క్రిస్టియన్ భాషలో, మన భాషలో జగద్గురువు అంటాం. ఆ జగద్గురు పీఠానికి శంకరాచార్యులవారు వీళ్ళందరూ.

## నెలకు 300 రూపాయలతో జగత్ - గురువు

మరి ఒకే జగద్గురువు అన్ని జగద్గురువులు ఎలా అయ్యారో నాకు ఒక్కొక్కసారి అనుమానమే. ఈ శంకరాచార్యులవారు జగద్గురువే, ఆ శంకరాచార్యులవారు జగద్గురువే. కదా! శృంగేరి పీఠాధిపతి జగద్గురువే. మరి ఇన్ని జగద్గురువులు ఎలా అయిపోయారో నాకు తెలీదు . రజనీష్ దానికి చాలా సింపుల్ సొల్యూషన్ చెప్పాడు. జగద్గురువు అవ్వటానికి ఇంత కష్టపడక్కర్లేదన్నాడు. చాలా సింపుల్‌గా మీరు జగద్గురువు అయిపోవచ్చు అన్నాడు. దానికి ఏం లేదు, నెలకి 3వందలు ఖర్చుపెట్టండి అన్నాడు. ఏంస. ఎలాగట? ఒక వ్యక్తిని మీరు పిలవండి. నాయనా నీపేరు మార్చేస్తున్నాను నీ పేరు జగత్, నేను నీ గురువుని. దీన్ని నువ్వు ఒప్పుకుంటే నీకు 3వందల రూపాయలు నీకు ప్రతీనెలా ఇస్తూ ఉంటాను. జగత్-గురువు కదా! తప్పేంలేదు కదా! అది రజనీష్ చెప్పినటువంటి ఒక కథ, తమాషాగా ఉంటాయి రజనీష్ కథలు , కానీ చాలా డీప్‌గా వెళ్ళిపోతాడు. ఆ ఒక్క కథలో ఎంతో చెప్పేస్తాడు అసలు. మీరేనయ్యా జగద్గురువులు. మీరనుకుంటే ఎట్లా? శిష్యుడనాలి నువ్వు నా గురువువి అని . కానీ నువ్వు ఎవరికో నేను జగద్గురువుని అనుకుని అసలు ఆ రాష్ట్రం దాటితేనే నువ్వు ఎవరివో తెలీదాయె అని మామూలుగా ఏదో చెప్తారు సరే అది వదిలేద్దాం. అంత ఉచ్ఛస్థాయి నుంచి భారతజాతి ఎలా దిగజారిపోయిందో అని. అంటే సంపూర్ణ విశ్వానికీ ఒక గురువు ఉన్నాడు అని తెలిపిన వ్యక్తులు ఈ జగద్గురువుల్లోనే ఇరుక్కుపోయారు. తమాషా అది.

## ఏడుగురు ఋషులు - సప్తర్షి మండలం

ఆ నలుగురు దగ్గరనుంచి ఏడుగురు ఋషులు ఏర్పడ్డారు. ఏడుగురు ఋషులు మనం సప్తర్షి మండలం చూస్తూ ఉంటాం. ఈ ఏడుగురు ఋషులు నిత్య జీవితంలో ఉన్నారో లేదో మనకి తెలీదు. ఉండచ్చు, ఉండకపోవచ్చు. పేర్లు ఒకటవ్వటం వల్ల ప్రమాదం వచ్చేసింది. విశాఖ నక్షత్రం ఉంది. రత్నాకర్ గారి అమ్మాయి పేరు గూడా విశాఖే. అంచేత విశాఖ నక్షత్రం, విశాఖ ఈ రెండూ ఒకటే



అనుకుంటే ప్రమాదం. ఒకటే అవ్వచ్చయ్యా బాబూ! దీని ఉద్దేశ్యం. ఎక్స్‌ప్లనేషన్ చెబుతున్నాను. కదా! అలాగే ఋషుల పేర్లు ఆ నక్షత్రాల పేర్లు మీద పెట్టుకున్నారు **కానీ ఋషులు నక్షత్రాలు అవలేదు అది కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి.** చాలామందికి ఆ కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ కన్‌ఫ్యూజన్ వద్దు. మర్చిపోండి. ఆ కన్‌ఫ్యూజను కరక్ట్ కాదు. కరక్ట్ ఏంటీ అంటే నక్షత్రాలు ఋషులు లేక ముందు భూమి ఏర్పడక ముందు నుంచీ గూడా ఉన్నాయి అవి. వాటికి ఆ పేర్లు పెట్టబడ్డాయి. ఎందుకు పెట్టబడ్డాయి, ఆ పేర్లు వెనకాతల ఉన్నటువంటి సైన్స్ ఏమిటి, ఓసారి ఉత్తినే మనం ఆ మాట అనుకుందాం. తరవాత ఎప్పుడైనా ఇంకో కేంప్‌లో చెప్పుకుందాం దాన్ని. ఈ మూడు రోజుల్లో బీజాలు వేసేసుకుందాం అని కదా మనం అనుకుంటున్నాం. అంచేత మీకు నిద్ర వచ్చినా, రాకపోయినా మీరు విన్నా వినకపోయినా నేను చెప్పేది చెప్పేదే.

## హిమాలయాల్లో ఒక ప్రత్యేక స్థలంలో మూర్తీభవిస్తున్న సూర్యుని నుండి వచ్చే ఏడుకిరణాలు

ఈ ఏడు నక్షత్రాలు అంటే ఆ ఋషుల పేరు మీద ఉన్న ఏడు నక్షత్రాలనుంచి మన సౌరకుటుంబానికి ఒక నక్షత్రంనుంచి ఒక్కొక్కసారి ఒక్కొక్క కిరణం సూర్యుడి దగ్గరికి వస్తూ ఉంటుంది. ఎలా వస్తుంది, ఎందుకు వస్తుంది ఆ కిరణాల పేర్లు ఏంటీ అన్నది ఆ ఋషుల, ఆ నక్షత్రాల పేర్లు మీదే ఆధారపడి ఉన్నాయి. కొన్ని వేల సంవత్సరాలు ఒకే కిరణం ఒకే నక్షత్రం నుంచి వస్తుంది. అంటే ఆ ఏడు నక్షత్రాలలోంచి మన సూర్యుడు దగ్గరికి వచ్చేది ఒకే కిరణం. ఒకే నక్షత్రంలోంచి వచ్చేటటువంటి కిరణం. ఆ ఒక కిరణము మన సూర్యుడు దగ్గర నుంచి మళ్ళీ ఏడు రకాలుగా విడిపోతుంది. ఏడురంగులు, సప్తవర్ణాలు. అక్షరము, వర్ణము ఇవి రెండూ చాలా పర్యాయ పదాలుగా వాడతాం. ఎందుకు వాడతామో కొస్త అర్థం చేసుకుంటే చాలా మేజిక్‌లు మీరు చెయ్యొచ్చు. సృష్టికి ప్రతిసృష్టి మీరు చెయ్యొచ్చు. విశుద్ధానందజీ అని నేను బెనారస్‌లో ఉన్నప్పటికే ఆయన 95, 96 ఇయర్స్ ఓల్డ్. చాలా ముసలాయన అయిపోయాడు. పాల్ బ్రంటన్ తన పుస్తకంలో సూర్యకిరణాల నుంచి చచ్చిపోయినటువంటి పక్షిని, వాటిని బతికించేసేవాడు అతను అని వ్రాశాడు. చంపేసిన పక్షిని సూర్యకిరణాలు దాని మీద వేసి బతికించేస్తే పక్షి లేచి మళ్ళా ఎగిరేది. సృష్టికి ప్రతిసృష్టి. మళ్ళా గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి ఆ విశ్వామిత్రుడు, ఇందాక మనం మధ్యాహ్నం

చూశామే. దాని గురించి గూడా మీరు కొంచెం ఆలోచించండి. ఆలోచిస్తే చాలా బోధపడతాయి. నేనే చెప్పక్కర లేదు. అందులో 7 కిరణాలు మళ్ళా ఆ సూర్యుడు నుంచి బయటకు వస్తూ ఉంటాయి. ఆ ఏడు కిరణాలు బయటకు వచ్చిన తరవాత హిమాలయాలలో మనిషి వెళ్ళగలడు కాని, మానవ శరీరధారి వెళ్ళలేని ఒక ప్లేస్ ఉంది. అర్థం చేసుకోండి. అర్థం ఏంటో నాకు తెలీదు ఏదో చెప్పేసాను. రిపీట్ చెయ్యను నేను దాన్ని. అంచేత హిమాలయాల్లో ఉన్నటువంటి అటువంటి ఆ ప్లేస్‌లో ఈ ఏడురకాల కిరణాలు గూడా మూర్తీభవిస్తాయి. ఈ ఏడురకాల కిరణాలు మూర్తీభవించినటువంటి వాటిని ద సెవెన్ మాస్టర్స్ అంటాం . సప్తగురువులు. ఏడుగురు గురువులు.

## హిమాలయాల్లో కూర్చుని భూమండలాన్ని పరిపాలిస్తున్న ఏడుగురు గురువులు

ఈ ఏడుగురు గురువులు మొత్తం భూమండలాన్ని పరిపాలిస్తూ ఉంటారు. ఇందులో మొదటి ఇద్దరు గురువులు చాలా ముఖ్యమైనటువంటి పాత్ర వహిస్తూ ఉంటారు. వాళ్ళనే మనువు అంటూ ఉంటాం మనం. వైవస్వత మన్వంతరంలో ఉన్నాం మనం. ఇప్పుడు 28వ వాడా? గుర్తులేదు. అదంతా మనం చెప్తూనే ఉంటాం, ఇరవై ఏడో, ఇరవై ఎనిమిదో ఏమో గుర్తు లేదు. వాటెవర్ ఇట్ ఈజ్. అంచేత ఈ మనువు మొదటివాడు. **అతని పని ఏంటీ అంటే రూలింగ్ , ఈ ప్రపంచంలో ఎవడు ప్రెసిడెంట్‌గా ఉండాలి, ఎవడు ప్రైమ్ మినిష్టరుగా ఉండాలి, ఎవడు చీఫ్ మినిష్టరుగా ఉండాలి అనే గందరగోళం అంతా గూడా ఆ మనువు చేస్తాడు. పాపం వీళ్ళు ఇక్కడ మాకు ఓట్లు పడ్తాయా లేదా, ఓటు ఎనాలిసిస్, ఓటు బేంక్స్ అని వీళ్ళు అవస్థ పడుతూ ఉంటారు పాపం. కానీ అసలు జరిగేది అక్కడ, హిమాలయాల్లో.** దాంతరవాత అతనికో అసిస్టెంట్ ఉంటాడు. అతన్ని బోధి సత్వుడు అంటాం మనం. అతన్నే బుద్ధుడు అని గూడా అంటూ ఉంటాం. రకరకాల పేర్లతో చెప్తూ ఉంటాం. వీళ్ళిద్దరూ మెయిన్ పోస్ట్లు అన్నమాట. ఎడ్యుకేషన్, రెలిజియన్ ఈ రెండో అతను చూస్తూ ఉంటాడు. గవర్నమెంటు, గవర్నమెంటుని పరిపాలించటం అనేది మొదటివాడు చూస్తూ ఉంటాడు. మనువు ఆ తరువాత మిగిలిన వాళ్ళు నలుగురు కూడా ఆ జాతి సంస్కృతిని పెంపొందిస్తూ ఉంటారు. సివిలైజేషన్, సంస్కృతి. ద లార్డ్స్ ఆఫ్ సివిలైజేషను. వాళ్ళను మహా చౌహన్ అనే పేరుతో పిలుస్తూ ఉంటాం. ఎప్పుడైనా పురాణాలు



మనం చదువుతే ఈ పేర్లు తగుల్తూ ఉంటాయి మనకి. బోధి సత్వుడు, మహా చౌహాన్ అనే ఉంటుంది. లెడ్ బీటరు వాళ్ళు వ్రాసారు. అంచేత ఈ హైరార్కీలో ఇది గుర్తుంచుకోండి. ఎప్పుడూ మానవజాతిని నడిపించటానికి ఏడుగురు వ్యక్తులు నడుంకట్టుకుని హిమాలయాస్‌లో కూర్చుని ఉంటారు. వాళ్ళేం చేస్తారు? గురువుగారి లాంటి వ్యక్తుల్ని పిలుస్తారు. అవకాశము, పాత్రత ఉన్నటువంటి వ్యక్తుల్ని పిలిచి ఇందులో మీరు ఇవి చెయ్యాలి, దీనికి మీకు కావలసినటువంటి వనరులంతా మేం ఇస్తాం, లక్ష్యం ఇది. ఎలా చేస్తావు అన్నది మాత్రం మాకు తెలీదు అంటారు. **పాపం ఎంచేతంటే వాళ్ళకి తెలీదు మనిషి ఎప్పుడు ఏం చేస్తాడో.** అంచేత మనుష్యుల బాధ్యత మేం తీసుకోం. మీ శిష్యుల బాధ్యత నువ్వు తీసుకో. వాళ్ళు ఎప్పుడు ఏం చేస్తారో తెలీదు. గురువుగారు ఇది చేసేస్తాం అంటారు, చెయ్యకపోవచ్చు. లేదంటీ మేం చెయ్యం అంటారు, చేసెయ్యొచ్చు. ఇలాంటి వాళ్ళని పంపిస్తారు మనుష్యుల దగ్గరికి. గురువుగారి లాంటి వాళ్ళని. గురువుగారు హై రికమండేషన్ అన్నమాట. ఇంక మా శిష్యులు అంటే ఏమనుకున్నారు, అసలు నథింగ్ డూయింగ్. అసలు శరీరాన్ని వదలి వెళ్ళను అన్నాడు.

## ఏడు కిరణాలకు ప్రతిస్పందించే ఏడు చక్రాలతో మానవశరీర నిర్మాణం గావించిన పరమగురువులు

అంచేత ఈ హైరార్కీలో మనువు, బోధిసత్వుడు ఇదంతా గూడా చాలా కామన్ నాలెడ్జ్ ఒకప్పుడు. మన ఇంట్లో పెద్దలు వాళ్ళని, చదువురాని వాళ్ళని అడిగినా గూడా రాబోయే విధాత ఎవరూ అంటే, సృష్టికర్త ఎవరూ అంటే అందరికీ తెలుసు. ఎవరు? హనుమంతుడు. చెప్తూ ఉంటాం కదా భవిష్యత్ విధాత అని. ఇదంతా వెల్‌నోన్ నాలెడ్జి. ఇప్పుడు ఆ నాలెడ్జ్ అంతా ఎక్కడకో కాలపరిగణలో కలసిపోయి కొత్తగా వింటున్నాం మనం. ఇది వరకు పెద్దబాలశిక్ష చదివుతే టకటకటక చెప్పేసే వాళ్ళు. తెలుసు. అసలు కంఠస్థం వచ్చు. ఇప్పుడు ఎన్నో మన్వంతరమో నేనే చెప్పలేకపోయాను కదా! అంచేత ఈ హైరార్కీ ఆఫ్ మాస్టర్స్‌లో ఏ విధంగా అవుతే ఆ ఏడు కిరణాలు హిమాలయాలలో రూపకల్పన జరిగి మానవజాతిని సన్మార్గంవైపు ప్రేరేపించటానికి తీసుకెళతాం అనుకున్నారో వాళ్ళందరూ ఏం చేస్తారంటే ఈ మనిషికి ముందు మా కిరణాలకి ప్రతిస్పందించేటటువంటి శరీరం ఒకటి ఉంటే బావుంటుంది అని చెప్పి మానవశరీర నిర్మాణం చాలా కష్టం మీద చేశారు. ఎప్పుడైనా యాంత్రపాలజీ అని సీక్రెట్

డాక్ట్రిన్‌లో ఒక వాల్యూమ్ ఉంది. ఫస్ట్ వాల్యూమ్ యాంత్రపాలజీ, మానవశరీర నిర్మాణం ఎలా జరిగిందో చెప్తుంది. అందులో అసలు మనం ఈ శరీరాన్ని ఎలా తయారు చేసుకున్నామో ఉంది. మనంతట మనం ఈ శరీరాన్ని ఇంత గొప్పగా తయారు చేసుకున్నాం, మర్చిపోయాం. ఎందుచేతంటే ఒకపని చేస్తే ఇంకో పని మర్చిపోతూ ఉంటాం కదా! కెమిస్ట్రీ క్లాస్ చెప్పాక ఫిజిక్స్ క్లాస్‌కి వెళ్తే కెమిస్ట్రీలో ఏం చెప్పార్రా అంటే మర్చిపోతాడు వాడు. అలా జరిగిందన్న మాట ఇదంతా. అంచేత మర్చిపోయాం అంతే. స్మృతిర్లబ్ధ్వా. మళ్ళీ గుర్తు చేసుకోవటమే కావలసింది. అంతకంటే ఏం లేదు అంటారు గురువుగారు. అంచేత వాళ్ళు ఏం చేసారు, ఆ గురువులు? ఈ ఏడు కిరణాలకి రెస్పాండ్ అయ్యేటటువంటి ఏడు చక్రాలని మన శరీరంలో నిర్మించారు. వాటిని షట్చక్రాలు + సహస్రారం అంటాం. అంచేత మనం కరెక్ట్‌గా కనక ఈ చక్రాలని కనక అమరిక చేసుకోగలుగుతే గురువులు ఏం కావలనుకుంటున్నారో, ఏం చెయ్యాలో అన్నది మనకి చాలా స్పష్టంగా బోధపడుతుంది.

## ఈ చిన్న చిన్న పనులు చేయగలిగితేనే గురువుల దగ్గరకు రండి

ఈ హైరార్కీ, మాస్టర్స్ దాంట్లో జ్వాలాకుల్ అదే వ్రాస్తాడు, మీరు గురువుల్ని వెతకొద్దు. గురువుల్ని మీరు గుర్తించలేరు, ఒకవేళ గుర్తించగలిగినా వాళ్ళు చెప్పిన పని మీరు చెయ్యలేరు. వాళ్ళు ఏదో చిన్న చిన్న పనులు చెప్తారు. ఏంటది, 16వ ఏట గాయత్రీ జపం చేసుకుంటే ఒక వ్యక్తి దగ్గరికి ఆయన గురువు వచ్చాడు. చిన్నపని అప్పజెప్పాడు. 24 సంవత్సరాలు రోజుకి 8 గంటల చొప్పున నువ్వు గాయత్రీ మంత్రజపం చెయ్యి. 24 సంవత్సరాల్లో 24 మహాపురశ్చరణలు పూర్తయిపోతాయి అన్నాడు. చిన్నపని. దాం తరువాత ఆ చిన్నపని ఎలా చెయ్యాలన్నాడు అంటే, గురువులు కావాలి అని కోరుకోకండి. అందుకు చెప్తున్నాను నేను. అంతకంటే ఏం లేదు. జాగ్రత్తగా ఉండండి అని. తరవాత ఏం చెప్పాడు, సరే అనేసాడు ఈయన. గురువుకి కోపం వచ్చింది. నేను ఏదో వీడు భయపడతాడు అని చెప్తే సరే అనేసాడా వీడు అని చెప్పి గోసంస్కారిత ఆహారం తినాలి అన్నాడు. మామూలుగా తినటానికి వీల్లేదు. నీ ఇష్టం వచ్చిన తిండి తినటానికి వీల్లేదు. ఆవుకి ఒక పిడికెడు బియ్యం వేసో, గోధుమలు వేసో ఆ పేడలోంచి వచ్చింది, పేడ కడిగేసి గోధుమలని నీ చేతులుతోనే నువు పిండి చేసుకుని తినాలన్నాడు. దానికి ఈయన తలూపాడు. ఆశ్రమంలో అక్కడ ఉండటానికి వీల్లేదు అన్నాడు. గృహస్థాశ్రమంలోనే ఉండాలన్నాడు. దానికీ తలూపాడు. అంటే అప్పుడు ఇంక ఓ



బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు. స్వాతంత్ర్య సంగ్రామంలో నువు పాలుపంచుకుని తీరాలన్నాడు. దానికీ తలూపాడు. ఇంక గురువు ఏం చెయిలేకపోయాడు. ఇంక **ఏ అడ్డుపుల్లలు వెయ్యాలి అనేది తట్టలేదు.** ఏపని చెప్పినా చేసేస్తాను అన్నాడు. ఇలా చెయిగలుగుతే గురువుని పట్టుకోండి. లేకపోతే గురువుకి మనం కాస్త దూరంగా ఉండటమే క్షేమం. మన గురువుకి కాదు. గురువుగారి గురువుగారు (దాదా గురుదేవులు) లాంటి వాళ్ళకి. మన గురువుగారు పాపం చాలా మంచివారు. అసలు కష్టపడిన వాడికి కష్టపెట్టకూడదు అని తెలుస్తుందమ్మా. అంతకంటే ఏం లేదు. అసలు అది ప్రిన్సిపుల్, మర్చిపోతాం మనం.

## అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్

అంచేత ఈ ఏడు చక్రాలు లైన్‌లో ఎలా ఉంచుకోవాలి అనే దానికి ప్రతీ పరమగురువు కూడా వాడి శిష్యుడు ద్వారా ఆ దేశకాల పరిస్థితులకి తగినటువంటి సాధనా విధానాన్ని ఇస్తారు. ఆ సాధనా విధానము ఆ గురువు చెప్పాల్సిందే. ప్రతీ గురువు వాళ్ళ వాళ్ళ శిష్యులకి వాళ్ళ వాళ్ళకి తగినటువంటి ఏడు చక్రాలను లైన్‌లో పెట్టేటటువంటి సాధనా విధానం ఇస్తాడు. ఇ.కె. గారి శిష్యులకి వాళ్ళకి తగినట్టు ఇవ్వబడుతుంది. పండిత శ్రీరామశర్మ ఆచార్య శిష్యులకి వాళ్ళకి తగినట్టు ఇవ్వబడుతుంది. మరి వీళ్ళను కలపడం ఎందుకూ అంటాం. ఎందుకు కలపటం అంటే ఎవరవుతే ఇ.కె. యో ఆయనే పండిత శ్రీరామశర్మ ఆచార్య అని తెలియక పోతే ప్రాబ్లమ్స్ వస్తాయి. ఇది ఎలా తెలుసుకుంటాం అన్నది హైరార్కీలో ఉండదు. కానీ ఒకటి మాత్రం మనం ఖచ్చితంగా ఏం చెప్పొచ్చు అంటే ఎక్కడైనా ఎవడైనా నేను గురువును అన్నాడనుకోండి, ఖచ్చితంగా గురువుగారు వాడి నెత్తిమీదకి ఎక్కేస్తారు. అంచేత ప్రపంచంలో ఉన్న గురువులు అందరూ గూడా మన గురువుగారే అన్నది మీరు గుర్తుంచుకోండి. ఏ పేరుతో పెట్టుకున్నా మనకి అభ్యంతరం లేదు. కానీ దానికి ప్రూఫ్స్, అది నిజమే అనేది తరవాత మాట్లాడుకుందాం. చాలా టైమయిపోయింది. కానీ గురువుగారు ఏం చెప్తారంటే మీరు ఎంతమంది గురువుల శిష్యులయినా ఏం చేసినా ఒక పని చేస్తే మీరు నా శిష్యులు అన్నారు. ఆయన ఏమన్నారంటే అందరూ మీరు కలసి ఉన్నప్పుడు అందరూ సుఖంగా ఉండాలని కోరుకోండి. మీరే నా నిజమైన శిష్యులు అన్నారు. ఈ పని మనం చాలా ఈజీగా చేయగలం. చేసేద్దాం.

-స్వస్తి-

# ఈనాటి విశిష్ట కాలాన్ని ఉపయోగించుకోవటానికి గురుసత్తా మార్గదర్శనం

(1998 రామనవరాత్రులలో యిచ్చిన ఉపన్యాసం)

ఓం....ఓం.....ఓం......

గురుర్బ్రహ్మా గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర:
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా: తస్మై శ్రీ గురవేనమ:
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పధం దర్శితంయేన తస్మై శ్రీ గురవేనమ:
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే
ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ ॥ 3 సార్లు॥

## చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తున్న కాలాన్ని ఉపయోగించుకునే వ్యక్తులు

మనం జరుపుకుంటోన్నటువంటి కార్యక్రమాల గురించి మనకి చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఒకటి ఉండాలి. ఏంటి ఆ అవగాహన అంటే కాలాన్ని ఉపయోగించుకున్నటువంటి మనుష్యులు, వాళ్ళ పేర్లు ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా యుగయుగాలు నిలబడిపోతాయి. కాలాన్ని మనం ఉపయోగించుకున్నామా, లేదా? ఒక వ్యక్తి కాలాన్ని ఉపయోగించుకున్నాడు అంటే ఈ విశాల మహాకాల చక్రములో సృష్టింపబడుతున్నటువంటి గ్రహనక్షత్రాలు ఉన్నంతవరకూ గూడా అతని చరిత్ర చిరస్థాయిగా ఉండి పోతుంది. రామాయణము వ్రాసినప్పుడు వాల్మీకితో బ్రహ్మ చెప్తాడు, నీయొక్క రామాయణంలో రాముడు యొక్క చరిత్ర సూర్యుడు, చంద్రుడు ఉన్నంత వరకూ గూడా చిరస్థాయిగా ఉండి పోతుంది అని. ఎందుకు ఉండిపోతుంది అంటే వాళ్ళు కాలాన్ని ఉపయోగించుకున్నారు కనక. మనము కాలసర్పం నోట్లో చిక్కుకుపోతే, వాళ్ళు కాలసర్పాన్ని అదుపులోకి తీసుకున్నారు. సర్పము అంటే మెల్లి మెల్లిగా కదిలేది అని అర్థం. సర్పము అంటే పాము అని కాదు అర్థం. మెల్లి మెల్లిగా కదిలేది అని.



## కాలమానము అందరికీ ఒకటే, ఉపయోగించుకోవటంలోనే తేడా

*24 గంటలు కాలము ఖచ్చితంగా 24 గంటలు × 60 నిమిషాల్లో* కదుల్తుంది. లేకపోతే 24 గంటలు × 60 × 60 సెకండ్లలో కదుల్తుంది. ఈ కాల మానము ఉండే, కాలత, ఈ కాలత అందరికీ ఒకటే. చదువు వచ్చినవాడికైనా అన్నే సెకండ్లు ఉంటాయి. చదువు రానివాడికైనా అన్నే సెకండ్లు ఉంటాయి. ప్రెసిడెంట్కైనా అంతే. ఎవరికైనా అంతే. వాడు ఎంత అవస్థ పడినా కూడా ఎంత గొప్ప వ్యక్తి అయినా కూడా కాలాన్ని ఎక్కువా చేయలేడు, తక్కువా చేస్కోలేడు. ఏం చేయగలడువాడు, కాలాన్ని ఉపయోగించుకోగలడు. లేకపోతే ఉపయోగించుకోవ టం మానేయగలడు. కానీ మన భారతీయ, సనాతన, శాశ్వత, నిత్య నూతన ధర్మము, మీరు ఆ పదజాలాన్ని బాగా అలవాటు చేసుకోండి. నమిలేయ్యండి దాన్ని. ఏంచేతంటే ధర్మము అంటే గంగలో దింపేటటువంటి ఆధారాలొచ్చి కొట్టుకుంటున్నారు అందరూ. మనం ఏ ధర్మం గురించి మాట్లాడుకుంటున్నాం అంటే నూతన ధర్మం గురించి మాట్లాడుకుంటున్నాం. ఎటువంటి నూతన ధర్మము? రెండు లక్షణాలున్నటువంటి నూతన ధర్మము. జన్మ కర్మ గురించి చెప్పేది. తరవాత కాలము యొక్క చక్రీయ గమనాన్ని గురించి చెప్పేది. ఇక్కడ కాలాన్ని ఉపయోగించుకోంటానికి కావలసినటువంటి క్లూ మీకు దొరుకుతుంది.

## అనేక శరీరాలలో గురువులే కాదు మనం కూడా పనిచేస్తాం

కాలాన్ని ఉపయోగించుకోవటము అంటే ఒకే టైములో అనేక పన్లు చేయగలంగటం అనేకదా! అంతకంటే ఏముంది? ఒకేసారి అనేక పన్లు చెయిగలిగితే తక్కువ కాలంలో ఎక్కువ పని చేయగలుగుతాం మనం. యోగః కర్మ సుకౌశలం. యోగం అంటే ఏమీ కాదు, పని చేయగల గటంలో ఉండే కౌశలం. చేతొచ్చినవాడు చాలా ఫాస్ట్గా చేసేస్తాడు. పుస్తకం చూసి వంట చేసేవాడికి, వంట చేయటం వచ్చినవాడికి తేడా అది. నేను ఒకసారి రాత్రి పది గంటలో ఎప్పుడో బాపట్ల వెళ్ళాను. మా చెల్లెలు వాళ్ళ అత్తగారిల్లు అక్కడ ఉంది, అక్కడికెళ్లాను నేను. వాళ్ళు మామూలుగా సాధారణంగా చాలా ఇళ్ళల్లో 8 గంటలకే భోజనాలయిపోయి మూతలు పెట్టేస్తారు. కిచన్ క్లోజ్డ్. నాకేదో లేటయింది అక్కడ, 10 గంటలకు జేరుకున్నాను. రానిస్తారో, రానివ్వరో అని భయపడుతూ, భయపడుతూ తలుపు కొట్టాను. సరే నా అదృష్టం బావుండి రానిచ్చారు. రానిచ్చాక రామకృష్ణా నువు స్నానం చేస్తావా అంది. సాధారణంగా రాత్రి 10 గంటలకి స్నానం చేసే అలవాటు

లేదు నాకు. సరే పెద్ద వాళ్ళు చెప్పారు కదా అని స్నానం చేశాను నేను. స్నానం చేసొచ్చేలోపల ఆవిడ మొత్తం ఐటమ్స్ ప్రిపేర్ చేసి పెట్టేసింది. మధ్యన నాతో మాట్లాడుతూ ఉంది. నేను స్నానం చేసి వచ్చాక టీ.వీ. ఏదో చూస్తున్నాను నేను. వాళ్ళు ఎలా ఉన్నారు, వీళ్ళు ఎలా ఉన్నారు అంటూ నాతో మాట్లాడుతూనే ఉంది, ఆవిడ వంట అయిపోయింది. నేనూ వంట చేస్తాను. చేయగలనని నాకు చాలా గొప్ప. కానీ మీరు ఎవరూ నన్ను మాట్లాడించకూడదు, నా జోలికి రాకూడదు. లేకపోతే ఏమి వేశానో, ఏమి వెయ్యాలో మర్చిపోతాను. యోగః కర్మ సుకౌశలం. నాతోనూ మాట్లాడుతోంది ఆవిడ, అతిథి మర్యాదలు చేస్తోంది, కావలసిన విషయాలు కనుక్కుంటోంది, దాంతో పాటు అంటే అనేక శరీరాలలో గురువులు మాత్రమే కాదు. పని చేయటం చాతొచ్చిన వాళ్ళు రెండు మూడు పన్లు ఈజీగా చేసేస్తారు. సైకిల్ నడపటం వచ్చు మీకు, సైకిల్ నడుపుతూ మాట్లాడతారు, రోడ్డు మీద వెళ్తోన్న వాళ్ళను చూస్తారు. కదా! కారు డ్రైవ్ చేస్తూ ఉంటారు, పక్కనున్నవాడితో మాట్లాడుతూ ఉంటారు. అంచేత గురువులు మాత్రమే అనేక శరీరాలలో పని చేస్తారు అనేటటువంటి అపోహ మీకు అక్కర్లే. మనం గూడా రకరకాలుగా పని చేస్తూ ఉంటాం.

## కాలాన్ని సద్వినియోగం చేసుకున్న చిరస్మరణీయులు

కానీ ఆ కాలంలో పనికి వచ్చే పన్లు .ఉన్నతమార్గంలోకి తీసుకు వెళ్ళేటటువంటి పన్లు, లేకపోతే ఐశ్వర్యాన్ని మనకు ఇచ్చేటటువంటి పన్లు మనం చేసుకుంటే చాలా ఉపయోగపడుతుంది. నవల్స్ చదువుకుంటూ, లేకపోతే పనికిరానివి, కాలక్షేపము చేసేటటువంటివి, పురాణాన్ని కాలక్షేపం కబుర్లు అంటాం. ఎందుకో పురాణ కాలక్షేపం అంటాం. నాకు చాలా బాధేస్తుంది అసలు. అంటే వాడు అక్కడే చెప్తున్నారు పురాణం చదివితే కాలము పాడవుతుంది అని. ఏమీ పాడవదు. చాలా ఉపయోగ పడుతుంది అది. కాలక్షేపం కాదది, కాలాన్ని నిర్మిస్తుంది అది. అంచేత ఈ శాశ్వత, నిత్య నూతన, సనాతన ధర్మము యొక్క ముఖ్య ప్రాతిపదిక ఏంటీ అంటే కాలాన్ని ఉపయోగించుకున్నటువంటి ఆ గురువులు, కాలాన్ని ఎలా ఉపయోగించుకున్నారో మనం కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోగలుగుతే ధర్మములో గురువు యొక్క ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉంటుంది. ఎంచేతంటే వాళ్ళు కాలాన్ని ఎలా ఉపయోగించుకున్నారో చేసి చూపిస్తారు. దధీచి ఏ యుగం వాడో, వాల్మీకి ఏ యుగం వాడో, దుర్వాసుడు ఏ యుగం వాడో? వీళ్ళు ఆఖరికి మన సమకాలికులు గూడా కాదు. మనం



చదువుకునేటటువంటి ఈ కాలం పురుషులు కూడ కాదు. కాని వాళ్ళ గురించి మనకి చరిత్రలో ఉన్న వ్యక్తులకంటె ఎక్కువ తెలుసు.

## అనేక కోట్ల ధనవంతుల్లో కాలాన్ని సద్వినియోగం చేసుకున్న భామాషా

కానీ మనం ఈనాడు ఎవరి గురించి అయితే మాట్లాడుకుంటామో అలాంటి ధనవంతులు ఎన్ని కోట్ల మంది వచ్చారో, ఎన్ని కోట్ల మంది పోయారో. వాళ్ళందరి గురించీ మనకి తెలీదు. వాళ్ళ పేర్లు గూడా తెలీదు. బై ఛాన్స్ వాళ్ళు కాలాన్ని ఉపయోగించుకున్న వ్యక్తులకు ఏదైనా సహాయపడి ఉంటే ఉదాహరణకి రాణా ప్రతాప్ నానా అవస్థలు పడ్డాడు కానీ, ఆత్మవిశ్వాసము, స్వాతంత్ర్యాన్ని నేను విడనాడను అనేటటువంటి ఒక భీషణమైనటువంటి ప్రతిజ్ఞతో ఆరావళి పర్వతాలు, రాజస్థాన్‌లో తిరుగుతూ ఉంటే సైనికులు కావాలి. సైనికులకి మరి అన్నం అదీ పెట్టాలి కదా! ఎంత భక్తితో ఆయన దగ్గరికి వాళ్ళు వచ్చినా. అప్పుడు భామాషా అనేటటువంటి ఆ దేశపు ఒక చాలా డబ్బున్నటువంటి వ్యక్తి తన డబ్బంతా బళ్ళతో తోల్తాడు రాణా ప్రతాప్ దగ్గరకి. అంచేత ఆయన పేరు గుర్తుంది. భామాషా తప్ప మిగతా డబ్బున్న వాళ్ళు ఆ కాలంలో లేరా? ఉండే ఉంటారు చాలా మంది. కానీ వాళ్ళు గురించి మనం ఏమీ మాట్లాడుకోటం లేదు. వాళ్ళు గురించి మనం ఏమీ చెప్పుకోటం లేదు. కానీ ఈ భామాషా గురించి ఎందుకు చెప్పుకుంటున్నాం? గురువు గారు కూడా (పండిత శ్రీరామశర్మ ఆచార్య) గుజరాతీ నుంచి వచ్చినటు వంటి ఒక సేఠ్‌ను చూపించి మా అందరితో అంటుండేవాడు. ఈయన నా భామాషా అని. అంటే ఆ వ్యక్తి ఏమీ చెయిలేదు ఇంతా చేస్తే. కాలాన్ని ఉపయోగించుకుంటోన్నటువంటి వ్యక్తికి సహాయ పడ్డాడు అంతే.

## నవయుగ నిర్మాణం జరుగుతోన్న ఈ కాలాన్ని ఉపయోగించుకోండి

ఉడత, ఇప్పటికీ చెప్పుకుంటున్నాం మనం. ఇన్ని జంతుజాలాలు ఉన్నాయి. ఒక ఎలక గురించి ఇప్పుడు విశ్వనాథంగారు చెప్పారు. కదా! ఏంచేత గురువుగారి బొజ్జలో తిరిగింది. అంచేత. లేకపోతే ఆ ఎలకకి విలువ ఉండేది కాదు. అలాగే ఉడత. అనేక ఉడతలు ఉన్నాయి ప్రపంచంలో, దేశంలో. కానీ ఆ ఉడత ఏం చేసింది అంటే రామసేతువు నిర్మాణం జరుగుతోన్నప్పుడు అక్కడ తిరిగింది. కాలాన్ని ఉపయోగించుకోండి అని నేను మిమ్మల్ని తిరిగి తిరిగి వాయిస్తోన్నదందుకే ఇంత ఇతిహాసము, ఇన్ని పురాణ కథలు, ఇన్ని సాక్ష్యాలు, ఇన్ని ఆధారాలూ ఉన్నా కూడా కేవలము మన మానసిక దౌర్భాగ్యము వల్ల ఈ అవకాశాన్ని పోగొట్టుకుంటే, పోగొట్టుకుంటాం గ్యారంటీగా. పర్మంటేజ్ ఆఫ్

పాసెస్ చెప్పాను కదా! శ్రీకృష్ణుడిగ్గూడా పెద్ద నమ్మకాలేం లేవు. ఏమని చెప్పాడు మనుష్యాణాం సహస్రేషు కశ్చిన్మాం వేత్తి తత్వత: నాగురించి రియల్ ఎసెన్స్, అసలు నేను ఎవర్ని. అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితాం. మానవ శరీరంలోనే నేను ఉన్నాను అనుకుంటుంటారు మూఢులు. అదే మాట షిర్డీ సాయి అన్నారు. ఈ షిర్డీలో నుంచున్నటువంటి ఐదున్నర అడుగుల వ్యక్తినే షిర్డీసాయి అనుకుంటే, మీరు శాంతికుంజ్‌లో అంత పెద్ద విశాలమైనటువంటి గాయత్రీ పరివార్ నిర్మించినటువంటి 6 అడుగుల వ్యక్తి, సన్నగా పీలగా ఉన్నటువంటి వ్యక్తే శ్రీరామశర్మ ఆచార్య అనుకుంటే, పుట్టపర్తిలో కూర్చుని మన కంటే చాలా పొట్టిగా ఉంటాడు, పొడుగాటి జుట్టు పెట్టుకుని. ఆయన పుట్టపర్తిలోనే ఉంటాడు అనుకొంటే మీకు అర్థం కాలే. వాళ్ళు కాలాన్ని గెలిచినటువంటి వ్యక్తులు. వాళ్ళు అక్కడుండరు వాళ్ళు. ప్రతీ చోటా ఉండగలుగుతారు.

## ఉపాసనా అధిదేవత లక్షణాలు మనలోకి వస్తూ ఉంటాయి

ఎలా ఉండగలుగుతారు? మరి మనం గూడా అలా ఉండటానికి కావలసిన ప్రయత్నాలు చెయిగలమా? మనం గూడా అలాగ ఉండగలమా అనే దానికి ఆధారం మనకు ఎక్కడ కనిపిస్తుంది అంటే మనం ఏ విధమైనటువంటి సాధనలు చేస్తే ఆ సాధన లేక ఉపాసనా దేవత, అధిదేవత యొక్క లక్షణాలు మనలోకి వస్తూ ఉంటాయి అనే దానికి రామకృష్ణ పరమహంస చాలా పెద్ద ఉదాహరణ. ఆయన ముస్లింగా మారి, ప్రాఫెట్ మహమ్మద్ గురించి ఆయన సాధన చేస్తోన్నప్పుడు దేవాలయానికి వెళ్ళాలన్పించేది కాదట. ఒక పెద్ద కాళి ఉపాసకుడు ఆయన. కాళి అయనకి కళ్ళ ముందు కనిపిస్తూ ఉండేది. కదా! పరమ భక్తుడు. మామూలుగా అయితే ఆయన నడుస్తూ ఉంటే ఏమయ్యేదంటే ఏదైనా దేవాలయం కాని, ఒక భగవంతుడు పేరు కానీ వినిపిస్తే ఆయన బిగుసుకుపోయి సమాధిలోకి వెళ్ళిపోయేవాడు. కానీ ఆయన ప్రాఫెట్ మహమ్మద్ గురించి ఇస్లాం మతం ఏం చెప్తుందో తెలుసుకుందామని సాధన చేస్తోన్నప్పుడు ఇవేవీ ఆయనని పలకరించేవి కాదట. ఆయన పూర్తిగా ముస్లింగా మారిపోయి, హిందూ దేవతల గురించి అసహ్యం, అదంతా గూడా నాకు వచ్చాయి అని చెప్పాడు. అలాగే క్రిస్టియన్ మతం గురించి చేస్తోన్నప్పుడు ఈ మతాల మీద అతనికి అభిమానం తగ్గింది. హనుమంతుడు గురించి సాధన చేస్తూ ఉంటే ఇంట్లో కూర్చోలేక పోయేవాడట. చెట్టెక్కి కూర్చునేవాడు. ఆర్నెల్ల సాధన పూర్తయ్యే



సరికి తోక గూడా వచ్చింది. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే సాధన అలా చెయ్యండి. ఆయన ఫొటో పెట్టేసుకుని మా గురుసత్తాలో శ్రీరామకృష్ణ పరమహంస, శారదామాత గూడా ఉన్నారు అంటే ఏం లాభం? ఇప్పుడు నేను కెమిస్ట్రీ చెప్తున్నాను గనక నేను ఎంత వద్దనుకున్నా గూడా నేను చెప్పేదటువంటి ఉదాహరణల్లో ఖచ్చితంగా ఎక్కడో అక్కడ కెమిస్ట్రీ అనే మాట పడుతుంది. ఎందుకు పడుతుంది అంటే నేను చేసిన ఉపాసన అది. నేను చదివిన చదువు అది. అంచేత ఈ గురువుల సత్తా అని చెప్పి మనం ఒకటి పెట్టుకున్నామే దీన్ని కాస్త జాగ్రత్తగా ఇవాళ అవగాహన చేసుకుందాం. అవగాహన చేసుకున్న తరవాత వీళ్ళు మనకి గురువులు అని మనం చెప్పటానికి వాళ్ళల్లో ఏ ఒక్క లక్షణమయినా మనలోకి రావాలి.

## మన బాహ్య, సూక్ష్మజగత్తుల అంధకారాన్ని పోగొట్టే గురువు సూర్యుడు

కానీ గురుసత్తా, గురువు అంటే ప్రపంచంలో యోగవిద్య అంటే ఒకటే అని చెప్పాను నేను. ఏంటి యోగవిద్య అంటే సూర్యుడు యొక్క జ్ఞానాన్ని తెలుసుకోవటం. అది తప్ప ప్రపంచంలో ఇంకో యోగవిద్య లేనే లేదు. మీరు ఏదైనా పేరు పెట్టండి దానికి. మంత్రయోగము అని పేరు పెట్టండి, లయయోగము అని పేరు పెట్టండి, హఠయోగము అని పేరు పెట్టండి. మీ ఇష్టం X Y Z యోగాలు ఏవైనా పేరు పెట్టంతి దానికి. కానీ మీరు ఏ యోగము సాధన చేసినా కూడా ఆ యోగ ఫలితాలు మీకు అందించ వలసినటువంటి వ్యక్తిత్వము గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురువు అంటే ఎవడు? అంధకారాన్ని పోగొట్టేటటువంటి వాడు. ప్రపంచం యొక్క అంధకారాన్ని పోగొడుతున్నవాడు సూర్యుడే కదా! ఆ సూర్యుడు ఎన్ని రకాలుగా మన అంధకారాన్ని పోగొడుతున్నాడో! భౌతికమైనటువంటి అంధకారాన్ని పోగొడుతున్నాడు. మనకు అర్థం అవుతూనే ఉంది. ఇవి కాకుండా ఆయుర్వేదం గురించి చెప్తూ మన ఋషులు ముఖ్యంగా మన నూతన ధర్మంలో ఉన్నటువంటి ఆ రెండు లక్షణాలను మనం తెలుసుకోవాలి అంటే, ఆ రెండు లక్షణాలు జన్మ కర్మ. రెండోది చక్రీయ గమనం. ఇది తెలుసు కోవాలి అంటే మన సూక్ష్మ, కారణశరీరాలలో ఉన్నటువంటి రోగాలు పోవాలి. ఈ రోగాలు పోవాలీ అంటే ఈ అంధకారం పోవాలీ అంటే గూడా సూర్యుడు యొక్క శక్తే మనకు అవసరం అవుతుంది. బాహ్య సూర్యుడు యొక్క శక్తి ఎలాగవుతే బాహ్య అంధకారాన్ని పోగొడుతోందో సూర్యుడులో ఉన్నటువంటి శక్తి, సూర్య నారాయణ, మధ్యవర్తి, సవితా తేజస్సు. ఆ మండలంలో ఉన్నటువంటి ఆ సవితా తేజస్సుకి సూక్ష్మ జగత్తుకి చాలా దగ్గర సంబంధం ఉంది. కారణ జగత్తుకి

కాదు. దాన్ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కారణ జగత్తుకి మళ్ళీ ఇంకో సూర్యుడు కావాలి మనకి.

## గురుసత్తా

అంచేత మన ఈ భౌతిక శరీరాలలో ఉన్నటువంటి అంధకారాన్ని పోగొట్టు కోటానికి, దేనికి మనం ఈ అంధకారాన్ని పోగొట్టుకోవటం గురించి మాట్లాడు కుంటున్నాం? మనం ఎవరినయితే మన గురువులుగా ఎన్నుకున్నామో, ఎందుకు ఎన్నుకున్నాము అంటే ఈ దేశకాల పరిస్థితుల్లో మనకి అందుబాటులో వాళ్ళు ఏ విధమైనటువంటి సాధనా విధానాలు ఈనాటి కాలపరిస్థితులకి అనుగుణ్యంగా చేసుకోవచ్చో చెప్పినటువంటి మహనీయులు కనక. వీళ్ళు ఒక్కళ్ళే గురువులు కాదు. వీళ్ళే కాదు అనేక మంది గురువులు అనేక దేశకాల పరిస్థితుల్లో రకరకాలుగా వస్తూ ఉన్నారు. మనం వీళ్ళను గురుసత్తా అనే పేరుతో ఎందుకు ఎన్నుకున్నాము అంటే వీళ్ళు గురించి మనకి లిటరేచర్ దొరుకుతుంది. వీళ్ళతో మనం మాట్లాడుకోవచ్చు. అన్నిటికంటే ముఖ్యమైనది ఏంటి అంటే వాళ్ళు ఒక వాగ్దానం చేసి వున్నారు. వీళ్ళందరూ గూడా. మీరు కనక నిజంగా ఉపాసనా బుద్ధితో వాళ్ళను పిలిస్తే ఖచ్చితంగా మీకు మార్గదర్శనం చేస్తాము అని. ఇంత మంది రామకృష్ణ పరమహంస భక్తుల్ని నేను చూస్తూ ఉంటాను. శారదామాత అంటే మాకు కళ్ళమ్మట నీళ్ళు వచ్చేస్తాయి అని చెప్తారు. అందరూ గూడా. కానీ ఒక్క అరవిందో తప్ప ఇంకోడు దొరకలేదు వాళ్ళకి జ్ఞానం ఇవ్వటానికి.

## జైల్లో అరవిందో

వివేకానంద గొంతుక, మృత్యువుకి చాలా దగ్గరగా వచ్చేశాదు అరవిందో. మొట్టమొదట అరవిందో యోగమార్గంలో లేదు. అతనికి భారతీయ ఆధ్యాత్మికతే తెలీదు అసలు. అతనికి మాతృభాష బెంగాలీయే రాదు. 3వ యేటలోనో ఎప్పుడో ఇంగ్లాండ్‌కి వెళ్ళిపోతాడు అతను. 24 ఏళ్ళ వయసులో మళ్ళా తిరిగి భారతదేశం వస్తాడు. అప్పుడు బెంగాలీ నేర్చుకుంటాడు ఆయన. బెంగాలీ అదంతా నేర్చుకున్న తరవాత ఈ భారతదేశం ఇలాగ బానిసత్వపు బ్రతుకులు బ్రతక కూడదు, బానిసత్వంగా ఉండకూడదు అన్నదానికి ఈ ఒక బాంబ్ కేసులో ఇరుక్కుంటాడు. టకోరియా ఏదో పేరు నాకు గుర్తులేదు. ఆ బాంబు కేసులో ఖచ్చితంగా ఆయనకు ఉరిశిక్ష పడుతుంది. 10,15 రోజుల్లో గ్యారంటీ. ఆయనతో పాటు పట్టుపడ్డ ఇద్దరికి ఉరిశిక్ష పడింది, ఈయన్ని వదిలేసారు అది వేరే విషయం.



## సర్వత్రా భగవానుని దర్శించిన అరవిందో

కానీ వదిలేసే ముందు మృత్యుముఖంలోకి నేను దూరిపోయాను కనక భగవద్గీత ఏం చెప్తోందో చూద్దాం అనుకొని భగవద్గీత 5వ అధ్యాయం తీస్తాడు ఆయన. విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని శునిచైవ స్వపాకేచ పండితా: సమదర్శిన: సాయి కల్టు అంతే. మిగతా భక్తులు గూడా అంతే. విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే విద్య ఉంది, వినయము ఉంది ఉన్నటువంటి బ్రాహ్మణత్వం కలిగినటువంటి వ్యక్తిలో, బ్రాహ్మణునిలో గవి- ఆవులో, హస్తి - ఏనుగులో శునిచైవ స్వపాకేచ కుక్క మాంసం తినేటటువంటి వ్యక్తిలో కూడా ఆ ఛండాలుడిలో కూడా ఎవరవుతే ఆ భగవంతుణ్ణే చూడగలుగుతారో అనే ఉపాసన చేసాడు ఆయన జైల్లో. మొదటి శ్లోకం ఆయన పట్టుకున్నాడు. భగవద్గీతలో అది ఎందుకు పట్టుకున్నాడు అంటే అదొచ్చింది ముందు అంతే. దానిగ్గాడా ఆయన కారణం ఏం చెప్పడు. భగవద్గీత పుస్తకం ఎవరో తీసుకుకొచ్చి ఇచ్చారు, ఎలాగు నువ్వు చచ్చిపోతున్నావు కదా, చచ్చిపోయేముందు భగవద్గీత చదువుకో అని. కానీ భగవద్గీత ఇలా చదవాలి. ఆయన గ్యారంటీగా చచ్చిపోతాను అనుకున్నాడు. కానీ **అరవిందోయేనా గ్యారంటీగా చచ్చిపోయేది? మనమందరం గ్యారంటీగా చస్తాం. ఆయనకు ఉరిశిక్ష పడితే మనకి హార్ట్ ట్రబుల్ వచ్చో, ఇంకో ట్రబుల్ వచ్చో, ఇంకో బాధ వచ్చో, ఇంకో దాంతోనో చస్తాం. అంచేత మనందరికీ గూడా భగవద్గీత అదే విధంగా ఉపయోగపడాలి.** భగవద్గీత తీసాడు, మొదటి శ్లోకం అదొచ్చింది. ఏంటి దానర్థం అనుకున్నాడు. నమ్మకాలేంలేవు. అతనికి తెలీదు గూడా. అన్నిట్లోనూ భగవంతుణ్ణే చూడండి అనేకదా చెప్పాడు, చూద్దాం అన్నాడు. ఇంక ఆయనకి ఆ జైలు ఊచల్లో, సెంట్రీ అంటారా ఎవడో నడుస్తూ ఉంటాడు, కాపలా కాస్తాడు, వాడిలో, ఆ కోర్టుకి తీసుకెళ్తే హియరింగ్ ఉన్నప్పుడు ఆ జడ్జిలో, ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి వ్యక్తులలో వాళ్ళందర్లో గూడా కృష్ణుడే కనిపించేవాడట ఆయనకి. ఇంక ఎవడూ కనిపించలేదట ఆయనకి. వ్రాసుకుంటాడు ఆయన.

## అన్ని చోట్లా సాయిని చూస్తున్నామని నటించకండి

ఇది ఒక స్థితి. చాలా స్పష్టంగా షిర్డీసాయి మిమ్మల్ని ఈ స్థితిని అర్థం చేస్కోండి అని చెప్పాడు. మనం అర్థం చేసుకుంటాం. మా ఇంట్లోనే జరిగిన ఒక సంఘటన చెప్తాను. మనం ఎంత విపులంగా అర్థం చేసుకోగలిగామో అర్థం అవుతుంది. సాధారణంగా నేను ఒక్కణ్ణే గదా ఇంట్లో ఉండేది. పాలావిడ పాలు తీసుకొచ్చింది. పాలు పొయ్యిమీదపెట్టి, ఇంకా వెలిగించలేదు నేను. పొద్దున్నే

ఏడో, ఏడుంపావో అయింది. ఎవరో వచ్చారు స్నేహితుడు. ఒక్క మాట మాష్టారూ అన్నాడు. ఒక్క మాటేగదా అని వచ్చాను నేను. ఒక్క మాట అంటే రెండు గంటలన్నమాట అన్న సంగతి మెల్లిమెల్లిగా ఈ మధ్యే అర్థం అవుతోంది నాకు. అంచేత జాగ్రత్త పడుతున్నా, ఒక్క మాట అంటే నేను మాట్లాడనివ్వటంలే. ఈ మధ్య జాగ్రత్త పడటం నేర్చుకున్నాను నేను. ఈ అనుభవాలతో. ఒక మాట మాష్టారూ అన్నాడు. సరే ఈ లోపల వంటిట్లో చప్పుడు అయింది. అంటే ఒక మాటకి ఎంత టైమ్ పట్టిందో మీకు అర్థం అయ్యింది కదా! సరే పిల్లి గెంతింది. ఏం కంగారు పడకండి మాష్టారూ. షిర్డీ సాయి వచ్చి తాగి వెళ్లిపోయాడు అన్నాడు. చాలా ఆనందించాను నేను. దాని తర్వాత ఇంకో మాట అన్నాడు, నాకు చాలా బాధేసింది. అయినా తలుపు వేసుకోవచ్చు గదా అన్నాడు. ఏం అర్థం అయ్యింది మీకు, మాటలు తప్ప. వాగార్థావివసం పృక్తౌ మన మాటల్లో వాక్కుకి, అర్థానికి లింకు పోయింది. గురువులకి లింకు ఉంటుంది. అంతే తేడా. ఒక పక్క నువ్వు ఏం చెపుతున్నావ్ పిల్లి తాగలేదు మాష్టారూ, మీరు ఏమీ గాభరా పడకండి. షిర్డీ సాయి వచ్చి పాలు తాగుతే మీరు కిటికీ తలుపులు వేస్తారా, తెరిచి ఉంచుతారా? అంటే పిల్లిలో మీరు షిర్డీ సాయిని చూశారా. పిల్లిని చూశారా? మరి ఎందుకీ కబుర్లు, నటన? ఆ నటన మానెయ్యాలి. మనం చెప్పున్నటువంటి అర్థము, ఆ నటన ఆయన చేయలేదు. ఎవరూ? అరవిందో. అన్నిచోట్లా కృష్ణుణ్ణే చూడాలి అన్నారు, ఇంక ఎలాగు చచ్చిపోబోతున్నాను కదా అని చేశాడు. లేకపోతే ఆయన చూడలేక పోయేవాడేమో నాకు తెలీదు. ఎలాగు ఉరిశిక్ష పడబోతోంది కదా, చూసేసేదేదో ఇప్పుడే చూసేద్దాం అనుకున్నాడేమో! **ఆ మృత్యువు యొక్క అంకుశం మన నెత్తిమీద ఉన్నది అని మనం మర్చిపోయాం కనకే మన సాధనలో తీవ్రత రావటం లేదు. రేపు చేద్దాం. రేపు ఏం చెయగలం? చెయితేం. రేపు చెయ్యగలిగేటటువంటి పరిస్థితి ఉంటుందని గ్యారంటీ ఏంటి?**

## సామాన్యులు సైతం రాజును నిలదీయగలిగే ధర్మపాలన

రాత్రి పన్నెండున్నరకి హస్తినాపురంలో ధర్మరాజు ఉన్న మందిరం దగ్గర గంట మ్రోగింది. ధర్మరాజుకి ఏంటీ అంటే ఎవ్వరైనా ఎప్పుడైనా వచ్చి గంట మ్రోగించ వచ్చు. పూర్వకాలంలో రాజులు, ఇప్పుడు రాజులుకి అసలు పోలికలు లేవు. మీరు కృష్ణా చూస్తే మీకు అర్థం అవుతుంది. దీక్షలో ఉంటాడు శ్రీకృష్ణుడు. ద్వారకాధీశుడు, అందులో అప్పటికే ఆయన చాలా ఒక మహాయోగీశ్వరుడుగా పేరు పొందినటువంటి వ్యక్తి. ఒక యజ్ఞదీక్ష చేస్తూ ఉంటాడు. దీక్ష చేస్తూ ఉంటే



ఒక చిరు పేద బ్రాహ్మడు, వాళ్ళకు ముగ్గురు పిల్లలు పుట్టి చచ్చిపోతే స్త్రీ. ముందే. నాలుగో పురుడు రాబోతోంది. ఇంక 5,6 రోజులలో పురుడు రా... రక్షించమని అడగటానికి వచ్చాడు. అంటే రాజులు ఏ స్థాయిలో ఉండ... ఊహించుకోండి. అది గూడా వాళ్ళ బాధ్యతే, రాజు బాధ్యతే. నేను దీక్షలో ఉన్నాని, నేను రాను అని అనలే. ద్వారపాలకులు అవుతుంటే శ్రీకృష్ణుడు దగ్గరకి డైరెక్ట్‌గా వెళ్ళిపోగలిగాడు. ఇప్పుడు ఒక కలక్టర్ దగ్గరకి మీరు డైరెక్ట్‌గా వెళ్ళండి చూస్తాను. అందులో ఎలాంటి శ్రీకృష్ణుడు దగ్గరికి? అప్పటికే శ్రీకృష్ణుడికిదివ్య పురుషుడు అని పేరు వచ్చేసింది. అతను వచ్చి ఏదో అంటూ ఛీ! అసలు నీ రాజ్యంలో అకాల మృత్యువు జరుగుతోంది అంటే నువ్వేం రాజువి అన్నాడు. ధర్మంగా నువు రాజ్య పరిపాలన చెయటం లేదు. పదిమంది ముందు పట్టుకుని, యజ్ఞశాల అంటే ఎంత మందో ఆహుతులు వచ్చి ఉంటారు అక్కడికి. పెద్ద పెద్ద వాళ్ళందర్నీ పిలుస్తారు గదా! అందులో కృష్ణుడు యజ్ఞం చేస్తున్నాడు అంటే ఖచ్చితంగా ఆ కాలంలో భారతంలో ఉన్న పెద్ద పెద్ద వాళ్ళందరూ హేమా హేమీలు, ఇటు ఋషులు వచ్చి ఉండి ఉంటారు, అటు మిగతా గొప్ప రాజులు కానీ, సామంత రాజులు కానీ, శ్రేష్ఠులు కానీ వచ్చి ఉండి ఉంటారు. కానీ అప్పటికే అక్కడికి డైరెక్ట్‌గా యజ్ఞకుండం దగ్గరికి వచ్చి ఈ ప్రశ్న వేస్తాడు. నువ్వు ధర్మపాలన చేస్తున్నావు అని ఎలా అనగలుగుతున్నావు.

## ఈనాటి ధర్మపాలన

ఇప్పుడు ధర్మపాలన మనం చూస్తున్నాం కదా! క్వశ్చన్ పేపర్ లీక్ కాకుండా ఉండే ఉండదు. గ్యారంటీ అది. లీక్ కాకపోతే మీరు ఆశ్చర్యపోవాలి. లేకపోతే అది పేపర్‌లో పడలేదు అనుకోవాలి అంతే. అయ్యే ఉంటుందది, పేపర్లో పడుండదు. అలాగే అన్ని అధర్మాలు అలా జరుగుతూ ఉంటే అర్థం ఏంటన్నమాట, ధర్మపాలన కరక్ట్‌గా లేదు. కరక్ట్ మాష్టారూ వాడి వల్ల ఇదంతా జరుగుతోంది? ఎన్నుకున్నదెవడూ ఆయన్ని? నువ్వేగా, నువ్వేగా ఓటిచ్చి ఎన్నుకున్నావ్. అంచేత ఈ అధర్మం అంతా ఎవరిది? అది మనకు గుర్తురాదు మళ్ళా. వాడు, ఆ చంద్రబాబు నాయుడో, అటల్ బిహారీ వాజ్‌పేయో ధర్మపాలన చెయ్యాలి. నువ్వు అధర్మంగా ఉంటే వాడేం చేస్తాడు? అర్థం అవుతోంది గదా! ఆ బాధ్యత కాస్త అర్థం చేసుకోండి.

## ధర్మరాజుకి మృత్యువు స్థితిని గుర్తుచేసిన భీమసేనుడు

హస్తినాపురంలో ధర్మరాజు ఎవరైనా అర్ధరాత్రైనా గూడా వచ్చి గంట కొట్టవచ్చు, నేనే స్వయంగా బయటకు వచ్చి మిమ్మల్ని అడుగుతాను అని

...కటిస్తాడు. సరే ఒకడు, బ్రాహ్మడు వస్తాడు. నేను మా కూతురి పెళ్ళి చేయబోతున్నానండి, ముహూర్తం అదీ అంతా కుదిరిపోయింది, మీ చీఫ్ మినిస్టర్ ఫండ్‌లోంచో, ప్రైంమినిష్టర్ ఫండ్‌లోంచో ఏదైనా కొంత ఇస్తారా? రేపురా ఇచ్చేస్తాను అంటాడు. భీముడుంటాడు అక్కడ. నగారా ఉంటే దాన్ని బాదండి అంటాడు. టపటపటప బాదిస్తాడు. ఆ నగారా పూర్వకాలంలో ఎందుకు ఉపయోగించేవారంటే దేశం అంతా, ప్రజలందరికీ కూడా ఏదైనా ఒక ముఖ్యమైనటువంటి వార్త తెలియజెయ్యాలి అంటే దాన్ని వాయించేవారు. ఫాక్స్ మిషన్ అనుకోండి. లేకపోతే పేజింగ్ సిస్టమ్. ధర్మరాజుకి వళ్ళుమండుతుంది. అసలే శరీరం అయితే బాగా పెంచుతాడు గాని, భీముడికి కొంచెం బుద్ధి తక్కువని అందరికీ అనుమానం. కానీ నిజంగా భీముడికే తెలివి ఎక్కువసలు. మీరు ఆలోచించి చూస్తే ఎప్పుడైనా గూడా వాయుతత్వం, వాయుతత్వం అంటే విజ్ఞానమయ కోశానికి ప్రతీక అతను. అంచేత భీముణ్ణి మనం తెలివితేటల్లో చాలా తక్కువ అంచనా వేస్తాం. అంచేత నగారా కొట్టిస్తే ఎందుకు అలా కొట్టిస్తున్నావ్, తప్పుగదా! ఊరంతా మేలుకొంటుంది అంటే ఇప్పుడే నాకు ఒకటి అర్థం అయ్యింది, నువ్వు మృత్యువుని జయించావు. అది ఇన్నాళ్ళు నాకు తెలీలేదు. ఎంచేత?. దబ్బివ్వటానికి నువ్వు రేపురా అన్నావ్. అంటే రేపురా అంటే అర్థం ఏంటన్నమాట, నువ్వు రేపటి వరకు బ్రతికి ఉంటావనే కదా! అంచేత నీకు మృత్యువు మీద అధికారం వచ్చేసిన శుభ సంఘటన అందరికీ తెలియాలి గదా! అంచేత ఇన్‌డైరెక్ట్‌గా భీముడు ఏం చెప్తాడు, నువ్వు వాడికి ఇవ్వదల్చుకున్నదేదో ఇప్పుడే ఇయ్యి.

## ఒక్క క్షణం ఆలస్యం చేసినా ధర్మబుద్ధి పోతుంది

మీరు ఇవ్వరనుకోండి, భలే తమాషాగా జరుగుతుంది. నా జీవితంలో జరిగిందే చెప్తాను. నేను మొన్న ఎ.ఎమ్.సి. చేయటానికి వెళ్ళాను. విజయవాడ దగ్గర ఏదో ఊరు పేరు అక్కడికెళ్ళాను నేను. ఈ చిన్న జియర్‌స్వామి తాతగారియొక్క ఆశ్రమం అది. అక్కడ నడిగడ్డపాలెం, ఆ ఆశ్రమంలో మూడు రోజులు ఉన్నాను నేను. ఉంటే మరి అక్కడి హారతి అదీ ఇస్తోన్నప్పుడు నేను ఏమనుకున్నానంటే 50 రూపాయలు ఇద్దాం అనుకున్నాను. పర్స్ తీసాను. చేతికి 100 రూపాయలు నోటు వచ్చింది. మళ్ళా చూశాను 50 రూపాయలు నోటు కనిపిస్తోంది అక్కడ. కానీ 10 రూపాయలు నోటుంది అది తీసి వేశాను. ఎందుకు ఇది జరిగింది? 50 ఇద్దాం అనుకున్నాను గదా! ఒక్క క్షణం నువ్వు ఆలస్యం చేశావంటే నీ ధర్మ బుద్ధి పోతుంది. గ్యారంటీగా పోతుంది. చేద్దాం అనుకున్నటువంటి మంచి పని నువు చెయలేవు.



## గురువు స్వభావాలు పట్టుకోవటానికి అరవిందో

అంచేత ఈ గురువు యొక్క ఆ స్వభావాలు మనం పట్టుకోవటానికి అరవిందో చేసినటువంటి సాధనలో మొదటి సాధన మనం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుందాం. సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ భగవత్తత్వాన్ని మీరు ప్రతీ వ్యక్తిలోను గుర్తించవచ్చు. తడిచేత్తో ట్యూబ్‌లైటునీ మనం ముట్టుకోం, ఇస్త్రీ పెట్టెని మనం ముట్టుకోం. టీ.వీ. ప్లగ్ దగ్గరకి తడిచెయ్యి పెట్టం మనం. ఎంచేత? ప్రతీ చోటా ఎలక్ట్రిసిటీ ఉందని మనకు తెలుసు. కదా! మరి ప్రతీ చోటా ఆ సర్వవ్యాపి అయినటువంటి భగవంతుడు ఉన్నారు అనేటటువంటిది నోటితో మనం చెప్తున్నాం తప్ప, ఆ అనుభూతి లేదు. అంచేత అర్థానికి, వాక్కుకి సంబంధం ఉన్నటువంటి వ్యక్తులు మహర్షులు. అర్థానికి వాక్కుకి సంబంధం లేనటువంటి వాళ్ళు మహర్షులయొక్క శిష్యులు. అంతేగదా! ఈ రెండే ఉన్నారు. మిగతా వాళ్ళు ఎవరూ లేరు. ఎంచేతంటే మన గోత్ర నామాలన్నీ కనక చూస్కుంటే మనం గూడా ఏదో ఒక ఋషుల సంతతికి సంబంధించినటువంటి వాళ్ళమే గదా! ఆ ఋషులు ఎవరో గూడా మనకు తెలీదు, అది వేరే విషయం. చాలా మందికి వాళ్ళ గోత్రాలలో ఉన్న ఋషుల పేర్లుగూడా తెలియక పోవచ్చు. అందుకని చెప్తున్నాను. సంతతి అయినా అవచ్చు, వాళ్ళ శిష్యులయినా అవ్వవచ్చు. ఏంటి గుర్తింపు వాళ్ళ శిష్యులం మనం అని? వాళ్ళు చెప్పింది చెయ్యం. గ్యారంటీగా. మా అత్తయ్య, రామకృష్ణా! ఇవాళ సాయంత్రం కందిపచ్చడి చెస్తాను అనేది. నేను మా చెల్లెలుతో చెప్పేవాణ్ణి, గ్యారంటీగా ఇవాళ కందిపచ్చడి ఉండదు అని. మన జీవితాలు అందరిలోనూ ఇంతే, మీరు చెప్పింది గ్యారంటీగా చెయ్యరు. చూస్కోండి కావాలంటే. చేసారనుకోండి ఎక్కడో పాపం ఆ ఋషి వాసనలు ఉంటూ ఉంటాయి గదా, ఎంత ఎండిపోయినా, ఎంత కాలప్రభావం అయినా కూడా. అంచేత విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని శుని చైవ శ్వపాకేచ పండితాః సమదర్శనః అని ఎప్పుడవుతే ఆ భగవద్గీత గురించి అన్ని చోట్లా చూట్టం మొదలెట్టాడో సెల్‌లో కూర్చుని ఉన్నాట్ట ఏకాంతంలో. వివేకానంద యొక్క వాక్కు వినిపించిందిట. 14 రోజుల పాటు కంటిన్యూస్‌గా ఆయనకి వినిపించింది.

## వివేకానంద ఆవేదన

నేను ఒక విశుద్ధమైనటువంటి పని చేద్దాం అనుకున్నాను నేను. నాకు కాలం దొరకలేదు. ఎంచేతంటే వివేకానంద చాలా తక్కువ వయస్సులో శరీరాన్ని వదిలేయాల్సి వచ్చింది. ఎంచేతంటే అలసిపోయాడు. చాలా పని అతను ఒక్కడూ

చేసుకోవాల్సి వచ్చేది. ఎవరూ దొరకలేదు అతనికి, రామకృష్ణ పరమహంసకి వివేకానంద దొరికాడు. వివేకానందకి ఎవడూ దొరకలేదు. ఒక వందమంది నాలాంటి వాళ్ళు దొరికితే అసలు నేను ఏం చేసేస్తానో ఈ భారతదేశాన్ని అనుకుంటూ చచ్చాట్ట ఆయన. నేను కావాలని ఇలాంటి మాటలు ఎందుకు వాడతానంటే అప్పుడైనా మీకు కాస్త ముల్లు గుచ్చుకుంటుందేమో అని. సమాధి చెందాడు అని మీరెందుకు అనుకోవటం, ఆయన సమాధి చెందాడో, లేదో? చచ్చాడు. ఎందుకు చచ్చాడు? చివరి రోజులలో చివరి రోజు ఆయన ఇంక అసలు మధ్యాహ్నం 3 గంటలకో ఎప్పుడో ఆయన శరీరాన్ని వదిలేస్తాను అని అన్నప్పుడు పచార్లు చేస్తున్నాట్ట.....కాసేపు అనుకుని మళ్ళా అనుకున్నాడు. "మళ్ళా ఇంకో వివేకానంద రావాలి, వివేకానంద ఏం చేసాడో తెలీటానికి" అని.

## 49 సంవత్సరాల అరవిందో సాధనా ఫలితమే సావిత్రి

ఆ వివేకానంద యొక్క గొంతుక 1 4 రోజుల పాటు, ఏం జైలు అది అలీపూర్ అనుకుంట, ఆలీపూర్ జైల్లో అతనికి వినిపిస్తుంది. అది వినిపించిం తరవాత అతను ఈ బాంబులు తయారు చెయటం అదీ మానేసి ఆ వివేకానంద చెప్పినటువంటి సాధనలన్నీ గూడా 50 సంవత్సరాల పాటు చేశాడు. ఒక్కరోజులో ఏం రాలే ఆయనకి. చేసిన తరవాత ప్రతీ సంవత్సరము తన కొచ్చిన అనుభూతుల్ని వ్రాసుకుంటూ సావిత్రి అనేదటువంటి పుస్తకాన్ని 50 సార్లు వ్రాశాడు. అదంతా గూడా ఆయన సాధన యొక్క ఫలితాలు. సావిత్రి ఈ సంవత్సరం వ్రాసేసాడు ఆయన. వ్రాసిం తరవాత నెక్స్ట్ ఇయర్ మళ్ళా సాధన. వివేకానంద ఏం చెప్పేవాడో ఆయనకి. మళ్ళా మొదట్నుంచి వ్రాసేవాడు సావిత్రిని. రీరైట్. మళ్ళా మూడో సంవత్సరం, మళ్ళా నాలుగో సంవత్సరం అలాగ 7×7=49 సంవత్సరాలు ఆయన సావిత్రిని వ్రాశాడు. సావిత్రిలో ఆయన ఏం వ్రాశాడో అరవిందో సొసైటీ వాళ్ళకే తెలీదు. సీక్రెట్ డాక్ట్రిన్ లో ఏం వ్రాసుందో థియోసాఫికల్ సొసైటీ వాళ్ళకు తెలీదు. రామాయణ, మహాభారతాల్లో ఏం వ్రాసుందో హిందువులకి తెలీదు. పేర్లు తెలుసు. అంతవరకూ అదృష్టం, కనీసం పేర్లు తెలుసు.

## అంతర్వాణీ ప్రబోధాన్ని వెంటనే మొదలు పెట్టండి

అంచేత ఆ అరవిందో చేసినటువంటి నెక్స్ట్ సాధన ఏంటి, అంతర్వాణి. హృదయంలోంచి వచ్చేటటువంటి ఒక వాణి. నేను ఒక సంవత్సరం పాటు సాధన చేద్దాం, గాయత్రీ సాధన చేద్దాం అని అనుకుంటా. ఇప్పుడు ఒక అంతర్వాణి వస్తుంది, చెయ్యాలని పిస్తుంది. ఇమీడియెట్‌గా రెండో నిమిషంలో ఏమనిపిస్తుంది



ఒక సంవత్సరం పాటు చేయగలనా? ఏమో, ఏం అడ్డంకులొస్తాయో? కానీ ఆ అంతర్వాణి ప్రబోధాన్ని ఉపయోగించుకొని నేను సాధన మొదలెట్టేస్తే ఖచ్చితంగా జరిగిపోతుంది. ఏమీ ఆగదు. మరి చేయగలమా, చేయలేమా? నీకెందుకు ఆ గొడవ? నీకసలు ఆ ఆలోచన వచ్చిందంటేనే నువు చేయగలవని అర్థం. కడుపులో ఎలక తిరుగుతోందే, ఆ ఎలకలు అలా చెప్తాయ్. ఆ ఎలక చెప్పింది ఒప్పేసుకుంటే జరిగిపోతుంది. నువ్వు చేయగలనా, చేయలేనా అనుకుంటే కష్టం. ఎంచేత ఎలక చెప్పింది జరుగుతుంది అంటే చాలా మంది ఎలకని ఎందుకు వాడారో తెలీదు. ఎలక అన్నది వినాయకుడి యొక్క వాహనం, విఘ్న నాశకుడు. ఆ ఎలక యొక్క కాన్సెప్ట్ ఆ ఎలక మన శరీరంలోకి మూలాధారచక్రంలోకి ఎలా ప్రవేశించుకోవాలో మనం తరవాత మెల్లిగా ఈ మూడు నాలుగు రోజుల్లో చర్చించుకుందాం.

## ఆరు కిరణాలకు ప్రతీకలు గురుసత్తా

కానీ. ఇవాళ ఒకటి గుర్తుంచుకోండి. ఆయుర్వేదం ప్రకారం మన జీవిత పరమావధిని తెలియటానికి మనం ఎన్నుకున్నటువంటి ఆరుగురు గురువుల్లో, ఎవరూ ఆరుగురు గురువులు, తెలుసు కదా!

సి.వి.వి.- బ్లావెట్‌స్కీ,
లాహిరీ మహాశయ - యోగానంద,
రామకృష్ణ పరమహంస -శారదామాత,
షిర్డీసాయి - సత్యసాయి,
అరవిందో - శ్రీమాతా,
మాతా భగవతీదేవీశర్మ- శ్రీరామశర్మ ఆచార్య,

వీళ్ళు సూర్యుడి నుంచి వస్తొన్నటువంటి 6 కిరణాలకు ప్రతీకలు. వీళ్ళు మాత్రమే కాదు, వీళ్ళు కూడా. ఈ 6 కిరణాల యొక్క ప్రతీకలు మన శరీరంలో షట్చక్రాలుగా మనం గమనించుకోవచ్చు. ఈ షట్చక్రాలు ఏమిటీ అంటే మళ్ళా సూర్యుడు నుంచి వచ్చేటటువంటి 6 కిరణాలే. ఈ 6 కిరణాలు 7వ కిరణంలో ఏమవుతాయి? కలసిపోయి ఒక తెల్లని కిరణంగా మారిపోతాయి. ఆ తెల్లని కిరణమే ఋషి కూటమి. సప్తఋషుల నుంచి వచ్చేటటువంటి కిరణాలు.

## కఠోరమైన సాధనకి నిర్ణయాలు తీసుకోండి

అంచేత ఇవాళ మనం నేర్చుకున్నటువంటి పాయింట్స్ ఏం చెప్పానో నేను అర్థం చేసుకోండి. ఒకటి సాధనాత్మకంగా మీరేదైనా సాధన చేయదల్చుకుంటే మీరు ఎంత కఠోరమైనటువంటి సాధన చెయగలుగుతారో అంత కఠోరమైన

సాధనకి నిర్ణయాలు తీసుకోండి. ఫస్ట్ పాయింట్. ఇది మానెయ్యవచ్చా మాష్టారూ? మానేయ్యండి అనే అంటాను. నేనేం చెప్పను. ఎంచేత అంటే చేయలేని వాడిని చేయమనటం ఎందుకు? కాని చేయగలవా, చేయలేవా నువ్వు నిర్ణయించుకో. కానీ మీరు నిర్ణయించుకొనేటటువంటి సాధనలు తీవ్రంగా ఉండాలి, కఠోరంగా ఉండాలి. తపస్సు అంటే తపస్సులాగే ఉండాలి. ఫస్ట్ పాయింట్. కానీ తపస్సు ఎలా ఉండాలి భోజనం మానేశాను మాష్టారు, కానీ రాత్రంతా కలలో భోంచేస్తున్నట్లే వచ్చింది. ఇంక లాభంలే అలాంటప్పుడు మీరు సాధనలు చెయ్యకండి. మీరు తీవ్రమైనటువంటి నిర్ణయాలు తీసుకున్న తరవాత ఆ నిర్ణయాలు ఏవిధంగా మీకు బాహ్య జగత్తులో, మన అరవిందో గురించి చెప్పాను గదా! ఆయన చేసుకున్నాడు. మీరేం చేసుకుంటారో మీరు నిర్ణయించుకోండి.

## షిర్డీసాయి - సత్యసాయి అనుగ్రహంతో ప్రతీచోటా గురుతత్వాన్ని దర్శించే స్థితి

ఆ విధంగా ప్రతీ చోటా కూడా ఆ గురుతత్వాన్ని మనం చూడగలమా? ప్రతీ చోటా గురుతత్వాన్ని చూడగలిగేటటువంటిది, ఇది మీకు ఎక్కణ్ణుంచి లభిస్తుంది? షిర్డీసాయి - సత్యసాయి అనుగ్రహంతో లభిస్తుంది. షిర్డీసాయి - సత్యసాయి కేవలం అంతే చెప్పారు. వాళ్ళు అదొక్కటీ నేర్పుతున్నారు గూడా వాళ్ళు. భజనలు చేయించనివ్వండి, ఏవైనా చేయించన్వివండి, వాళ్ళకది ఇంపార్టెంట్ గాదు. షిర్డీసాయి కాని, సత్యసాయి కానీ, ఆ సాయి కళ్ళలో వాళ్ళు నేర్పదలుచుకున్నటువంటి విశేషమైనటువంటి అనుగ్రహం ఏంటీ అంటే ప్రతీచోటా గూడా మీరు సాయినే చూడగలగాలి. అణువణువునా గూడా ఆ సాయిని చూడగలగాలి. అది చూడగలగటానికి మీరు ఇసుమంత ప్రయత్నం చెయ్యండి కానీ, షిర్డీ సాయి పాలు త్రాగుతే పాలుత్రాగకుండా తలుపు వేసేస్తాం అనకండి. మళ్ళా మీ ఆచరణలో లోటును తీసుకురాకండి. ప్రతీచోటా మీకు షిర్డీ సాయి కనిపిస్తే, ప్రతీ చోటా షిర్డీసాయి కనిపించాలి. దత్త చరిత్రలో పితృకార్యం జరుగుతోన్నప్పుడు ఓ బిచ్చగాడు వస్తాడు. సుమతీదేవి అనుకుంటా ఆవిడ, పిల్లలు లేరు వాళ్ళకి. బిచ్చగాడు వస్తే, ఆవిడ ప్రతీ చోటా దత్తుణ్ణే చూస్తుంది ఆవిడ. అంభిక అదేదో పేరు, నాకు గుర్తులేదు. భిక్ష వేసేస్తే భర్త వస్తాడు. కోపగించుకోడు. భర్త గూడా ఆవిడకు తగిన భర్తే. కరెక్టే చేసావు నువ్వు, మరి నువ్వు వచ్చిన వాళ్ళలో ఆ దత్త ప్రభువుని చూసావు కనక ఏమీ తప్పు లేదు, నువు చేసింది కరెక్టే అన్నాడు. చివరకు ఏమవుతాడు దానివల్ల, దత్త ప్రభువే ఆవిడకి కొడుకుగా



పుడతాడు. నువ్వు ఆగు, పితృకార్యం జరుగుతోంది, వాళ్ళందరికీ భోజనాలు పెట్టాక నేను నీకు పెడతాను అంటే నువ్వు వాడిలో దత్తను చూళ్ళేదు కదా! అంచేత ఈ సారి ఎవరైనా వస్తే నేను దత్తుణ్ణే చూసి పెట్టాను అని మాత్రం అబద్ధం చెప్పకండి. మీ మనస్సులో ఆ భావన పొంగి ఉప్పొంగి పొరులుతే ఇవ్వండి కానీ, నటించకండి. అదే ఇప్పుడిప్పుడు, ఇందాక చెప్పింది గూడా! వాక్కుకి, అర్థానికీ మధ్య సంబంధం లేకుండా ఉండకూడదు. మాష్టారు చెప్పారు కదా, ఎవరొచ్చినా గురువే అనుకొని, ఎవరొచ్చినా గురువే అనుకొని మీరు చేయగలుగుతే అద్భుతమే. కానీ గురువు వచ్చి అది తీసుకెళ్ళి పోయాడు గనక తాళం వేసుకుంటాను అన్నాం అనుకోండి, ఇంక మీకు గురువు ఎక్కడ కనిపించాడు? ఎందుకు నటన? చాలా జాగ్రత్తగా ఉండండి. నటన ఆధ్యాత్మిక జగత్తులో పని చేయ్యదు.

## సి.వి.వి. - బ్లావెట్స్కీల అనుగ్రహంతో సంకల్పసిద్ధి





ఇది మీరు అర్థం చేసుకున్న తరవాత రెండో విషయం మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటీ అంటే ఒకటి ఏం చెప్పాను నేను, మీరు చేసేటటువంటి కఠోరసాధనల వెనకాతల ఒక విశేషమైనటువంటి లక్ష్య ప్రాప్తికి బీజాలు వేసుకోవాలి మీరు. బీజాలు వేసుకున్న తరవాత మన గురుపరంపరలో సి.వి.వి. -బ్లావెట్స్కీ, సంకల్ప సిద్ధిని సూచిస్తారు. దాన్ని ఆలోచించుకోండి. దీని గురించి మీరు కొంచెం అవగాహన పెంచుకోవటానికి కొంచెం హోం వర్క్‌లాగ ట్రై చేయండి.

## భారతదేశ అధ్యాత్మిక ఉన్నతిని కాపాడుకుంటూ వస్తోన్న దాదా గురుదేవులు యిచ్చిన వాగ్దాన పత్రము

లాహిరీ మహాశయ - పరమహంస యోగానంద శ్వాస ద్వారా కాలంలో ఎంత మార్పు మీరు తీసుకురావాలో చెప్తారు. మీరు అర్థం చేసుకొగలుగుతే ఎంత అద్భుతమైనటువంటి యోగమో అది. మీరు ఒక్కసారి శ్వాస ఇలా పీల్చి వదిలితే మీలో ఒక సంవత్సరం పాటు జరిగేటటువంటి పరిణామక్రమంలోని మార్పులు జరిగిపోతాయి అని గ్యారంటీ అక్కడది. క్రియాయోగంలో లాహిరీ మహాశయ ఇచ్చేటటువంటి గ్యారంటీ ఏంటీ అంటే అక్కడ స్టాంప్ పేపర్, బాబాజీ.

శంకరాచార్యుల వారికి గూడా ఆయనే గురువు. కబీర్‌దాస్‌కి గూడా ఆయనే గురువు. శ్రీరామశర్మ ఆచార్యకి గూడా ఆయనే గురువు. ఇన్ని వేల సంవత్సరాల బట్టీ భారతదేశం యొక్క ఆధ్యాత్మిక ఉన్నతిని కాపాడుకుంటూ వస్తోన్నటువంటి ఆ మహానుభావుడు బాబాజీ. మనిషికి భగవంతుడి మీద నమ్మకం లేదు, ఆస్తికత పోయింది. విశ్వాసాలు పోయాయి. మనిషే మనిషిని నమ్మలేనటువంటి రోజులు వస్తున్నాయి కనక వీళ్ళకి సబూరి, నిష్ఠ మీద చేసేదటువంటి ఆధ్యాత్మిక సాధన లాభంలేదు. అంచేత మేథమెటిక్స్, నువ్వు ఇది ఇన్ని సార్లు చేయ్యి ఇంత ఫలితం వస్తుంది. మనసు పెట్టి చేస్తావో, మనసు పెట్టకుండా చేస్తావో, నీకు నమ్మకం ఉండి చేస్తావో, నమ్మకం లేకుండా చేస్తావో నాకనవసరం. ఆ క్రియాయోగ దీక్ష శ్వాసకి సంబంధించినటువంటి దీక్ష, ఆ శ్వాసను షట్చక్రాల మీద తిప్పేటటువంటి దీక్ష 4 సంవత్సరాల 8 నెలలు 9 రోజులు ఎవడు చేసినా ఖచ్చితంగా వాడు ఆ స్వేచ్ఛ అన్నారే, లిబ రేషన్ అన్నారే ధర్మ, అర్థ, కామ, మోక్షాలలో మోక్షము అనేటటువంటి స్థాయికి ఖచ్చితంగా జేరుకుంటారు అనేటటువంటి స్టాంప్ పేపర్ బాబాజీ ఇచ్చారు. దానికి కాలపరిమితి లేదు. నాకు తెలీదు. ఇక్కడేదో ప్రొనోట్లు వాటిల్లో మూడేళ్ళో ఎంతో ఉందంటాం గదా! ఆ కాలం దాటితే లిమిటేషన్ ఉంటుంది. కానీ లాహిరీ మహాశయ దానికి లిమిటేషన్ ఏం లేదు. ఎవడైనా సరే. కానీ ఏం తెలుసుకుని చెయ్యాలి మీరు, మీరిప్పుడు 12 శ్వాసలు చేశారు. 12 సంవత్సరాల కోర్సు అయిపోవాలి మీకు. అప్పుడది చేసినట్టు. లేకపోతే క్లాసులో కూర్చుని ఉన్నారు, నేను పాఠం చెప్తానే ఉన్నాను, నేను చెప్పాను గదా 5 నెలలు పాఠం చెప్పాను అని. మా స్టూడెంట్స్‌కి 5 నెలలు పాఠం చెప్తే వాళ్ళను మా హెడ్ అడిగారు, ఏం చెప్పారా మీ కెమిస్ట్రీ టీచర్ అని. కెమిస్ట్రీ చెప్పారండీ అన్నారు తప్ప, ఏం చెప్పానో మాత్రం చెప్పలేదు వాళ్ళు. ఎంచేతంటే వాళ్ళకు తెలీలేదు ఏం చెప్పానో నేను. క్రియాయోగం అలా చేస్తే ఏం లాభం?

## క్రియాయోగంలో లాహిరీ మహాశయ - యోగానంద





అంచేత ఈ గురుపరంపరలో రెండోది గుర్తుంచుకోండి. మీరు పరిణామక్రమంలో త్వరగా ముందుకు వెళ్ళాలి అనుకుంటే క్రియాయోగం చేసుకోండి, ఏమీ అభ్యంతరం లేదు. కానీ ఏది చేసినా అరవిందో లెవెల్లో చేయండి. చెయ్యండి శ్వాస. చేస్తే



పరిణామక్రమంలో ఒకసారి మీరు శ్వాస పీల్చి వదిల్తే ఒక సంవత్సరం పరిణామం మారుతోంది అంటే మీరు ఇప్పుడు ఆ శ్వాస పీల్చి వదిల్తే ఎవరైనా వచ్చి చూస్తే మీ శరీరంలో ఒక సంవత్సరంలో జరిగినటువంటి మార్పులు కనిపించాలి. ఎందుకు రావటం లేదు, అది ఎందుకు జరగటం లేదు అంటే ఇందాక నేను చెప్పాను సూక్ష, కారణ శరీరాలలో మాలిన్యాలు ఉన్నాయి కనక మన శ్వాస 72 వేల నాడులలోకి ప్రవేశించటం లేదు. అది ప్రవేశించటానికి కావలసినటువంటి తీక్షణమైనటువంటి తపశ్చర్యలు మీరు తెలుసుకోవలసి వస్తుంది. అందుకని ముందు ఆ కండిషన్ పెట్టాను, ఒక కఠోరమైనటువంటి తపశ్చర్యలో, కఠోరమైనటువంటి దీక్షలో ముఖ్యంగా భారత దేశములో ప్రాయశ్చిత్త విధానానికి ఏ గురువైనా ప్రిస్క్రైబ్ చేసేది ఏంటి అంటే చాంద్రాయణ వ్రతం. అది తప్ప ఇంక ఏ వ్రతము కూడా మీకు మీ కర్మ పరిపాకాన్ని చెయ్యదు. ప్రశ్నే లేదు. మీరు కన్సెషన్స్ అడక్కండి. ఎక్కణ్ణుంచి ఇస్తాం. పారాసిట్‌మాల్ వేసుకోకుండా ఫీవర్ తగ్గి పోవాలి డాక్టర్‌గారూ. తగ్గించలేడు పాపం, ఎంత గొప్ప డాక్టర్ అవుతే ఏముంది M D, X Y Z, D G S, X X O యుగోస్లేవియా, బ్రిటన్, కెనడా అన్నీ తిరిగొస్తాడు వాడు. మీకు ఫీవర్ వచ్చింది. పారాసిట్‌మాల్ వేసుకో అన్నాడు. మాత్రలు వెయ్యను మాష్టారూ, మేము హోమియోపతిని నమ్ముతాం. కానీ హోమియోపతి పనిచేయ్యదు అని మాకు తెలుసు. నాకూ ఆ రెండు మాటలు అర్థం కాలే. మన మాటలు, హోమియోపతిని నమ్ముతాం, కాని వాడం. అంటే అది పనిచెయ్యదు అని తెలుసు కదా! అంచేత మీ దగ్గరి కొచ్చాను. కానీ ఎల్లోపతి మందు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి కదా, అంచేత వేసుకోం కదా! ఈ గురువుల దగ్గర గూడా మీరు అలా నటిస్తే కుదర్దు అది. జాగ్రత్తగా మీరు ఆలోచించుకోండి. ప్రాణాయామంలో లాహిరీ మహాశయ - యోగానంద.


## దేవతా శక్తుల అవతరణకు రామకృష్ణ పరమహంస - శారదా మాత



ఇది కాకుండా దేవతాశక్తుల్ని భూమి మీదకి దింపుకోవటానికి రామకృష్ణ పరమహంస. శ్రీరామకృష్ణ పరమహంస కంటే ముందున్న రోజులలో సంవత్సరాలు సంవత్సరాలు సాధన చేయవలసి వచ్చేది, జాగ్రత్తగా వినండి ఇది. రామకృష్ణ పరమహంస కంటే ముందు ఏ దేవతను మీరు భూమి మీదకి దింపుకోవాలన్నా, మీరు దర్శనం చేసుకోవాలన్నా కూడా కొన్ని సంవత్సరాలు మీరు విశేషమైనటువంటి సాధనలు, విశేషమైనటువంటి గురువు

యొక్క మార్గదర్శకత్వంలో, ఏ మాత్రము తప్పు చేసినా గూడా వాయింపుడే. కానీ రామకృష్ణ పరమహంస వచ్చిన తరవాత మూడు రోజులలో ఏ దేవతా సాక్షాత్కారమైనా మీరు పొందవచ్చు. అరవిందో బెస్ట్ ఎగ్జాంపుల్ దానికి. వివేకానంద చెప్పిన దాన్ని బట్టి భగవద్గీత చేస్తే ఒక రోజులో అతనికి ఆ కృష్ణం. అన్ని అణువులోనూ చూట్టం వచ్చేసింది. మరి మీరు రామకృష్ణ పరమహంస భక్తులంటారు, శారదామాత అంటే మాకు కళ్ళమ్మట నీళ్ళు వచ్చేస్తాయంటారు. ఇక్కడ రామకృష్ణ మిషన్‌లో మాత్రం మాకు అద్భుతమైనటువంటి అనుభవం ఎదురైంది. రెండు సంవత్సరాల క్రిందట, రామకృష్ణ పరమహంస జయంతినాడు కొంత మంది వ్యక్తులు, నేను ఆ రోజు ఊర్లో లేననుకుంటా. నేను వెళ్ళలేదు కానీ, కొంత మంది వ్యక్తులు ఇక్కడ ఉన్న రామకృష్ణ మిషన్‌లో రామకృష్ణ పరమహంస జీవితచరిత్ర చదువుకోవటానికి వెళ్ళారు. మీరు ఇంత మంది ఇక్కడకు జీవితచరిత్ర చదువుకోటానికి వస్తున్నారంటే ఏదో ప్లానుంది, మీరు రావటానికి వీల్లేదన్నారు. జై రామకృష్ణ గురుదేవులకి! రామకృష్ణ పరమహంస ఆశ్రమంలోనే రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర, రామకృష్ణ బర్త్‌డే నాడు చదువుకో కూడదు. ఇదీ మన ధర్మం, మన కున్నటువంటి నమ్మకాలు. దాని కోసం చెప్తున్నా, వాళ్ళేం చేసారో మీ కనవసరం. మనం అలాగే చేస్తున్నామో లేదో చూసుకోండి. మీకు ఎవరి మీద నమ్మకం ఉంది? గురువు మీద నమ్మకం ఉందా, భారతీయ ధర్మం మీద నమ్మకం ఉందా, మీ ఆచరణ చెప్తోంది. మీరు సాధనలు చేయటం లేదు, మీరు జీవితంలో ఈ విధమైనటువంటి మార్పు తెచ్చుకోవటం లేదు. హోమియోపతి చాలా మంచిదండి, కానీ వేసుకోను. హోమియోపతి చాలా మంచిదంటే ఎందుకేసుకోవు? నమ్మకం లేదు.దేవతా శక్తుల్ని భూమిమీదకి దింపినటువంటి ఆ గురువునైనా మీరు ఉపయోగించుకోవచ్చు.

## సర్వత్రా గురుతత్వ దర్శనానికీ షిర్డీసాయి - సత్యసాయి



ఇదంతా కాదు, షిర్డీసాయి సత్యసాయి. చెప్పానుకదా, గురుతత్వాన్ని అణువణువులో చూడగలిగేటటువంటి శక్తినైనా మీరు పెంపొందించుకోవచ్చు.






## అరవిందో - శ్రీమాత అనుగ్రహంతో ఆత్మతత్వ అవగాహన




ఇదంతా కాకుండా ఋషులు ఏ స్థాయి వద్ద ఆధ్యాత్మిక జగత్తుని తీసుకెళ్ళి ఆపారో దాని తరవాత కొన్నివేల కోట్ల సంవత్సరాల ముందుకి అరవిందో తీసుకెళ్ళాడు. ఋషుల యొక్క జ్ఞానాని కంటే పైకె. ఆ దిశలో మీరు వెళ్ళ దలచుకొంటే అరవిందోని ఉపయోగించుకోండి.



## పండిత శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవి అనుగ్రహంతో యజ్ఞవిద్య



ఇదంతా కాదు, అరవిందో చెప్పిన దాన్ని సాధారణ ప్రజలు ఆచరించలేరు కనక దాన్ని యజ్ఞవిద్యతో జోడించాడు శ్రీరామశర్మ ఆచార్య. యజ్ఞవిద్యను ఉపయోగించుకుని, ఎం చేతంటే మీ అంతట మీరు అంత సూక్ష్మీకరణమైనటువంటి స్థితికి వెళ్ళలేరు కనక మీరు ఈ యజ్ఞవిద్యను ఉపయోగించుకొని ఆ సూక్ష్మీకరణస్థాయిలో అరవిందో చెప్పినటువంటి రహస్యాలన్నీ మీరు అంధుకోండి అని చెప్పాడు.



## సప్తఋషుల కూటమిని మన సప్త చక్రాల్లో దింపుకోవాలి

ఈ ఆరు కిరణాలు కలిపితే వచ్చేటటువంటి విశుద్ధమైనటువంటి శ్వేత కిరణమే రాబోయేటటువంటి నూతన యుగము, 7వ కిరణము. అర్థమయింది కదా! అంచేత ఈ గురువుల మీద మీరు జాగ్రత్తగా గమనించుకోండి. మీరు ఈ భావంతో కనక ఆ గురువులని ఉపాసన చేసుకోగలుగుతే ఒక్కొక్క గురువు ఒక్కొక్క ఋషికి సంబంధించినటువంటి ఆత్మ కనక ఈ 7 గురు ఋషులు ఈ 7 రోజులలోనూ దిగిపోవచ్చు, దింపదలుచుకుంటే. వివేకానంద చెప్పింది ఒక రోజులో దింపుకున్నారు అరవిందో. దాన్ని ఆచరణలో పెట్టదానికి అతనికి 50 సంవత్సరాలు పట్టింది, అదివేరే విషయం. ఏం చెయ్యాలి అన్నది ఆయనకి అప్పుడే అర్థం అయిపోయింది, ఆ జైల్లో ఉన్నప్పుడే. అలాగే ఏం చెయ్యాలో అన్నది మీకిప్పుడు అర్థమయిపోయింది కదా! ఆ సప్తఋషుల కూటమిని మీరు భూమ్మీద దింపదల్చుకుంటే మీ సప్త

చక్రాల్లో దింపుకోవాలి. ముందు అక్కడ దిగాలి. అక్కడ దిగాక మిగతా చోట్ల దిగుతుంది. అక్కడ దిగటానికి కావాలసినటువంటి పాయింట్స్ నేను మీకు చెప్పాను, సి.వి.వి- బ్లావెట్స్కీ సంకల్పము, లాహిరీ మహాశయ- యోగానంద శ్వాస, రామకృష్ణ పరమహంస - దేవతా శక్తులు, దానికి మీరు కావాలి అనుకొంటే మనస్సు అనుకోవచ్చు. సరూప మనస్సు, రూపసహితమైనటువంటి మనస్సు. అదికాక ఇంకాస్త ముందుకి వెళ్తే షిర్డీసాయి - సత్యసాయి విజ్ఞానమయకోశము. సర్వత్రా గురువు ఉన్నాడు అనేటటువంటి జ్ఞానాన్ని చూడగలిగేటటువంటిది. ఇదంతా గాకుండా ఆత్మలోనున్నటువంటి లోతుపాతులను తెలుసుకోవటానికి మీకు ఒక పక్క అరవిందో ఉపయోగపడతాడు, యజ్ఞవిద్య ద్వారా శ్రీరామశర్మ ఆచార్య ఉపయోగపడతారు. ఆ 7 గురు ఋషులు కూడా మనందరికీ, ప్రపంచానికీ కూడా ఉపయోగపడతారు.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా సుఖినో భవంతు
కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ దేశోయం క్షోభరహిత
బ్రాహ్మణాస్సంతు నిర్భయాః సర్వే భవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్
అపుత్రాః పుత్రినస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః
నిర్ధనా సధనా సంతు జీవంతు శరదాం శతం

ఓం శాంతిః శాంతిః శాంతిః

**సప్తకిరణములు**

| | | |
|---|---|---|
| మొదటి కిరణము | - సంకల్పము | - Will |
| రెండవ కిరణము | - ప్రేమ, ప్రజ్ఞ | - Intution |
| మూడవ కిరణము | - సక్రియమైన బుద్ధి | - Active Intillegence |
| నాల్గవ కిరణము | - సంతులన | - Harmony |
| ఐదవ కిరణము | - విజ్ఞానము | - Science |
| ఆరవ కిరణము | - భక్తి | - Devotion |
| ఏడవ కిరణము | - వ్యవస్థ | - Organisation |



# కార్యరంగంలో సప్తఋషులు

(7-5-98న ఒంగోలులో యిచ్చిన ఉపన్యాసము)

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

## భవిష్యత్ ప్రణాళిక - మీ భాగస్వామ్యము

అ గురువు యొక్క దివ్యశక్తి సమర్పణలో కొన్ని విషయాలు, మీకు తెలుసున్నవే కావచ్చు అవి, కాని వాటికి మనం ఇవ్వవలసినంత ప్రాముఖ్యత ఇవ్వటం లేదు. దాన్ని గమనించుకుని ఈ రెండు సంవత్సరాల కాలంలో మీరు పరుగులు తియ్యాలి. మనం చాలా శాంతంగా ఉంటున్నాం. మనం ఏం చేయబోతున్నాం, ముఖ్యంగా నేను ఏం చేయబోతున్నాను, నేను మీ నుంచి ఏమి ఆశిస్తున్నాను అన్నది మనం కొంచెం స్పష్టంగా మాట్లాడుకుందాం అన్నది నా కోరిక. దాన్ని కొంచెం అర్థం చేసుకోండి.

## ప్రకృతిని కొల్లగొడుతున్న మానవుని మూర్ఖత్వం

మనిషిలో ఒక లోపం ఉంది.ఆ లోపం ఏంటే అంటే ఈ సంపూర్ణ సృష్టి వాడి కోసమే ఆవిర్భవించింది అనుకొంటున్నారు. బంగారం ఉంది, బంగారాన్ని భూమి లోంచి త్రవ్వేస్తున్నాం. పెట్రోలు ఉంది, భూమిలోంచి తీసేసుకుంటున్నాం. బొగ్గులున్నాయి, భూమిలోంచి త్రవ్వేసుకుంటున్నాం. ఇల్లు కట్టుకోవాలి, దూలాలు కావాలి. చెట్లు నరికేస్తున్నాం. ఇల్లు కట్టుకోవాలి, గ్రావెల్ కావాలి, కంకర కావాలి. కొండల్ని త్రవ్వేస్తున్నాం. ఇల్లు కట్టుకోవాలి ఇసుక కావాలి, నది ఒడ్డున నుంచి ఇసుకని తెచ్చేసుకుంటున్నాం. మనకేమనిపిస్తోంది అంటే, మన జీవితాలు ఎంత అర్థ రహితంగా తయారయ్యాయి అంటే పృథ్వి మీద ఉన్న సంపదంతా మానవుడికి మాత్రమే భగవంతుడు తెచ్చి పెట్టాడు అని ఎక్కడ ఏది దొరికితే దాన్ని కొల్లగొట్టేస్తున్నాం. భూమిలో ఉన్నవి కొల్లగొడుతూ ఉంటే ఏమవుతుంది? పెట్రోలు బంకు దగ్గరకు వెళితే ఒక బోర్డు కనిపిస్తూ ఉంటుంది మనకి. Save a Drop. ఒక చుక్కను మీరు దాచుకోండి. దాచకపోతే ఏమవుతుంది? Walk a mile. ఓ మైలు నడవండి. ప్రకృతి యొక్క సంపద ఎందు కొరకు ప్రకృతిలో ఉన్నది? ప్రకృతిలో బంగారం ఎందుకుంది? ఇనుమెందుకుంది? రాగి ఎందుకుంది? ఇసుక ఎందుకుంది? ఈ నదులు, ఈ సముద్రాలు, ఆకాశము, ఈ గ్రహాలు ఇవన్నీ ఎందుకున్నాయి అనేటటువంటి ప్రశ్న

మన మనస్సులో ఉద్భవించటం లేదు. ఇదీ మనం చేస్తున్నటువంటి పెద్ద తప్పు.

## పృథ్వీ గ్రహము యొక్క ఉనికినే నిర్ణయించబోయే నిర్ణయాత్మక కాలము

ఆ తప్పుకి మనం శిక్ష అనుభవిస్తున్నాం. మామూలు శిక్ష అనుభవించటం లేదు. చాలా భయంకరమైనటువంటి శిక్ష అనుభవించబోతున్నాం. ఏమిటా శిక్ష అంటే ఈ రెండేళ్ళలో మీరు కళ్ళు తెరవకపోతే, మీరు అంటే ఇక్కడ కూర్చున్నటువంటి మీరు కాదు, మానవజాతి మొత్తము. **ఈ 800 కోట్ల మంది కళ్ళు తెరవకపోతే ఖచ్చితంగా పృథ్వీ అనేటటువంటి గ్రహము యొక్క ఉనికి ఉండదు.** నేను చెప్పే మాటలేం కాదది. మీరు ఏ సైంటిస్ట్‌ని అడిగినా చెప్తాడు. అంత భయంకరమైనటువంటి పరిస్థితి ఇది. మూడవ ప్రపంచ యుద్ధం వస్తుందా, రాదా మాష్టారు అని అడుగుతారు. మూడవ ప్రపంచయుద్ధం కర్మ తర్వాత చూద్దాం. ముందు అసలు పృథ్వే ఉండకపోవచ్చు. మరి అలాంటి పరిస్థితుల్లో మనమేం చెయ్యాలి? ఈ రెండేళ్ళ కాలంలో మీరు తీసుకున్నటువంటి స్టెప్స్. మీరు నిర్ణయించుకుని వేసేటటువంటి ప్రతీ అడుగు మీద అసలు సృష్టిలో భూమి అనేటటువంటి గ్రహము ఉంటుందా, ఉండదా అనేది నిర్ణయించబడుతుంది.

## మీ సమస్యలు భగవంతునికి తెలియవా?

కాని మనమేం ఆలోచిస్తున్నాం? ఉద్యోగం వస్తుందా, రాదా? నా కూతురికి పెళ్ళవుతుందా అవదా? అవుతుంది. ఉద్యోగాలు వస్తాయి. కాదంటంలేదు. అదగొద్దని నేను అంటం లేదు కదా! ఇందాకనే నేను చెప్పాను కదా అసలు, ఆ గురువు యొక్క ప్రేమలో లీనం చేసేస్తే, ఆ సర్వాంతర్యామి యొక్క ప్రేమలో లీనం అయిపోతే గ్యారంటీగా దానికి కావలసిన వసతులు వాడు ఏర్పరుస్తాడు. ఇంత పెద్ద నక్షత్రమండలాన్ని, అంతరిక్షాన్ని వీటిని సమానంగా పరిపాలిస్తూ వస్తోన్నటువంటి వ్యక్తికి మీ సమస్య ఒక లెఖ్ఖా? మీకది పెద్ద సమస్య, కాదంటం లేదు. కాని అతనికి పెద్ద సమస్య కాదు. కాని కాటరాక్ట్ ఆపరేషన్ కోసం వెళ్ళినప్పుడు డాక్టరు కాస్త ఆగు, తర్వాత చేస్తాను అంటే మనమేం డాక్టర్ని ఎదిరించటం లేదు, ఆగుతాం. కన్ను కనిపించటం లేదయ్యా, ఇప్పుడే కోసేయ్ అంటే కన్నుపోతుంది. డాక్టరుకి తెలుసు ఎప్పుడు కొయ్యాలో. సర్వజ్ఞుడికి తెలీదు అనేటటువంటి ఆ భావన మిమ్మల్ని బలహీనుల్ని చేస్తోంది. ఆ ధైర్యం తెచ్చుకోండి. Doctor Knows నేను మీకు చెప్పేది ఏంటంటే ఏమి చెయ్యాలో, ఎలా చెయ్యాలో ఆయనకు తెలుసు.



## నాలికను కొరికాయని పళ్ళెందుకు ఊడగొట్టుకోం?

కాని అంతకంటే గొప్ప ప్రమాదం, పృథ్వి యొక్క ఉనికి. భూమి మీద జీవిస్తోన్న వ్యక్తులము మనమే పృథ్వికి ముప్పు తెచ్చి పెట్టాం. ఈ ముప్పు పృథ్వికి మానవజాతి వల్ల వచ్చింది. మనం చేసినటువంటి పిచ్చి పనులు, మనం చేస్తోన్నటువంటి చెడు ఆలోచనలు, ఎవడైనా అడ్డు తగిలితే వాడు పోవాలనే ఇంక. వాణ్ణి రక్కేయ్యాలనే, వాడి కాళ్ళూ చేతులు విరగ్గొట్టేయ్యాలనే. నాకూ అన్పిస్తుంది, మీరేం కంగారుపడకండి. అది చాలా సహజం. అది వద్దు. అందరూ ఒక పెద్ద కుటుంబంలోని వ్యక్తులే అనే భావన కొంచెం మీరు తెచ్చుకోగలిగితే, అన్నం తింటున్నాం. పంటి క్రింద నాలిక పడింది. బాధవేస్తుందా వెయ్యదా? బాధేస్తుంది కదా! భలే బాధేస్తుంది. కాని ఇంతవరకు నాకు తెలుసున్నంత వరకు కోపం వచ్చి, పళ్ళేం చేశాయి? నాలికను కొరికేశాయి. కదా! మరి కోపం వస్తే ఏం చెయ్యాలి? పళ్ళు రాలగొట్టుకోవాలి. ఒక రాయి తీసుకోవటం, పళ్ళు ఊడగొట్టేసుకోవటం. ఆ పని ఎప్పుడైనా చేశామా మనం? ఎందుకు చేయలేదు? పళ్ళూ మనవే, నాలికా మనదే. మరి ఎవడో ఏదో మనకి అపకారం చేశాడని చంపేస్తామంటే మీకు ఆ గురువు యొక్క సర్వవ్యాపకత్వం అర్థం కాలేదు. ఆ భావం అర్థం చేసుకోండి. అంతకంటే ఇంకేం చెప్పటం లేదు. ఆ ఆలోచనా విధానంలో చిన్న మార్పు. నిజమే పన్ను కొరికింది, నాలికలోకి దిగి ఒక్కొక్కసారి నెత్తురు కూడా వస్తుంది. కాని నాకు తెలుసున్నంత వరకు, ఇంత వరకు, కాళిదాసు కూడ తను ఎక్కిన కొమ్మను నరుక్కున్నాడు కాని పంటిని మాత్రము ఊడగొట్టుకోలేదు. ఖచ్చితంగా కాళిదాసుకి కూడ పంటి క్రింద నాలుక పడుంటుంది. గ్యారంటీ అది.

## ప్రేమ ఉంటే ఎదుటి వారి లోపాన్ని కూడ సమర్ధిస్తాం

కాని నేను అనేదేంటంటే కొంచెం ప్రేమ, **ఎందుకా ప్రేమ కావాలి అంటే ఆ భావన ఉంటే గాని ఇతరులకి మనం సహాయం చేయలేం. ఈనాడు ప్రపంచంలో ఉన్నటువంటి పరిస్థితుల్ని మనం మార్చాలి అంటే ప్రేమతత్వం ఉండాలి.** మన కొడుకు ఎంత అల్లరి చేసినా, ఎంత అల్లర చిల్లరగా తిరిగినా వాళ్ళను తిరిగి సమర్ధిస్తాం. మా కాలేజీలో మా కొలీగ్స్ పిల్లలు ఎంట్రన్స్ టెస్ట్‌లు వ్రాస్తారు. పండిత పుత్రాః వాళ్ళకి సీటు రాదు. దానికి వాళ్ళు ఏమంటారంటే "తెలుసునా మాష్టారు! పరీక్షకు ఒక రోజు ముందు మావాడికి తలనొప్పి వచ్చింది, అందువల్ల మా వాడు పరీక్ష వ్రాయలేక పోయాడు". ఎందుకు అబద్ధాలు చెప్పుకోవటం? ఏమైంది?